

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

శుక్రవారం 8-8-2025 పేజీలు: 22

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం



# మహా విషాదం

- వెల్డింగ్ దుకాణంలో సిలిండర్ పేలి ముగ్గురు మృతి
- ఒక్కసారిగా ఉలిక్కి పడ్డ విశాఖ
- కన్నీటి పర్వమైన కుటుంబాలు
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు
- ఘటనపై సీఎం చంద్రబాబు, మాజీ సీఎం జగన్ దిగ్భ్రాంతి
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్, సీపీ, ప్రజా ప్రతినిధులు
- ఘటనపై దర్యాప్తు చేపట్టిన వన్ టౌన్ పోలీసులు

2వ పేజీలో





## ‘కూటమి’లో కుమ్ములాటలు



- స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో బహిర్గతమైన విభేదాలు
- మేయర్ పై ‘కూటమి’ అసంతృప్తి
- ఒక్క సీటు చేజారడానికి జనసేన నిర్ణయమే తప్పు అంటున్న మేయర్

(విశాఖపట్నం, రీజనల్ బ్యూరో)

కూటమిలో కుమ్ములాటలు మొదలయ్యాయి. బుధవారం జీవీఎంసీ లో జరిగిన స్టాండింగ్ కమిటీ ఎన్నికల సాక్షిగా ఈ మూడు పార్టీల మధ్య విభేదాలు బహిర్గతమయ్యాయి. కూటమి ఐక్యతకు ఇక్కడ నుంచి బీటలు ప్రారంభమయ్యాయని దీని బట్టి అర్థం అవుతోంది. స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో పది స్థానాలకు 10 గెలిచి తీరుతామని (తరువాయి 7వ పేజీలో)

మాస్టర్ ప్లాన్ రోడ్ల అభివృద్ధి ప్రక్రియను

## వేగవంతం చేయాలి

వీఎంఆర్డీఏ, జీవీఎంసీ కమిషనర్లతో జరిగిన సమీక్షలో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

2వ పేజీలో



## శ్రావణ మాసంతో కిక్కిరిసిన మార్కెట్లు..



2వ పేజీలో

## 15న నుంచి స్త్రీశక్తి ప్రయాణం

మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం



- ఆర్టీసీ సంస్థ వైస్ ఛైర్మన్ ద్వారకా తిరుమలరావు అధికారులతో సమీక్ష
- స్కీమ్‌లో జీరో టికెట్ విధానం ఏర్పాటు
- ప్రతిష్టాత్మకంగా అమలు చేసేందుకు సర్వం సిద్ధం

(మేజర్ న్యూస్, విశాఖపట్నం)

ఆగస్టు15 న నుంచి స్త్రీశక్తి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తున్నట్లు ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమల రావు తెలిపారు. ఉచిత బస్సు మొదటి టిక్కెట్ జారీని చైర్మన్ నారాయణ, ఎండీ ద్వారకా తిరుమల రావులు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూజిల్లాలు దాటి ప్రయాణం చేసేందుకు ఉచిత బస్సు లలో అనుమతి ఉంటుందని తెలిపారు. అయితే తిరుపతి – తిరుమల వెళ్ళే సప్తగిరి ఎక్స్ ప్రెస్ లో ఉచిత ప్రయాణం ఉండదని పేర్కొన్నారు. అలాగే ఘాట్ రోడ్డులో రాకపోకలు సాగించే బస్సుల్లో కూడా ఉచిత సౌకర్యం లభించదని వెల్లడించారు. ఉచిత బస్సు స్కీమ్ కారణంగా ఆర్టీసీ టికెట్ల ధరల పెంపు ఉండదని చెప్పారు. ఉచిత బస్సు స్కీమ్ అమలులో సహనంగా ఉండమని సిబ్బందికి (తరువాయి 2వ పేజీలో)

## ఏపీఎల్ సీజన్ -4 ట్రోఫీ ఆవిష్కరణ..



- ఈనెల 8 నుండి ఏపీఎల్ సీజన్- 4 క్రికెట్ సందడి
- విశాఖ వేదికగా ఏసీఏ-విడిసిఏ స్టేడియంలో మ్యాచ్‌లు
- గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ వెంకట సుజయ్ కృష్ణ రంగారావు వివరాలు వెల్లడి

(మేజర్ న్యూస్, విశాఖ స్పోర్ట్స్)

విశాఖ వేదికగా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్వర్యంలో జరగనున్న ఏపీఎల్ సీజన్ -4 ట్రోఫి ఆవిష్కరణ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది.గురువారం విశాఖలోని నోవటెల్ హొటల్ లో ఈ ట్రోఫీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ వెంకట సుజయ్ కృష్ణ రంగారావు మాట్లాడుతూ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కు ఉన్న పేరు ప్రఖ్యాతలు మరింత పెంచేలా ఏపీఎల్ సీజన్- 4 ను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఔత్సాహిక క్రికెటర్లను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఏపీఎల్ సీజన్- 4 ను కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.ఈ ఏడాది నిర్వహించనున్న ఈ సీజన్ లో మొత్తం ఏడు జట్లు పాల్గొంటాయని తెలిపారు. ఇదివరకు ఆరు జట్టులతో మాత్రమే కొనసాగించిన ఈసారి మాత్రం ఏడుజట్లతో ఈ సీజన్ ప్రారంభం అవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ ట్రోఫీ ఆవిష్కరణ కార్యక్రమంలో ఏసీఏ ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కోశాధికారి దండమూడి శ్రీనివాసరావు, టీమ్ కెప్టెన్స్ ఎమ్.హేమంత్ రెడ్డి- భీమవరం బుల్స్, రికీ బుహీ - సింహాద్రి వైజాగ్ లయన్స్, ఎస్.కె. రషీద్-రాయల్స్ ఆఫ్ రాయలసీమ, కె.ఎస్.భరత్- కాకినాడ కింగ్స్, కె.మహీప్ కుమార్ - తుంగభద్ర వారియర్స్, జి.హనుమ విహారి -అమరావతి రాయల్స్, కె.అశ్విన్ హెబ్బర్ విజయవాడ సన్ షైనర్స్ లతో కలిసి పాల్గొన్నారు.

## శ్రావణ మాసంతో కిక్కిరిసిన మార్కెట్లు..

(మేజర్ న్యూస్, విశాఖపట్నం)

విశాఖలో వరలక్ష్మి వ్రతం పురస్క రించుకుని మారెట్లు సందడిగా మారాయి.నేడు శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం కారణంగా మార్కెట్‌లు కిట కిటలాడాయి.గురువారం మధ్యాహ్నం నుంచి మహిళలు పూజా సామాగ్రి కొనుగోలు చేసేందుకు మార్కెట్‌కు రావడంతో రద్దీగా మారాయి. మరోపక్క అమ్మవార్ల ఆలయాలను ముస్తాబు చేస్తున్నారు. కనకమహా లక్ష్మి,కన్యక పరమేశ్వరి ఆలయంతో పాటు నగరం లో వివిధ ప్రసిద్ధ అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

### శ్రావణ మాసంలో ఇంటింట రంగవల్లులతో అలంకరణలు..

శ్రావణమాసం పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతం ప్రతి ఇంటా ఆచరించడం సంప్రదాయంగా వస్తోంది. వేకువజామునే మహిళలు ఇంటిని రంగవల్లులతో అలంకరించి అమ్మవారిని మనసారా ఆహ్వానిస్తారు. వరలక్ష్మీదేవిని కలశ రూపంలో ప్రతిమను ప్రత్యేకంగా అలంకరించి అమ్మవారికి ప్రీతికరమైన చేమంతులు,కలువపూలతో ప్రత్యేకంగా పూజలు చేస్తారు వివిధ రకాల పండ్లు,తొమ్మిది రకాల పిండి వంటలతో అమ్మవారికి నివేదన చేస్తారు. కొత్తగా పెళ్లయిన నవ వధువులు ఈ రోజున వ్రతం చేసుకుని పేరంటాళ్లకు వాయనం అందిస్తారు.శ్రావణమాసంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తే అష్ట లక్ష్ములకు అర్చన చేసినంత ఫలం సిద్ధిస్తుందని పండితులు చెబుతున్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## 15 నుంచి స్త్రీశక్తి పథకం

ఇప్పటికే తగు ఆదేశాలు ఇచ్చామని స్పష్టం చేశారు. బాడీ వన్ కెమెరాలను సిబ్బందికి ఇచ్చే ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. ఏసీ బస్సులు, కొన్ని సేవలు మినహాయిస్తే అన్ని బస్సుల్లోనూ మహిళలకు ఉచిత రవాణా ఉంటుందని స్పష్టం చేశారు.ఈ స్కీమ్ లో భాగంగా జీరో టికెట్ విధానం అమలు చేస్తామని చెప్పారు.ఆక్యుపెన్సి కూడా 100శాతం పెరిగిపోయే అవకాశం ఉందని అన్నారు. బస్సుల నిర్వహణ, అవసరాలకు తగ్గట్టుగా బస్సులను సిద్ధం చేసినట్లు వెల్లడించారు.

### త్వరలో 1,050 కొత్త బస్సులను కేటాయిస్తాం

మహిళ లకు ఉచిత బస్సు ప్రయాణంపై సంస్థ వైస్ ఛైర్మన్ ద్వారకా తిరుమలరావు సమీక్ష గురువారం నిర్వహించారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఆగస్టు 15 నుంచి మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ఐదు రకాల బస్సుల్లో ఉచితంగా అనుమతిస్తామన్నట్లు తెలిపారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా 1,050 కొత్త బస్సులను త్వరలో డిపోలకు కేటాయిస్తామని పేర్కొన్నారు.మహిళల ఉచిత ప్రయాణం పథకంతో ఏటా రూ. 2 వేల కోట్ల మేర నష్టం వస్తుందని,దానిని ప్రభుత్వం భరిస్తుందని పేర్కొన్నారు.

# మహా విషాదం





(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)

విశాఖలో గ్యాస్ సిలిండర్ పేలుడు ఘటన పలువురిని దిగ్భ్రాంతికి గురిచేస్తుంది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ఇద్దరు మృతిచెందిగా,తీవ్రంగా గాయపడిన మరొక నలుగురిని అత్యవసర చికిత్స నిమిత్తం కేజీహెచ్ కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందారు.ప్రస్తుతం చికిత్స పొందుతున్న ముగ్గురు పరిస్థితి కూడా విషమం గానే ఉంది.ప్రమాద ఘటన జరిగిన ప్రాంతంలో శరీర భాగాలు చెల్లాచెదురుగా పడ్డాయి. దీనిని బట్టి చూస్తే ప్రమాద తీవ్రత ఎంత స్థాయిలో ఉందో అర్థమవుతుంది. ఫిషింగ్ హార్బర్ సమీపంలోని బుక్కా వీధిలో ని ఒక వెల్డింగ్ షాపులో గురువారం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాద ఘటనలో బిల్డింగ్ షాప్ ఓనర్ అలాగే పక్క షాపు యజమాని అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. గ్యాస్ సిలిండర్ లీకేజీ ప్రాబ్లం వలన ఈ ప్రమాద ఘటన జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు.విశాఖలో ఇటువంటి ఘటన గతంలో ఎప్పుడు చోటు చేసుకోలేదని పలువురు పేర్కొంటున్నారు. కానీ నేడు జరిగిన ప్రమాదం స్థాయి చూస్తూ ఉంటే ఒళ్ళు గగుర్పాటుకు గురి చేస్తుందని స్థానికులు చెబుతున్నారు.వెల్డింగ్ షాప్ యజమాని తన పనిలో ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటూ ఉండేవాడిని అటువంటిది అక్కడ పనులు నిర్వహిస్తున్న సమయంలో ఒక్కసారిగా గ్యాస్ సిలిండర్ పేలుడు సంబంధించి ఈ దారుణం జరగడం విచారకరమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఘోర ప్రమాదం..

ఈ ప్రమాదంలో వెల్డింగ్ షాప్ యజమాని గణేష్,పక్క షాపు యజమాని శ్రీను అక్కడకక్కడే మృతి చెందారు.ఈ ప్రమాద ఘటనలో షాపులో పనిచేసే రంగా, ఎల్లాజి, సన్యాసి, ముత్యాలు తీవ్రంగా గాయపడ్డారు.అత్యవసర చికిత్స నిమిత్తం వీరిని కేజీహెచ్కి తరలించారు.చికిత్స పొందుతున్న ముత్యాలు అనే వ్యక్తి కూడా ఆసుపత్రిలో మృతి చెందారు.చికిత్స పొందుతున్న మిగతా ముగ్గురి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు వైద్యుల పేర్కొన్నారు.తమ పరిధి మేరకు క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందజేస్తున్నట్లు వైద్య సిబ్బంది తెలియజేశారు.

### కన్నీటి పర్యంతమవుతున్న కుటుంబ సభ్యులు..

బాధిత కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతున్నారు. పని పట్ల చాలా అప్రమత్తంగా ఉంటూ,ఎంతో జాగ్రత్తగా పనులు నిర్వహించుకుంటూ

వస్తున్న వెల్డింగ్ షాప్ యజమాని గణేష్ సిలిండర్ పేలుడు ఘటనలో మృతి చెందడం పట్ల అతని కుటుంబ సభ్యులు ఆవేదన చెందుతున్నారు.అలాగే ఈ ప్రమాదంలో మృతి చెందిన పక్క షాపు యజమాని శ్రీను మృతి చెందడం పట్ల అతని కుటుంబ సభ్యులు కూడా తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. ఇక క్షతగాత్రుల లో ఒకరు చికిత్స పొందుతూ మృతి చెందడం పట్ల కన్నీరు మున్నేరుగా వినిపిస్తున్నారు.ఇలా ప్రమాదం జరిగి ఉండకూడదని భావిస్తున్నారు. అనుకోకుండా జరిగిన ఈ ప్రమాదంలో తమ కుటుంబ సభ్యులు బాధితులుగా మారడం పట్ల కన్నీటి పర్యంతం అవుతున్నారు.

### ప్రమాద ఘటనపై సీఎం , మాజీ సీఎంల ఆరా..

విశాఖలో జరిగిన సిలిండర్ పేలుడు ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. అధికారులను అడిగి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అలాగే మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా ఈ ఘటనపై స్పందించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అలాగే ప్రమాద ఘటన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని చెప్పారు.

### స్పందించిన హోంమంత్రి..

ఈ ప్రమాద ఘటనపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు.

నగర పోలీస్ కమిషనర్ ,ఫైర్ డిపార్ట్ మెంట్ అధికారులతో ఫోన్ లో మాట్లాడి వివరాలు ఆరా తీశారు.క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదంలో ఇద్దరు మృతి చెందడం బాధాకరమని అన్నారు. అలాగే చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందడం విచారకరమని అన్నారు.మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

### ప్రమాద ఘటన స్థలాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్, సీపీ, ప్రజా ప్రతినిధులు

ప్రమాద ఘటన ప్రాంతాన్ని విశాఖ దక్షిణ శాసన సభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్.నగర పోలీసు కమిషనర్,కలెక్టర్ ఎం ఎన్ హరింద్ర ప్రసాద్ సందర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ

గాయపడినవారికి కేజీహెచ్ లో చికిత్స అందిస్తున్నామని చెప్పారు.ఈ ఘటన జరగడం చాలా బాధాకరమని అన్నారు. ఈ ప్రమాదంలో మొత్తం ముగ్గురు మృతి చెందడం పట్ల విచారణ వ్యక్తం చేశారు. వెల్డింగ్ షాపు యజమాని గణేష్ అలాగే పక్క షాపు యజమాని శ్రీను, అలాగే ముత్యాలు అనే వ్యక్తి మృతి చెందటం విచారకరమన్నారు. అనంతరం కలెక్టర్ఎం ఎన్ హరింద్ర ప్రసాద్ స్పందిస్తూ బుక్కా వీధి సమీపంలో ఒక దుకాణం లో సిలెండర్ పేలిందని అన్నారు.ఈ ప్రమాదంలో షాపు యజమాని గణేష్,పక్క దుకాణ దారుడు శ్రీను, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ముత్యాలు అనే వ్యక్తి మృతి చెందారని చెప్పారు.ఘటన దుకాణం లో పని చేసే రంగ,ఎల్లాజి, సన్యాసి తీవ్రంగా గాయపడ్డారని వీరికి కేజీహెచ్ లో మెరుగైన చికిత్స అందిస్తున్నట్లు వెల్లడించారు. అయితే క్షత గాత్రుల పరిస్థితి కొంత విషమంగా ఉందని తెలిపారు.

### మాస్టర్ ప్లాన్ రోడ్ల అభివృద్ధి ప్రక్రియను

## వేగవంతం చేయాలి

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

విశాఖ నగరంలో చేపట్టాల్సిన మాస్టర్ ప్లాన్ రోడ్ల అభివృద్ధి ప్రక్రియను వేగవంతం చేయాలని, వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. అన్ని రకాల సాంకేతిక అంశాలను, టెండర్ల ప్రక్రియలను త్వరితగిన పూర్తి చేయాలని చెప్పారు. వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, ఇతర అధికారులతో గురువారం తన ఛాంబర్లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. విశాఖపట్టణం, విజయనగరం, అనకాలపల్లి జిల్లాల వరకు విస్తరించిన వీఎంఆర్డీఏ పరిధిలో చేపట్టాల్సిన 25 మాస్టర్ ప్లాన్ రోడ్లపై సమీక్షించారు. ఏయే చోట్ల ఎంత భూమి అవసరం, స్థానిక సమస్యలు, ప్రణాళికలు తదితర అంశాలపై చర్చించారు. భూసేకరణ, టెండర్లు, టీడీఆర్ ల జారీ ప్రక్రియలను నిబంధనలకు లోబడి పారదర్శకంగా నిర్వహించాలన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళికాయుతంగా పనులు చేపట్టాలని సూచించారు. టెండర్ల ప్రక్రియలకు సంబంధించిన చర్యలు తీసుకోవాలని, సెప్టెంబర్ రెండో వారం నుంచి పనులు మొదలు పెట్టాలని నిర్దేశించారు. పనులను ముమ్మరం చేయాలని, 2026 జూన్ లేదా జూలై నాటికి రోడ్లు అందుబాటులోకి వచ్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వీఎంఆర్డీఏ, జీవీఎంసీ, ఆర్&బి, ఎన్.హెచ్.ఎ.ఐ. అధికారులు సమన్వయం వహించి ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ నిర్దేశించారు.




## విద్యార్థులకు నోట్ బుక్స్ వితరణ



**పరవాడ, ఆగస్టు 7, మేజర్ న్యూస్:** మండలం లోని నాయుడుపాలెం గ్రామం నకు చెందిన కూండ్రపు అప్పలనాయుడు మాష్టారు జ్ఞాపకార్థము వారి కుమారుడు కూండ్రపు నరసింహమూర్తి ఆర్థిక సహాయం తో గురువారం పరవాడ బీసీ కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 110 మంది విధ్యార్థులకు నోట్ బుక్స్ రాష్ట్ర వైసిపి కార్యదర్శి పైల శ్రీనువాసరావు, పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ చుక్కా రామునాయుడు, మండల విద్యాశాఖ అధికారులు దివాకర్ , సాయి శైలజ ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నరసింహమూర్తి సేవలను కొనియాడారు . ఈ కార్యక్రమంలో పెద్ద చెరువు ఆయకట్టు రైతుల అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, వైసిపి నాయుకులు ,పైల టీవీ అప్పారావు,బొద్దపు చిన్నారావు, పైల రాధాకృష్ణ, వర్రి హరి, స్కూల్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్, వైస్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

### వీఎంఆర్‌డీఏ ఆన్లైన్ అనుమతులపై

## పంచాయతీ కార్యదర్శులకు అవగాహన సదస్సు..




**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లాలో భవన నిర్మాణ అనుమతులు లేఔట్లకు అనుమతులు వి ఎం ఆర్ డి ఏ ఇవ్వాల్సి ఉందని దీని విషయంలో పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించేందుకు సదస్సును ఏర్పాటు చేసినట్లు నర్సీపట్నం డి ఎల్ పి ఓ మూర్తి తెలిపారు. విఎంఆర్డిఏపరిధి లో వున్న అనకాపల్లి జిల్లా డిప్యూటీ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులకు లేఅవుట్లు ,భవనాల అనుమతుల విషయంలో ఆన్లైన్లో చేసే విధానాన్ని విఎంఆర్డిఏ అధికారులు అవగాహన కల్పించారు. విఎంఆర్డిఏ పరిధిలో గల గ్రామాల్లో అక్రమ లేఅవుట్లు, భవన నిర్మాణం అనుమతులు మంజూరు చేయరాదని వాటి మంజూరు చేసే అధికారం వీఎమ్ఆర్డిఏకే ఉందని మరోసారి స్పష్టం చేశారు. గురువారం అనకాపల్లి నందు జీవీఎంసీ మీటింగ్ హాల్ లో నర్సీపట్నం డి ఎల్ పి ఓ మూర్తి ఆధ్వర్యం లో గ్రామ పంచాయతీ సెక్రెటరీలు తో,ఆన్‌లైన్ బిల్డింగ్ అనుమతులపై, ఎల్ఆర్ఎస్ మరియు లేఔట్ రూల్స్ పై అవగాహ న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విఎమ్ఆర్డిఏ అధికారులు మాట్లాడుతూ వి ఎం ఆర్ డి ఓ పరిధిలో ఉన్నామన్న విషయం మర్చిపోయి కొందరు పంచాయతీ కార్యదర్శులు అక్రమంగా పంచాయతీ పరిధిలోని అనుమతులు మంజూరు చేయడం చట్ట విరుద్ధమని ఇకపై అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు వీఎమ్ఆర్డిఏ సిద్ధంగా ఉందని అన్నారు.ఇటీవల అనకాపల్లి జిల్లాలో భారీగా అక్రమ లేఅవుట్లు, భవన నిర్మాణాలు కొనసాగుతున్నడంపై పంచాయతీ కార్యదర్శి ఇకపై నోటీసులు ఇచ్చి అక్రమ నిర్మాణాలు నిలిపివేయాలని అన్నారు .భావన నిర్మాణ అనుమతులు, లే అవుట్ అనుమతులు ఆన్లైన్లోనే చేసుకునే విధంగా ప్రతి పంచాయతీ కార్యదర్శి విధులు నిర్వహించాలని సూచించారు. ప్రస్తుతం ఎల్ ఆర్ ఎస్ స్కీమ్ లో అనుమతులు అవకాశాన్ని 90 రోజులోపు ప్రజలందరు సద్వినియోగం చేసుకునే విధంగా పంచాయతీ కార్యదర్శులు వారికి అవగాహన కల్పించాలని సూచించారు.మరియు అనుమతుల పద్ధతి గురించి స్పష్టమైన వివరణ ఇచ్చారు. సదస్సులో విఎంఆర్డిఏ ప్లానింగ్ అధికారులు, అరుణవల్లి పిఓ మరియు శ్రీనివాస్ ఏ పీ ఓ సూర్యనారాయణ. వివిధ మండలాలని వచ్చిన డిప్యూటీ ఎండిఓ లు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ భవనంలో రైల్వే స్టాండింగ్ కమిటీ సమావేశం

### - రైల్వే వ్యవస్థ అభివృద్ధికి సంబంధించి సుదీర్ఘంగా చర్చించిన కమిటీ సభ్యులు



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** న్యూఢిల్లీ కేంద్రం గా పార్లమెంట్ భవనంలో గురువారం రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ అధ్యక్షతన రైల్వే వ్యవస్థ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలు మీద స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు.రైల్వే వ్యవస్థ మరియు అభివృద్ధికి సంబంధించి కీలక అంశాలపై చర్చలు జరిగాయాని ప్రధానంగా రైలు మార్గాల్లో నిర్మిస్తున్న సొరంగాలు, రోడ్ ఓవర్ బ్రిడ్జులు, రోడ్ అండర్ బ్రిడ్జులు నిర్మాణం, నిర్వహణ గురించి మరియు 2025-26 సంవత్సరానికి సంబంధించి రైల్వే శాఖకు సమర్పించిన గ్రాంట్ సిఫార్సుల గురించి మరియు రైల్వే స్టేషన్లలో ప్రజలకు అందుబాటులో ఉండే సదుపాయాల గురించి కమిటీ సభ్యులతో మరియు రైల్వే ఉన్నతాధికారులతో సుదీర్ఘంగా చర్చించారని ఎంపీ కార్యాలయ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి.

## సీఎం చంద్రబాబు హామీ ఎక్కడ..?

### - సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకన్న ప్రశ్న

**దేవరాపల్లి, ఆగస్టు 7, మేజర్ న్యూస్:** చోడవరం చక్కెర కర్మాగారంపై సీఎం నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామి ఏమైందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు డి.వెంకన్న ప్రశ్నించారు. సహకార రంగంలో మోడల్‌గా నిలిచిన ఈ ఫ్యాక్టరీ ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. ఎన్నికల ముందు గొండుపాలెం, వడ్డాదిలో జరిగిన సభల్లో సీఎం చంద్రబాబు,మంత్రి లోకేష్ ఫ్యాక్టరీను ఆదుకుంటామని హామీ ఇచ్చినట్లు గుర్తుచేశారు. స్థానిక నాయకులు మౌనంగా ఉన్నారని విమర్శించారు. 24 వేల మంది రైతులు, వెయ్యి మంది కార్మికులు జీవనాధారంగా ఉన్న ఈ సంస్థ మూతపడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. చెరుకు డబ్బుల బకాయిలు ఇంకా చెల్లించలేదని, క్రషింగ్ సీజన్‌కు ముందే బాయిలింగ్, ఆయిలింగ్



జరగాల్సిందని చెప్పారు. రాష్ట్రంలో 18 షుగర్ ఫ్యాక్టరీలలో 17 మూతపడ్డాయని, ఒక్కటే మిగిలిన చోడవరం ఫ్యాక్టరీను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## చేనేతకు గ్లోబల్ మార్కెట్ అవకాశాలు కల్పిస్తాం

### అచ్యుతాపురంలో జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ హామీ




**అచ్యుతాపురం, ఆగస్టు 7 మేజర్‌న్యూస్:** జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని అచ్యుతాపురం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ – "చేనేత రంగ సమస్యలను వచ్చే ఏడాదిలో పరిష్కరించేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తాను" అని స్పష్టం చేశారు.చేనేత మన సంప్రదాయానికి ప్రతీకగా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మద్దతుగా నిలుస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. చేనేత ఉత్పత్తుల ప్రదర్శనను పరిశీలించిన ఆయన, వృత్తిపరంగా ఈ రంగానికి అంకితమైన కార్మికులను అభినందించారు. ఉత్పత్తులకు గ్లోబల్ మార్కెట్ అవకాశాలు కల్పించేందుకు జిల్లా పరిపాలన చర్యలు చేపడుతుందని తెలిపారు. కార్యక్రమానికి హాజరైన స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ %-% "చేనేత సామాజిక ఆత్మగౌరవానికి చిహ్నం. యువత ఈ రంగం వైపు ఆకర్షితులవ్వాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ పప్పల చలపతిరావు బీజేపీ కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు , చేనేత సంఘ నాయకులు పొన్నగంటి అప్పారావు, మాడెం సూరిబాబు, కూటమి నాయకులు బైలపూడి రామదాసు, నాగేశ్వరరావు, ద్వారపు బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

# ముర్రుపాలు అమృత తుల్యం


**జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్**





**విజయనగరం, ఆగస్టు 6 , మేజర్ న్యూస్:** బిడ్డ పుట్టిన వెంటనే ఐదు నిమిషాల లోపు తల్లి ఇచ్చే ముర్రుపాలు ఎంతో అమూల్యమైనవని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అన్నారు. ఆ పాలలో అద్భుతమైన పోషకాలు, ఔషద గుణాలు ఉంటాయని, అవి బిడ్డ ఆరోగ్యానికి, ఎదుగుదలకు మహోపకారం చేస్తాయని తెలిపారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమం కలెక్టరేట్లో గురువారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిధి కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ తల్లిపాల గొప్పదనం గురించి నిత్యం అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతీ మహిళకు దీనిగురించి వివరించాలని సూచించారు. మహిళలు బిడ్డకు పాలు అందించేందుకు బ్రెస్ట్ ఫీడింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఐసిడిఎస్, ఇతర శాఖల సమన్వయంతో ముందుగా ఆర్‌టిసి కాంప్లెక్స్, రైల్వేస్టేషన్, కలెక్టరేట్‌లో బ్రెస్ట్ ఫీడింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఇప్పటికే ఉన్నట్లయితే, వాటిని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెస్తామని అన్నారు. బ్రెస్ట్ కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.డిసిఎంఎస్ ఛైర్మన్ గొంప కృష్ణ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించే శక్తి మహిళల చేతుల్లోనే ఉందన్నారు. పురుషులు చేసే ప్రతిపనిని మహిళలు చేయగలరని, కానీ మరో జీవికి జన్మనిచ్చే గొప్ప కార్యం కేవలం మహిళలకు మాత్రమే సొంతమని పేర్కొన్నారు. అందుకే అమ్మను మాతృదేవోభవ అని కొనియాడారని అన్నారు. ఎంఎల్‌సి ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ, తల్లి కావడమే గొప్ప అదృష్టమని పేర్కొన్నారు. బిడ్డపుట్టిన వెంటనే పాలు అందించడం తల్లీబిడ్డలిద్దరికీ శ్రేయస్కరమని అన్నారు. బ్రెస్ట్‌ఫీడింగ్ సెంటర్లను ఎక్కువగా ఏర్పాటు చేయాలని, కేన్సర్ స్క్రీనింగ్ నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాలను ప్రదర్శించారు. తల్లిపాలను బిడ్డకు అందించేందుకు తమవంతు సహాకారాన్ని అందిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. గర్భిణులకు సామూహిక సీమంతాలను నిర్వహించారు. ఐసిడిఎస్ పిడి టి.విమలారాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్‌పి సిఈఓ సత్యనారాయణ, మెప్మా పిడి చిట్టిరాజు, జిల్లా సాంఘిక సంక్షేమాధికారిణి అన్నపూర్ణ, బిసి సంక్షేమాధికారిణి జ్యోతిశ్రీ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ కవిత, నేచర్ డైరెక్టర్ వికాశ్, ఘోషా ఆసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ సుజాత, సిడిపిఓలు, ఐసిడిఎస్ అధికారులు, సిబ్బంది, తల్లులు, బాలింతలు, గర్భిణులు, విద్యారినులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంఎల్‌టి పోస్ట్ కు దరఖాస్తుల ఆహ్వానం



**పూసపాటిరేగ, ఆగస్టు 7, మేజర్ న్యూస్:** పూసపాటిరేగ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ కోర్సులో భాగంగా ఎమ్ ఎల్ టి (మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్) పోస్ట్ కు దరఖాస్తులను ఆహ్వా నిస్తున్నట్లు కళాశాల ప్రధాన ఆచార్యులు ముయిదా హనుమంతరావు ఓ ప్రకటనలో గురువారం తెలిపారు. పోస్ట్ కు దరఖాస్తు చేసుకునేవారు బీఫార్మసీ తో పాటు ఎమ్మెస్సీ మైక్రో బయాలజీ, ఎంఎస్సీ మైక్రో కెమిస్ట్రీలో 50% మార్కులు కలిగి ఉండాలన్నారు అర్హత కలిగి ఉండి ఆసక్తి ఉన్న అభ్యర్థులు అర్హత పత్రాలతో ఈ నెల 13వ తేదీ లోపల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 14వ తేదీ న ఇంటర్వ్యూలను నిర్వహించి ప్రతిభ ఆధారంగా పోస్టును భర్తీ చేయడం జరుగుతుందన్నారు.




## రూ. 10కోట్ల విలువైన ఆస్తిపై తప్పుడు రిజిస్ట్రేషన్

**తమకు తెలియకుండా ఎలా చేశారంటూ బాధితుల మండిపాటు**

**భోగాపురం సబ్ రిజిస్ట్రార్‌పై సంచలన ఆరోపణలు**





**భోగాపురం, ఆగష్టు 8, మేజర్ న్యూస్:** మీ భూములకు రిజిస్ట్రేషన్ చేయించాలా.. ఎలాంటి రికార్డులు లేకపోయినా పరవాలేదు వన్ బి గాని, ఈసీ గాని చూపించాల్సిన అవసరం లేదు నేను చూడను ఇదండీ భోగాపురం సబ్ రిజిస్ట్రార్ నోటి నుంచి వచ్చే మాటలు. ఎలాంటి తడబాటు లేకుండా అంటున్న ఆ మాటలు మీడియా ప్రతినిధులని తెలిసిన తర్వాత అబ్బే నేనలా అనలేదు.. ఎందుకు చూడను.. అంటూ బుకాయించే ప్రయత్నం చేశారు.. ఇదంతా గురువారం భోగాపురం ఎస్. ఆర్ కార్యాలయం వద్ద ఆళ్ళ ముకుందరావు అనే రైతు గూడెపువలస లో ఉన్న తన 2.49 ఎకరాల భూమిని తప్పుడు రిజిస్ట్రేషన్లు ఎలా చేస్తారంటే ఎస్.ఆర్ నోటి నుండి వచ్చే మాటలు ఇవి.. వివరాల్లోకి వెళితే.. ఆళ్ల ముకుందరావు తాతయ్య పేరు మీద ఉన్న 2.49ఎకరాల భూమిని, వారసత్వ ఆస్తిగా కుమారుడైన శంకాబత్తుల అప్పల గురువుకి చెందింది. ఈయన మృతి చెంది మూడేళ్లు అయినప్పటికీ. బినామీ డాక్యుమెంట్లను సృష్టించి అతను బతికున్నట్లు గా ఎకరా భూమిని ఇద్దరు పేరుమీద ఆన్లైన్ చేసేశారు ఎలాంటి వన్.బి గానీ ఈ.సీ గాని చూడకుండా ఎక్కడో సృష్టించిన డాక్యుమెంట్ల ఆధారంగా తప్పుడు రిజిస్ట్రేషన్ జరిగింది. దీనిపై భూహక్కుదారుడైన ఆళ్ల ముకుందరావుకి రావలసిన ఎకరా భూమికి సంబంధించి రిజిస్ట్రార్ దగ్గరికి వెళ్లి జరిగిందంతా చెప్పడంతో ఒక్కసారిగా కంగు తినే పరిస్థితి వచ్చింది. విషయాన్ని బయట పెట్టొద్దు నేను దీనిపై పరిశీలిస్తానంటూ నమ్మ బలకడంపై ఎందుకిలా చేశారంటూ ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వే నెంబర్ 159-2 లో ఎకరం భూమి అరం జ్యోతి పేరు మీద ఉండగా మళ్ళీ అదే సర్వే నంబర్ పేరుమీద 2.49 ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ చేయించేశారు. నాకు సంబందించిన ఆస్తులను ఎలా తప్పుడు రిజిస్ట్రేషన్ చేస్తారంటూ ప్రశ్నించారు. డబ్బులకు అమ్ముడుపోయి ఇలా చేయడం మీకు తగదు అంటూ నాకు న్యాయం జరిగే వరకూ దీన్ని విడిచి పెట్టనని అవసరమైతే కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తానంటూ హెచ్చరించడం జరిగింది. ముందుగా తాసిల్దార్ కార్యాలయం ఎదుట బయటాయించి తీవ్ర మనోవేదనకు గురయ్యారు. విషయాన్ని తెలుసుకున్న తాసిల్దార్ రవణమ్మ ఆయన భూములకు సంబంధించి డాక్యుమెంట్లను పరిశీలించి పరిశీలిస్తానన్నారు.

## ఘనంగా రవీంద్రనాథ్ ఠాగూర్ 84వ వర్ధంతి వేడుకలు



**తెర్లాం, ఆగష్టు 8, మేజర్ న్యూస్:** జాతీయ గీత రచయిత ప్రముఖ విద్యావేత్త రవీంద్రనాథ్ ఠాగూర్ 84వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు .గురువారం స్థానిక గ్రంథాలయంలో గ్రంథాల అధికారి సిహెచ్ కృష్ణ మూర్తి ఆధ్వర్యంలో రవీంద్రనాథ్ ఠాగూర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీతాంజలి అనే పుస్తకాన్ని రచించి బహుముఖ ప్రజ్ఞాశాలిగా భాసిల్లారు. అలాగే ఎన్నో నవలలు కథలు నోబుల్ బహుమతి అవార్డు గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ సేవలు ప్రశంసనీయమన్నారు. అతని రచించిన పుస్తకాలను గ్రంథాలయంలో ప్రదర్శన ఏర్పాటు చేసి విద్యార్థులకు పిల్లలకు పాటకు అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఉన్నత పాఠశాల క్రాఫ్ట్ ఉపాధ్యాయులు కె విస్సు పిల్లలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో సమస్యలను తక్షణమే పరిష్కరించాలి: ఎమ్మెల్యే లోకం



**నెల్లిమర్ల, ఆగస్టు 7, మేజర్ న్యూస్** గ్రామాలలో సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యే లోకం నాగమాధవి ఆదేశించారు. మండలంలోని తమ్మాపురం గ్రామంలో బుధవారం రాత్రి 'మన ప్రజలతో మన ఎమ్మెల్యే' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేకి పలు సమస్యలపై గ్రామస్తులు వినతులు సమర్పించారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకంలో లోపాలను గ్రామస్తులు వివరించారు. అలాగే అర్హులైన వృద్ధులకు పింఛన్లు అందలేదని చెప్పారు. గ్రామంలో డ్రెయినేజీ సమస్య, రోడ్ల దుస్థితి గురించి ఎమ్మెల్యేకి విన్నవించారు. ప్రజలు ఇచ్చిన వినతులపై అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పారదర్శక పాలన కూటమి ప్రభుత్వానికే సాధ్యమని ఎమ్మెల్యే చెప్పారు. సూపర్ సిక్స్ హామీలన్నీ కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జనసేన నాయకులు చనమల్లు వెంకట రమణ, యడ్ల గోవిందరావు, అంబళ్ల అప్పలనాయుడు, కరుమజ్జి గోవిందరావు, గదల అచ్చింనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు.!



**మెరకముడిదాం, ఆగస్టు 7 మేజర్ న్యూస్:** మండలంలో గల చినబంటుపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆల్తి. రాంబాబు ఆధ్వర్యంలో గురువారం నేషనల్ ప్రోగ్రాం ఫర్ కంట్రోల్ ఆఫ్ బ్లైండ్నెస్ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు కంటి చూపు పరీక్షలు చేయించారు. ఈ పరీక్షల్లో ఐదుగురు విద్యార్థులకు కంటి చూపు సమస్యలు ఉన్నాయని గుర్తించారు. వీరందరికీ త్వరలో కళ్ళజోడు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఎం ఓ ఏ. బి. రమేష్, సిహెచ్ఓ ఇ. రమాదేవి, ఆశ వర్కర్ రమ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లేడు ద్రావణం తయారీపై రైతులకు అవగాహన



**బాడంగి, ఆ గస్టు 7, మేజర్ న్యూస్:** మం డలంలోని బాడంగి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ టు వై సత్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం రైతుల సమక్షంలో ప్రకృతి వ్యవసాయ విధానానికి అనుగుణంగా 200 లీటర్ల జిల్లేడు ద్రావణం తయారీ పై శిక్షణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన ద్రావణం తయారీ విధానం, ఉపయోగాలు రైతులకు వివరించారు.మూత్రం - 10 లీటర్లు,జిల్లేడు ఆకులు - 20 కేజీలు,ఆవు పేడ - 2 కేజీలు,నీరు - 100 లీటర్లు,ఈ పదార్థాలను ఒక శుభ్రమైన డ్రమ్ములో వేసి బాగా కలిపి, మూడురోజుల పాటు మూతపెట్టి నిదానంగా మురగనివ్వాలి. తద్వారా ప్రభావవంతమైన జిల్లేడు ద్రావణం సిద్ధమవుతుంది అని రైతులకు తెలిపారు . తయారైన ద్రావణాన్ని 10 లీటర్ల మేర తీసుకొని, 100 లీటర్ల నీటిలో కలిపి పంట పొలాల్లో పిచికారి చేయాలి అని చెప్పారు ఈ ద్రావణం వాడడం వల్ల: వరి పంటలో కనిపించే పొటాషియం లోపాన్ని నివారించవచ్చుసూక్ష్మపోషకాల కొరత తీరుతుంది రసం పీల్చే పురుగుల నివారణ సాధ్యమవుతుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు ఎస్ హెచ్ జిసభ్యులు, ఐ సి ఆర్ పి టి రామలక్ష్మి, ట్రెయిన్ రైతు టి. ధనలక్ష్మి రైతులు అంబటి గణపతి తదితరులు పాల్గొన్నారు.




## చేనేత పట్టు వస్త్రాలు ధరించి పార్లమెంట్ సమావేశాలకు హాజరైన ఎంపీ కలిశెట్టి


**రణస్థలం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు గురువారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత పట్టు వస్త్రాలు ధరించి పార్లమెంట్ సమావేశాలకు హాజరైనారు. ఈ సందర్భంగా భారత దేశ చేనేత వృత్తి కార్మికుల కుటుంబాలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీ అప్పలనాయుడు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలో చేనేత కుటుంబాలకు అండగా నిలుస్తూ, ఎన్నికల్లో చేనేత కుటుంబ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలుపరి చిన పీఎం నరేంద్ర మోడీకి, రాష్ట్ర సీఎం నారా చంద్రబాబు నాయుడుకి, డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మికుల తరపున పీఎంకి, స్పీకర్ కి, సంబంధిత కేంద్రమంత్రివర్యులకి కలిసి చేనేత పట్టు పంచలు, శాలువలు, ఇవ్వటం జరిగిందని తెలియజేసారు... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేనేత కుటుంబాలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, నేడు కొత్త పథకాలకు శ్రీకారం చుట్టారు... రూ. 189.62 కోట్లతో ఉచిత విద్యుత్ అమలు ప్రక్రియ మరియు రూ. 5 కోట్ల త్రిఫ్ట్ పథకానికి నిధులు విడుదల, చేనేత వస్త్రాలు పై 5 శాతం జీఎస్టీ మినహాయింపు అమలు, 365 రోజులూ ఉపాధి కలిగేలా నేతన్నల ఆర్థిక వృద్ధికి ప్రణాళికలు కొరకు క్లస్టర్లు, టెక్స్టైల్స్ పార్క్ ఏర్పాటు మరియు మంత్రి నారా లోకేశ్ స్ఫూర్తితో రాష్ట్రంలో వీవర్ శాలలకు ప్రణాళిక. విశాఖలో రూ. 172 కోట్లతోయూనిట్ మాల్ నిర్మాణం చేయనున్నారు.



## మేజర్ పంచాయితీలో చెత్తగా చెత్త సేకరణ..

- వారంలో రెండు మూడు రోజులు చెత్త సేకరణకు సెలవు..
- స్పందించని పాలకవర్గం అధికారులు..
- దృష్టి సారించాలని ప్రజల విజ్ఞప్తి..

**నరసన్నపేట, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలో చెత్త సేకరణలో గ్రామ పంచాయతీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని స్థానిక మారుతి నగర్ రెండవ వీధివాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారంలో రెండు మూడు రోజుల పాటు చెత్త సేకరణ జరగడంలేదని, దాంతో అపరిశుభ్ర వాతావరణ వీధులలో ఏర్పడుతుందని, దుర్గంధము దోమల వ్యాప్తి అధికవుతుందని స్థానికులు తెలియజేశారు. గాంధీనగర్ నాలుగవ వీధిలో కూడా చెత్త సేకరణ పట్ల గ్రామపంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వారంలో కనీసం మూడు రోజులపాటు చెత్త సేకరణ నిలిపివేస్తుంటారని ప్రజలు తెలియజేశారు. గతంలో గ్రామపంచాయతీలో పారిశుధ్య నిర్వహణ మెరుగగా ఉండేదని కొద్దికాలం నుండి పారిశుధ్యం పై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ పాలకవర్గం, అధికారులు చెత్త సేకరణ పై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



## రాష్ట్రంలో అరాచక పాలన



**మెలియాపుట్టి, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. గురువారం మెలియాపుట్టి మండలం ముక్తాపురం గ్రామంలో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ నిరసనకార్యక్రమాన్ని నిర్వహించారు. వైసిపి నాయకులతో కలిసి ఆమె ఇంటింటికి వెళ్లి చంద్రబాబు మోసాలను వివరించి కరపత్రాలు అందజేశారు. మళ్లీ జగన్మోహన్ రెడ్డి సీఎం అయితేనే రాష్ట్రం పేద ప్రజలు అభివృద్ధి చెందుతారని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్దిదారు ఇంటి వద్దకే వైసిపి ప్రభుత్వం అందజేశారు. ఆమెతోపాటు ఎంపీపీ ప్రతినిధి బైపోతు ఉదయ్ కుమార్, అలికాన మాధవరావు, మండల కన్వీనర్ పోలాకి జయ ముని రావ్, యు. బాలరాజు, పల్లి యోగి, నక్క బాబురావు, సుభాష్, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణలే గాని.. అడ్డుకోలేం..



**నరసన్నపేట, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** నరసన్నపేట రాజుల చెరువు గట్టు ఆక్రమణల పుట్టగా మారిపోయింది. రాజుల చెరువును పరిరక్షిస్తాం, ఆక్రమణ తొలగిస్తామన్న మాటలు నీటిలో మూటలుగా మారిపోతున్నాయి. సాక్షాత్తు జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించినప్పటికీ నరసన్నపేట మండల రెవెన్యూ అధికారులు, గ్రామపంచాయతీ అధికారులు ఆక్రమణలపై దృష్టి సారించడం లేదు. పత్రికలు సోషల్ మీడియాలో వచ్చిన కథనాల మేరకు ఒకసారి ఆ ప్రాంతాన్ని పరిశీలించి, నిర్మాణాలు చేపట్టవద్దని హెచ్చరించి వదిలేస్తున్నారు. మరుసటి దినము నుండి అక్కడ పక్కా భవనాలు నిర్మాణాలు నిరాటంకంగా కొనసాగుతున్నాయి. అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలకు రాజకీయ ప్రమేయాలు తోడవడంతో రాజుల చెరువు గర్భంలోకి నిర్మాణాలు చొచ్చుకొని పోతున్నాయి. సీసాల విశాలముతో ఉన్న రాజుల చెరువు నేడు బక్క చిక్కిపోయింది. ఒకనాటి ప్రజల దాహార్తిని తీర్చిన చెరువు నేడు మూరికికూపంగా మారిపోయింది. చెరువు చుట్టూరా వందలాది ఆక్రమణలు నాటి నుండి నేటి వరకు కొనసాగుతూనే ఉన్నాయి. ఆక్రమణలు అని తెలిసినా అధికారులు అడ్డుకోలేకపోతున్నారు. ఇలాగే కొనసాగితే రాజుల చెరువు కాలగర్భంలో కలిసిపోతుంది.

## వీర్ పరివార్ సహాయత యోజన ప్రారంభం

### లీగల్ సర్వీస్ క్లినిక్ ద్వారా సేవల అందింపు



**శ్రీకాకుళం, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** పదవీ విరమణ చేసిన సైనికుల న్యాయ అవసరాల పరిష్కారానికి తోడ్పడేలా 'జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వీర్ పరివార్ సహాయత యోజన - 2025' అనే కొత్త పథకాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రారంభించింది. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, చైర్మన్ న్యాయ సేవాధికార సంస్థ జునైద్ అహ్మద్ మౌలానా ఈ పథకాన్ని స్థానిక జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయంలో లీగల్ సర్వీస్ క్లినిక్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా లీగల్ సర్వీస్ క్లినిక్‌లో ప్యానెల్ లాయర్, పారా లీగల్ వాలంటీర్‌ను నియమించామని, వీరి సేవలను సైనికులు మరియు వారి కుటుంబ సభ్యులు ఉపయోగించుకోవచ్చని ఆయన తెలిపారు. న్యాయ పరంగా ఎదురయ్యే వివిధ సమస్యలకు ఉచిత సలహాలు, సాయం అందించేందుకు ఈ క్లినిక్ పనిచేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. హరిబాబు, ప్యానెల్ అడ్వకేట్ వి. జ్యోతిర్మయి, పారా లీగల్ వాలంటీర్ కే. ఆదిత్య కుమార్, అడ్వకేట్ జి. ఇందిరాప్రసాద్, ఇన్చార్జి సూపరిండెంట్ ఎస్. ఈశ్వర్‌రావు, మాజీ సైనికులు కెప్టెన్ పి. ఈశ్వరరావు, ఎస్.ఎన్. మూర్తి, కె. పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాకుళం పర్యాటక స్థలాలపై ప్రత్యేక బ్రోచర్ ఆవిష్కరణ

- జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా విడుదల
- ఇంటాక్ ఆధ్వర్యంలో ప్రచురణ

**శ్రీకాకుళం, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా ఆవిర్భవించి 75 సంవత్సరాలు పూర్తిచేసుకుని వజ్రోత్సవాలు నిర్వహించుకుంటున్న సందర్భంగా, జిల్లాలోని చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, భౌగోళిక ప్రాధాన్యత కలిగిన ప్రధాన ఆకర్షణీయ ప్రదేశాల వివరాలతో రూపొందించిన ప్రత్యేక బ్రోచర్‌ను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దిన్కర్ పుండ్కర్ గురువారం ఆవిష్కరించారు. కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అధ్యక్షత వహించారు.



ఇంటాక్ శ్రీకాకుళం శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ఈ బ్రోచర్‌లో జిల్లా విశిష్టతను ప్రతిబింబించే ప్రదేశాల వివరాలు పొందుపరిచారు. వందల ఏళ్ల చరిత్ర కలిగిన ఆలయాలు, కోటలు, తీర్థక్షేత్రాలు, ప్రకృతి అందాలు, ఆదివాసీ ప్రాంతాలు, సాంస్కృతిక కేంద్రాల విశేషాలు ఇందులో ఉన్నాయి. ఈ సందర్భంగా ఇంటాక్ కన్వీనర్ నూక సన్యాసిరావు, కన్వీనర్ నటుకుల మోహన్, అదనపు కన్వీనర్ వావిలపల్లి జగన్నాథం నాయుడు మాట్లాడుతూ "దర్శించండి, ఆనందించండి, తరించండి" అనే నినాదంతో ఈ బ్రోచర్‌ను ప్రజల ముందుకు తెచ్చామని, ఇది పర్యాటక అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. జిల్లా వజ్రోత్సవాలను పురస్కరించుకుని ఇలాంటి ప్రచురణలు ద్వారా స్థానిక వారసత్వాన్ని కొత్త తరాలకు పరిచయం చేయాలని కలెక్టర్, ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ పి జగన్మోహన్ రావు, సిపిఓ ప్రసన్నలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సంస్థలతోనే వ్యవస్థ బలోపేతం



**ఆనందపురం, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** జాతి నిర్మాణానికి ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి మహిళ సంస్థలు దోహదం చేస్తాయని ఒరిస్సా గవర్నర్ కంభంపాటి హరిబాబు అన్నారు. ఆనందపురం మండలం గంభీరంలోని హోటల్ చందనలో ఏర్పాటు చేసిన విశాఖ మహిళ కో ఆపరేటివ్ సొసైటీ రజతోత్సవ సభలో ఆయన మాట్లాడారు. 25 ఏళ్ల క్రితం కేవలం 10 మంది మహిళ ఉద్యోగులతో ప్రారంభమైన మహిళా కో ఆపరేటివ్ సొసైటీ 10 బ్రాంచీలు, రూ.100 కోట్ల వ్యాపార టర్నోవర్ సాధించడం గొప్ప విషయమని ప్రశంసించారు. ఆర్థిక విషయాల్లో మహిళలు అద్భుత ప్రతిభా కనబరుస్తున్నారని పేర్కొన్నారు. చిన్న వ్యాపారులు స్వయం సమృద్ధి సాధించేలా ముద్ర రుణాలకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, దురదృష్టవశాత్తు బ్యాంకులు ఆ దిశగా ఆర్థిక సాయం అందించడంలో ఆశించిన లక్ష్యాన్ని అందుకోలేకపోతున్నాయన్నారు. విశాఖ ఎంపీగా ఉన్నప్పుడు ఆర్టీసీ కాంప్లెక్స్ వెనక ఉన్న ఫిష్ మార్కెట్ లో 44 మంది వ్యాపారుల్లో కేవలం ఇద్దరే ముద్ర రుణాలు తీసుకున్న విషయం తెలుసుకుని.. అప్పటి సిండికేట్ బ్యాంక్ మేనేజర్ కు చెప్పగా మిగతా 42 మందికి ఇచ్చారని గుర్తు చేసుకున్నారు. చిన్న వ్యాపారులను ఆర్థికంగా నిలబెట్టడంలో బ్యాంకులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళల కోసం అన్న ఎన్టీఆర్ అనేక చట్టాలు, పథకాలను ప్రవేశపెట్టారని చెప్పారు. ఆస్తిలో మహిళలకు సగం వాటా.. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు.. ఎన్టీఆర్ ఆలోచన నుంచి పుట్టినవేనన్నారు. 1995 యాక్టు తీసుకురావడం వల్ల అనేక కో ఆపరేటివ్ బ్యాంకులు పోటీలో నిలదొక్కుకున్నాయని చెప్పారు. మహిళల నిజాయతీ, నిబద్ధతల కారణంగానే డ్వాక్రా విజయవంతం అయ్యిందని తెలిపారు. భీమిలి నియోజకవర్గంలో ఐటీ, టూరిజం, రియల్ ఎస్టేట్ వ్యాపారాలతో యువతకు పెద్దఎత్తున ఉపాధి కలుగుతుందన్నారు. పాతికేళ్ల నుంచి మహిళల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్న విశాఖ మహిళా కో ఆపరేటివ్ సొసైటీ యాజమాన్యానికి, ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో విశాఖ మహిళా కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ యలమంచిలి ప్రసూనాంబ, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, మాజీ ఎమ్మెల్సీ వై.బి.రాజేంద్ర ప్రసాద్, గుడివాడ అర్బన్ బ్యాంక్ అధ్యక్షుడు రావి వెంకటేశ్వరరావు, మహారాజా బ్యాంక్ చైర్మన్ ఎం.ఆర్.కె. రాజు, యలమంచిలి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనా స్థలాన్ని పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్



**విశాఖపట్నం, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ జోన్ – 4 పరిధి ఫిషింగ్ ఆర్బర్ ఎదురుగా బుక్క వీధి మెయిన్ రోడ్డుపై గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనా స్థలాన్ని జీవీఎంసీ కమిషనర్ గురువారం పరిశీలించారు. ఈ పరిశీలనలో స్థానికులను గ్యాస్ సిలిండర్ పేలిన సంఘటనను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సంఘటనలో ఆరుగురికి ప్రమాదాలు జరగగా ,ఇద్దరు అక్కడే చనిపోయారని ఒకరు మార్గమధ్యంలో ఆసుపత్రికి తీసుకెళు ుండగా చనిపోయారని ,ముగ్గురు కేజీహెచ్ లో చికిత్స పొందుతున్నారని స్థానికులు, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు కమిషనర్ కు తెలిపారు. అనంతరం సంఘటన స్థలాన్ని పూర్తిగా పరిశీలించి పోలీస్ ఇన్వెస్టిగేషన్ పూర్తయిన అనంతరం వ్యర్థాలను, డేబ్రీస్ ను తొలగించే కార్యక్రమం చేపట్టాలని , సంఘటన స్థలంలో ప్రజల గుమిగూడ కూడా, ట్రాఫిక్ కి ఇబ్బంది ఏర్పడకుండా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ కు ఆదేశించారు. డిబ్రిష్ ను తొలగించేందుకు 15 మంది వర్కర్లను ఏర్పాటు చేశామని, ఒక జెసిబి ను ,టిప్పర్ ను కూడా సంసిద్ధం చేసామని కమిషనర్ కు జోనల్ కమిషనర్ తెలిపారు.

## శ్రీ క్రిష్ణ చైతన్య మఠంలో ఘనంగా జన్మాష్టమి వేడుకలు

**- మురిపాల గోపాలుడికి నృత్య నీరాజనం..**

**- అలరించిన చిన్నారుల కూచి పూడి నృత్యాలు**

**-స్వామివారికి ఊంజల్ సేవ, హరి భజనలు, సంకీర్తనలు**







**విశాఖపట్నం, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** విశాఖలోని శ్రీ క్రిష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా జిల్లా పరిషత్ జంక్షన్ లోని శ్రీ క్రిష్ణ చైతన్య మఠంలో స్వామివారి ఆలయంలో ఆనంద మేళా నిర్వహిస్తున్నారు. జన్మష్టామి వేడుకల్లో భాగంగా చిన్నారులు స్వామివారికి నృత్య నీరాజనం సమర్పించారు. రూపా డాన్స్ అకాడమీకి చెందిన చిన్నారులు తమ నృత్యాలతో గోపాలుడిని కీర్తిస్తూ.. తన్మయత్వంతో కూచిపూడి నృత్యాలు చేశారు. మురిపాల గోపాల రారా క్రిష్ణా, జై జనార్ధనా, శ్రీ కరశుభకర, గణనాయకాయ, హరె క్రిష్ణ తదితర పాటలకు చిన్నారులు లయబద్ధంగా నృత్యాచేశారు. కుండ నృత్యాలు, బిందె నృత్యాలు, హారతి చేతబట్టి చేసిన నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. బృంత నృత్యాలతోపాటు సోలో డాన్సులు కూడా స్వామివారి పేరుతో చేసి రక్తికట్టించారు. జన్మాష్టమి వేడుకల కోసమే ప్రత్యేకంగా శిక్షణ పొందిన చిన్నారులు డాన్సు అధ్యాపకులు రూపా ఆధ్వర్యంలో చక్కటి ప్రతిభను కనబరిచి ఆహుతులకు వీనుల విందుని పంచారు. అంతకు ముందు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించిన ఫళ శయన ఊయలలో ప్రతిష్టింజేసి ఊంజల్ సేవ్ నిర్వహించి, హరి సంకీర్తనలతో భనలు చేశారు. హరే రామ హరే క్రిష్ణ.. క్రిష్ణ క్రిష్ణ హరే హరే అంటూ గోపాలుని స్థుతించారు.

# మౌలిక సదుపాయాలకు ప్రతిపాదనలు చేపట్టండి

**- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**



**విశాఖపట్నం, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ జోన్ 5 పరిధిలో 45 వ వార్డులో ఎ.ఎస్.ఆర్.నగర్ లో నివాసితులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రతిపాదనలు చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గారికి జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన జోనల్ కమిషనర్ బి.రాము, పర్యవేక్షక ఇంజనీర్ కేబీఎన్ రవి , డిటిహెచ్ దామోదర్ రావు లతో కలిసి 45 వ వార్డులో ఎ ఎస్ ఆర్ నగర్ , నేషనల్ హైవే ఆంధ్రజ్యోతి కార్యాలయం జంక్షన్ నుండి తాటి చెట్ల పాలెం ఎస్సార్ నగర్ వరకు పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ పర్యటనలో కమిషనర్ ముందుగా తాటి చెట్ల పాలెం ఏ ఎస్ ఆర్ నగర్ లో నివాసిత కాలనీలను పరిశీలించారు. ఆ ప్రాంతంలో ఖాళీ స్థలానికి ఫెన్సింగ్ వెంటనే అమర్చాలని జోనల్ కమిషనర్ కు కమిషనర్ ఆదేశించారు. అనంతరం అక్కడ నివసిస్తున్న ప్రజలు వ్యక్తిగత నీటి కొళాయిలు కనెక్షన్లు, వీధి దీపాలు, సిమెంట్ రోడ్లు, తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని కమిషనర్ కు విజ్ఞప్తి చేయగా కమిషనర్ స్పందిస్తూ జీవీఎంసీ కల్పించవలసిన మౌలిక సదుపాయాలు తప్పకుండా కల్పిస్తుందని, మీరు నివసిస్తున్న నివాసాలలో సదుపాయాలను మీరే స్వయంగా ఏర్పాటు చేసుకోవాలని , పరిసరాల పరిశు భ్రతను పాటించాలని, అందుకు ఇక్కడ నివసిస్తున్న నివాసితులందరూ ఒక నివాసిత సంక్షేమ సంఘంగా ఏర్పడినట్లయితే కొన్ని సమస్యలను మీరే పరిష్కరించుకునే అవకాశం ఉందని అందుకు సచివాలయ సిబ్బంది కూడా మీకు సహకరిస్తుందని వారికి కమిషనర్ తెలిపారు.

ఏ ఎస్ ఆర్ నగర్ లో అన్ని బ్లాక్ లలో నివసిస్తున్న ప్రజలకు సర్వే నిర్వహించి వారికి వ్యక్తిగత నీటి కొళాయిలను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు చేపట్టాలని పరివేక్షి ఇంజనీర్ కేవీఎన్ రవికి కమిషనర్ సూచించారు. ఆ ప్రాంతంలో కల్పించవలసిన మౌలిక సదుపాయాలను పరిశీలించి ప్రతిపాదన చేపట్టాలని , అలాగే ఇక్కడ నివాసితులందరికీ ఒక నివాసిత సంక్షేమ సంఘం ఏర్పాటు చేసుకునేలా వారికి అవగాహన కల్పించి అవసరమగు పనులు చేపట్టేందుకు ఇంజనీరింగ్ అధికారులతో సంయుక్తంగా సంప్రదించి ప్రతిపాదన చేపట్టాలని జోనల కమిషనర్ రాముకు కమిషనర్ ఆదేశించారు. ంఅనంతరం నేషనల్ హైవే ఆంధ్రజ్యోతి కార్యాలయం జంక్షన్ వద్ద గ్రీన్ బెల్ట్ ను పరిశీలించి వాకింగ్ ట్రాక్, జిమ్ము చిల్డ్రన్ ప్లే ఎక్విప్మెంట్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలను క్షుణంగా పరిశీలించి,అక్కడ కేవలం గ్రీన్ బెల్ట్ మాత్రమే అభివృద్ధి చేయాలని వాకింగ్ ట్రాక్, చిల్డ్రన్ ప్లే ,జిమ్ ఎక్విప్మెంట్ ఏర్పాటు చేసినట్లయితే హైవే ఆనుకొని ఉండటం వల్ల ప్రజలకు, నివాసితులకు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని , కేవలం గ్రీన్ బెల్ట్ మాత్రమే అందంగా అభివృద్ధి చేసి లైట్లు ను ఏర్పాటు చేయాలని , ఆ ప్రాంతంలో ఖాళీ స్థలాలను గుర్తించి వాకింగ్ ట్రాక్, చిల్డ్రన్ ప్లే ఎక్విప్మెంట్, పార్కు అభివృద్ధికి చర్యలు చేపట్టాలని అలాగే అక్కడ ఉన్న నివాసిత సంక్షేమ సంఘం తో చర్చించి అవసరమగు ప్రతిపాదనలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు, డిడిహెచ్ దామోదర్ రావు కు కమిషనర్ ఆదేశించారు. అనంతరం హైవే సెంటర్ మీడియన్ నిర్వహణను పరిశీలించి , ప్రూనింగ్ ,వాటరింగ్ , అందంగా తీర్చిదిద్దడం పై ఆరా తీసి ఎమినిటీస్ కార్యదర్శులు ఆర్టికల్చర్ అధికారులు సంయుక్తంగా సెంటర్ మీడియంలో నిర్వహణ లో భాగస్వామ్యం గా విధులు నిర్వహించాలని డిడిహెచ్ దామోదర్ రావు కు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక ఇంజనీర్లు మురళి కృష్ణ, ఏడుకొండలు, ఏసీపీ శాస్త్రి, సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## 19న విశాఖ మ్యూజియంలో ఫోటో జర్నలిస్టుల ఎగ్జిబిషన్

### పోస్టర్‌ను ఆవిష్కరించిన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం, ఆగస్టు 7, మేజర్ న్యూస్:** వైజాగ్ ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 19, 20 తేదీలలో నిర్వహించే ఫోటో ఎగ్జిబిషన్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆవిష్కరించారు. గురువారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్లో వైజాగ్ ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షుడు వై. రామకృష్ణ, కార్యదర్శి ఎండి. నవాజ్, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శీను బాబు లతో కలిసి ఫోటో ఎగ్జిబిషన్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా వైజాగ్ ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో విశాఖ మ్యూజియం లో రెండు రోజులు పాటు ఆగస్టు 19 ,20 వ తేదీలలో ఫోటో ఎగ్జిబిషన్ నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమం 19వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని అసోసియేషన్ సభ్యులు కమిషనర్ కు తెలిపి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని ఫోటోగ్రాఫర్లు కోరారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ 19వ తేదీన విశాఖ మ్యూజియంలో ప్రదర్శించే ఫోటో ఎగ్జిబిషన్ కు సందర్శకులు, విద్యార్థులు పాల్గొంటున్నందున అందుకు తగిన విధంగా విశాఖ పూర్వపు ఫోటోలు, సందేశాత్మకంగా, ఆకర్షనీయంగా, వాస్తవానికి దగ్గరగా ఉన్నటువంటివి, సృజనాత్మకత కనిపించేటటువంటివి, పలు అవార్డు లను ఫోటోలను ప్రదర్శించాలని ఫోటోగ్రాఫర్లకు కమిషనర్ సూచించారు.

## వీఎంఆర్డీఏ స్పోర్ట్ మీట్ పురస్కరించుకొని క్రీడాకారుల జెర్సీ ఆవిష్కరణ



**విశాఖపట్నం, ఆగస్టు 7, మేజర్ న్యూస్:** వీఎంఆర్డీఏ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న క్రీడా ఉత్సవం (స్పోర్ట్స్ మీట్) కు సంబంధించిన క్రీడాకారులు ధరించే జెర్సీ (టీ షర్ట్) లను వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్, కమిషనర్ కె ఎస్ విశ్వనాథన్, గురువారం ఉదయం సమావేశమందిరంలో జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారిద్దరూ మాట్లాడుతూ ఈ క్రీడా ఉత్సవం ఈ నెల 9న ప్రారంభించటం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ ఉత్సవం లో వీఎంఆర్డీఏ ఉద్యోగులు అందరూ పాల్గొంటున్నారని తెలిపారు. క్రీడా ఉత్సవంలో భాగంగా క్రికెట్, వాలీబాల్, చెస్, క్యారమ్స్,బాడ్మింటన్ వంటి పోటీలు నిర్వహిస్తున్నామని , వీటిలో వీఎంఆర్డీఏలో అన్ని విభాగాల నుంచి సుమారు 200 మంది ఉద్యోగులు పాల్గొంటున్నారని వెల్లడించారు. ఉద్యోగులకు ఆట విడుపుగా ఈ తరహాలో క్రీడా ఉత్సవం నిర్వహించటం వల్ల వారంతా మరింత ఉత్సాహంగా పని చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మురళీకృష్ణ వీఎంఆర్డీఏ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు వెంకటేశ్వర రావు, రవికుమార్, ప్రసాద్, హేమంత్, ఈశ్వరరావు, రాము, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఆంధ్రా సమ్మిట్ 2025 లో జీవీఎంసీ , ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ హరిత అభివృద్ధిపై అవగాహన ఒప్పందం: కేతన్‌గార్గ్



**విశాఖపట్నం, ఆగస్టు 7, మేజర్ న్యూస్:** విజయవాడలో జరిగిన గ్రీన్ ఆంధ్ర సమ్మిట్ 2025 లో 'గ్రీన్ క్రూసేడ్' కార్యక్రమం సిఐఐ-ఐజిబిసి సహకారంతో - హరిత అభివృద్ధి వైపు అడుగులుకు జీవీఎంసీ ఒప్పందం కుదుర్చుకుందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఆగస్టు 7, 2025న విజయవాడలో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) - ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజిబిసి) నిర్వహించిన "గ్రీన్ ఆంధ్ర సమ్మిట్ 2025" కు జి.వి.యం.సి. కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు జీవీఎంసీ అదనపు కమిషనర్ శ్రీ ఎస్ ఎస్ వర్మ, పర్యవేక్షక ఇంజనీర్ కె .శ్రీనివాసరావు, హాజరయ్యారు. మంత్రి మంత్రి డాక్టర్ పి. నారాయణ, GoAP MA&UD% ప్రిన్సిపల్ సెక్రటరీ ( సురేష్ కుమార్ , IGBC-CII ఉన్నతాధికారులు పాల్గొన్న ఈ సమ్మిట్‌లో, జీవీఎంసీ ప్రాజెక్టుల నుండి స్థిరమైన మౌలిక సదుపాయాలు మరియు హరిత అభివృద్ధిని ప్రోత్సహించడానికి సహకార ఫ్రేమ్ వర్క్ ను ఏర్పాటు చేయడానికి జీవీఎంసీ మరియు IGBC అవగాహన ఒప్పందంపై సంతకం చేయడమైనదని కమిషనర్ తెలిపారు. ఈ భాగస్వామ్యం ద్వార సామర్థ్య నిర్మాణాన్ని సులభతరం చేయడం, గ్రీన్ అసెస్‌మెంట్‌లను నిర్వహించడం మరియు గ్రీన్ రేటింగ్ వ్యవస్థలను అమలు చేయడం లక్ష్యంగా పెట్టుకుందని. ఈ సహకారం ద్వారా, ఆంధ్ర రాష్ట్రంలో తక్కువ కార్బన్, వనరుల-సమర్థవంతమైన మరియు వాతావరణ-స్థితిస్థాపక వృద్ధిని సాధించాలనే లక్ష్యాన్నిముందుకు తీసుకెళ్లడానికి ఈ రెండు సంస్థలు ప్రయత్నిస్తునాయన్నారు. ఈ అవగాహన ఒప్పందంతో పాటు,IGBC% మార్గదర్శకత్వంలోని CII యొక్క 'గ్రీన్ క్రూసేడర్స్' ప్రోగ్రామ్ ద్వార జీవీఎంసీ 10 భవనాలను 10 ప్రాజెక్టులుగా తీసుకుని గ్రీన్ భవనాలుగా మార్చడానికి జీవీఎంసీ ముందడుగు వేసిందని, IGBC గ్రీన్ సిటీ కాన్ఫెడరేషన్ వారు నిర్వహించే నగర స్థాయి అంచనాలో పాల్గొని నమోదు చేయడానికి జీవీఎంసీ ముందుకు అడుగులు వేసిందన్నారు. ఈ సదస్సు లో, ఆంధ్రప్రదేశ్ యొక్క సుస్థిర అభివృద్ధికై ముఖ్యం గా" ఏపీ కోసం గ్రీన్ సిటీస్, భవనాలు & నెట్-జీరో ఫ్రేమ్‌వర్క్ ను" మరియు "ఇన్నోవేటివ్ & సస్టైనబిల్ మెటీరియల్ & సాంకేతికతలు" అనే రెండు అంశాలపై చర్చ జరిగిందన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## కుమ్ములాటలు

కూటమి నేతలు ధీమాతో ఉన్నారు. ఎన్నికల తంతు ముగిశాక గాని అసలు విషయం బయటపడలేదు. 10 స్థానాలలో 9 కూటమి సాధించుకోగా అనూహ్యంగా ఒక సీటు వైసీపీకి దక్కింది. దీంతో కూటమినేతల గొంతులో వెలక్కాయ పడినట్లు అయింది. ఈ పరిణామాల నుంచి బయటపడేలా టిడిపి అధిష్టానం నుంచి మేయర్ కు ఫోన్ కాల్ వచ్చింది. జరిగిన తంతు అంతా మేయర్ అధిష్టానానికి వివరణ ఇచ్చారు. కానీ అధిష్టానం సంతృప్తి చెందలేదని తెలుస్తోంది. వాస్తవానికి స్టాండింగ్ కమిటీలో ఉన్న పది సీట్లలో జనసేనకు కనీసం రెండు లేదా మూడు సీట్లు పోటీ చేసే అవకాశం ఇవ్వాల్సిన బాధ్యత మేయర్‌పై ఉంది. ఈ విషయాన్ని మేయర్ వద్ద ప్రస్తావించగా,' జనసేన అధిష్టానం మూడు సీట్లు కావాలని కోరింది. రెండు సీట్లు ఇస్తామని చెప్పాము. అందుకు ఆ పార్టీ అధిష్టానం అంగీకరించలేదు. దీంతో జనసేన పార్టీ పోలింగ్కు దూరమైంది.' అని అన్నారు. స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో ఒక సీటు వైసీపీకి వెళ్లడానికి జనసేన అధిష్టానం తీసుకున్న నిర్ణయం కారణమని మేయర్, టిడిపి కార్పెంటర్లు చెప్పుకొస్తున్నారు. జీవీఎంసీలో జనసేనకు 14 . మంది కార్పొరేటర్లు ఉన్నారు. కనీసం మూడు సీట్లలో పోటీ చేసే అవకాశం వారికి కల్పించాల్సిన బాధ్యత కూటమినేతలపై ఉంది. దీన్ని విస్మరించడం వలన ఫలితాలు ఏ మేరకు తారు మారయ్యాయో కూటమినేతలే గ్రహించాలి. ఇది ఇలా ఉండగా ఈ ఒక్క సీటు ఓటమి చేజారిపోవడం వెనక మేయర్-కార్పొరేటర్ల మధ్య మనస్పర్ధలు ఉన్నాయి తెలుస్తోంది. అందుకే ఇటువంటి ఫలితం వచ్చిందని పరిశీలికలు చెప్తున్నారు. . జీవీఎంసీలో వివిధ పనుల కోసం టిడిపి, జనసేన,బిజెపి కార్పొరేటర్లు మేయర్ కు వెళ్ళినప్పుడు మేయర్ రూల్స్ మాట్లాడుతున్నారని, అదే వైసిపి కార్పొరేటర్లు అడిగితే సునాయాసంగా పనులు చేస్తున్నారని కొంతమంది కార్పొరేటర్లు తమ మనసులోని మాటను వ్యక్తం చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే జీవీఎంసీ నుంచే కూటమికి బీటలు ప్రారంభమయ్యాయని చెప్పక తప్పదు.

## మహిళ సంస్థలతోనే వ్యవస్థ బలోపేతం

### ఒరిస్సా గవర్నర్ కంభంపాటి హరిబాబు



**విశాఖపట్నం, ఆగస్టు 7, మేజర్ న్యూస్:** జాతి నిర్మాణానికి.. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి మహిళ సంస్థలు దోహదం చేస్తాయని ఒరిస్సా గవర్నర్ కంభంపాటి హరిబాబు అన్నారు. ఆనందపురం మండలం గంభీరంలోని హోటల్ చందనలో ఏర్పాటు చేసిన విశాఖ మహిళ కో ఆపరేటివ్ సొసైటీ రజతోత్సవ సభలో ఆయన మాట్లాడారు. 25 ఏళ్ల క్రితం కేవలం 10 మంది మహిళ ఉద్యోగులతో ప్రారంభమైన మహిళా కో ఆపరేటివ్ సొసైటీ 10 బ్రాంచీలు, రూ.100 కోట్ల వ్యాపార టర్నోవర్ సాధించడం గొప్ప విషయమని ప్రశంసించారు. ఆర్థిక విషయాల్లో మహిళలు అద్భుత ప్రతిభా కనబరుస్తున్నారని పేర్కొన్నారు. చిన్న వ్యాపారులు స్వయం సమృద్ధి సాధించేలా ముద్ర రుణాలకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, దురదృష్టవశాత్తు బ్యాంకులు ఆ దిశగా ఆర్థిక సాయం అందించడంలో ఆశించిన లక్ష్యాన్ని అందుకోలేకపోతున్నాయన్నారు. విశాఖ ఎంపీగా ఉన్నప్పుడు ఆర్టీసీ కాంప్లెక్స్ వెనక ఉన్న ఫిష్ మార్కెట్ లో 44 మంది వ్యాపారుల్లో కేవలం ఇద్దరే ముద్ర రుణాలు తీసుకున్న విషయం తెలుసుకుని.. అప్పటి సిండికేట్ బ్యాంక్ మేనేజర్ కు చెప్పగా మిగతా 42 మందికి ఇచ్చారని గుర్తు చేసుకున్నారు. చిన్న వ్యాపారులను ఆర్థికంగా నిలబెట్టడంలో బ్యాంకులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళల కోసం అన్న ఎన్టీఆర్ అనేక చట్టాలు, పథకాలను ప్రవేశపెట్టారని చెప్పారు. ఆస్తిలో మహిళలకు సగం వాటా.. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు.. ఎన్టీఆర్ ఆలోచన నుంచి పుట్టినవేనన్నారు. 1995 యాక్టు తీసుకురావడం వల్ల అనేక కో ఆపరేటివ్ బ్యాంకులు పోటీలో నిలదొక్కుకున్నాయని చెప్పారు. మహిళల నిజాయతీ, నిబద్ధతల కారణంగానే డ్వాక్రా విజయవంతం అయ్యిందని తెలిపారు. భీమిలి నియోజకవర్గంలో ఐటీ, టూరిజం, రియల్ ఎస్టేట్ వ్యాపారాలతో యువతకు పెద్దఎత్తున ఉపాధి కలుగుతుందన్నారు. పాతికేళ్ల నుంచి మహిళల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్న విశాఖ మహిళా కో ఆపరేటివ్ సొసైటీ యాజమాన్యానికి, ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు.

## సెయింట్ ఏఐ ల్యాబ్స్ ప్రారంభోత్సవానికి లోకేష్



**విశాఖపట్నం, ఆగస్టు 7, మేజర్ న్యూస్:** ప్రముఖ ఐటీ కంపెనీ సెయింట్ విశాఖ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేయనున్న కృత్రిమ మేధ (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ - ఏఐ) ల్యాబ్స్ కు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రారంభోత్సవం చేయనున్నారు. సి.ఎస్.ఆర్. కింద దశల వారీగా రూ. 8 కోట్ల ఖర్చుతో సెయింట్ కంపెనీ ఏఐ ల్యాబ్స్ నెలకొల్పడం ద్వారా విశాఖ జిల్లాలో 50 పాఠశాలల్లో 7 నుంచి 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఐసీటీ టూల్స్.. ఎల్.ఓ.టి.. రోబోటిక్ కిట్స్ ద్వారా నాణ్యమైన డిజిటల్ విద్య అందుతుంది. వీటిలో 28 పాఠశాలలు ఒక్క భీమిలి నియోజకవర్గంలో ఉన్నాయి. 25 వేల మంది విద్యార్థులు.. 200 మంది ఉపాధ్యాయులు దీని వల్ల లబ్ధి పొందుతారని, కార్యక్రమ ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తనయుడు, యువనాయకుడు గంటా రవితేజ గురువారం అమరావతిలో లోకేష్ ను కలిసి ఆహ్వానించగా, అందుకు ఆయన అంగీకరించారు. ఈ నెల 28 న ఏఐ ల్యాబ్స్ ను లోకేష్ ప్రారంభిస్తారని రవితేజ తెలిపారు. సెయింట్ చైర్మన్ బి.వి.ఆర్. మోహన్ రెడ్డి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా యువగళం పాదయాత్ర పుస్తకాన్ని రవితేజకు లోకేష్ అందజేశారు.

# బిడ్డకు తల్లి పాలు శ్రేష్ఠం.. నార్మల్ డెలివరీలో రాష్ట్రంలోనే జిల్లా మొదటి స్థానం

## శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి





**పార్వతీపురం, సాలూరు,ఆగష్టు 7, మేజర్ న్యూస్ :** బిడ్డ పుట్టిన గంట లోపు తల్లి పాలు పట్టడం వలన బిడ్డ ఆరోగ్యం బాగుంటుందని,తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమైనవి, అనేక పోషకాలతో పాటు విటమిన్లు ఉంటాయని, వీటివల్ల బిడ్డకు వ్యాధుల నుండి వ్యాధి నిరోధక శక్తి లభిస్తుందని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. బుధవారం సాలూరు కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ తల్లి పాల వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు భోజనం చేసిన తరువాత నడవడం, చిన్న చిన్న పనులు చేయడం వల్ల సుఖ ప్రసవం అవుతుందని అన్నారు. శరీరక శ్రమ లేకపోతే బరువు పెరిగి డెలివరీ కష్టమవుతుందని పేర్కొన్నారు. అలాగే పుట్టిన బిడ్డకు రెండు సంవత్సరాల వరకు తల్లి పాలు ఇవ్వాలని సూచించారు. భవిష్యత్తులో బిడ్డకు ఆరోగ్యపరంగా ఎలాంటి సమస్యలు రాకూడదనుకుంటే ప్రతి తల్లి తమ బిడ్డకు పుట్టిన గంటలో పాలు ఇవ్వాలన్నారు. తల్లిపాలు బిడ్డకు అందించే మొట్టమొదటి పౌష్టికాహారమని, బిడ్డకు తల్లి పాలు పట్టడంతో తల్లీబిడ్డలిద్దరూ ఆరోగ్యంగా ఉండడమే కాకుండా వారి మధ్య విడదీయరాని అనుబంధం ఏర్పడుతుందని మంత్రి తెలిపారు. బిడ్డకు పాలు ఇవ్వకపోతే పాలు గడ్డకట్టి బాలింతలు ఇబ్బందులు పడతారని అందువల్ల బిడ్డకు తప్పనిసరిగా తల్లి పాలు ఇవ్వాలని అన్నారు. డెలివరీ తరువాత తల్లిలో మొదటగా ఊరేవి ముర్రుపాలని, వీటిని బిడ్డకు తప్పకుండా తాగించాలన్నారు. వీటిలో శక్తివంతమైన యాంటీబాడీలు ఉంటాయని, ఇవి బిడ్డలోని రోగనిరోధక శక్తిని పెంచుతాయని మంత్రి తెలిపారు. వీటిలో ఇన్ఫెక్షన్లతో పోరాడే శక్తి ఉంటుందని ముర్రుపాలు బిడ్డకు మొదటి వ్యాధినిరోధక టీకాగా పని చేస్తుందన్నారు. తల్లి పాల వల్ల పసికందులో జ్ఞాపకశక్తి పెరుగుతుందని మెదడు చురుకుగా పనిచేస్తుందని పేర్కొన్నారు. పుట్టిన బిడ్డకు ఆరు నెలలపాటు కచ్చితంగా ప్రతిరోజూ 12 సార్లు తల్లిపాలు తాగించాలని సూచించారు. పాలిచ్చే తల్లి అధికంగా నీరు తీసుకోవడం వల్ల, పాలు అధికంగా ఉత్పత్తి అవుతాయన్నారు. పండ్లు, డ్రైఫ్రూట్స్, బీన్స్ అధికంగా తీసుకోవాలని గర్భిణీ స్త్రీలకు సూచించారు. రాష్ట్రంలో సుమారు 55,607 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని, అందులో చదువుతున్న పిల్లలకు టీచర్లు గుడ్ టచ్-బ్యాడ్ టచ్ గురించి వివరించాలని కోరారు. అలాగే ప్రతీ వార్డులోని ఇంటింటికి వెళ్లి పిల్లలు, తల్లిదండ్రులకు దీనిపై అవగాహన కలిపించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. స్త్రీ గర్భిణీగా ఉన్నప్పుడు తీసుకునే ఆహారం వల్ల బరువు పెరిగే అవకాశం ఉందని, బిడ్డకు పాలు పట్టడం వల్ల బిడ్డకు ఆరోగ్యం, తల్లి బరువు తగ్గడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పార్వతీపురం మన్యం జిల్లా నార్మల్ డెలివరీల్లో మొదటి స్థానం ఉన్నామని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కూడా అభినందించారని తెలిపారు. ప్రతీ గర్భిణీ స్త్రీ నార్మల్ డెలివరీ అయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విశాఖపట్నం మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు జి.చిన్మయ దేవి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలు పట్టడంలో ఆలస్యం జరుగుతోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వే ద్వారా వెల్లడించిందని అన్నారు. ఆసుపత్రులలో ప్రసవం అయిన తల్లులు సుమారు 44.4 శాతం మాత్రమే పుట్టిన గంటలో బిడ్డకు పాలు పట్టడం జరుగుతోందని వివరించారు. బిడ్డ పుట్టిన వెంటనే వచ్చే ముర్రుపాలు బిడ్డకు ఔషదమని తెలిపారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి డా:టి.కనక దుర్గ మాట్లాడుతూ టెక్నాలజీ ఎంత పెరిగినా తల్లి పాల విశిష్టతను ఎవరు మర్చిపోకూడదన్నారు. తల్లి పాల నిల్వలకు కాకినాడ, తిరుపతి,అనంతపురంలలో బ్యాంక్ లు కూడా ఉన్నాయని అన్నారు. పాలు రాని తల్లులు అక్కడ నుండి తీసుకువెళ్లి వాళ్ళ బిడ్డలకు పట్టవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు సీమంతాలు మంత్రి చేతుల మీదుగా నిర్వహించారు.విజయ వాహిని సేవా ట్రస్ట్ మరియు టాటా ట్రస్ట్ సహకారంతో హెల్దీ బేబీ, ఉత్తమ కుటుంబం పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్: శివ కుమార్, టాటా ట్రస్ట్ సభ్యులు సుబ్రమణ్యం, సిడిపిఓ విజయ గౌరి,జిల్లా బాలల సంరక్షణ అధికారి సత్యనారాయణ, జిల్లాలో ఉన్న సిడిపిఓలు,మహిళలు, గర్భిణీ స్త్రీలు, ప్రతినిధులు పాల్గొన్నారు.




## పి.ఆమిటి ఆశ్రమ పాఠశాలలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ సంబరాలు



**గుమ్మలక్ష్మీపురం ఆగస్టు 7, మేజర్ న్యూస్:** గుమ్మలక్ష్మీపురం మండలం, పి.ఆమిటి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.లక్ష్మి ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ ఆదివాసి దినోత్సవ ముందస్తు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ.. ఈనెల 9న జరగబోయే ప్రపంచ ఆదివాసి దినోత్సవంలో భాగంగా ఈవేడుకలను నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు గిరిజన సాంప్రదాయాలు ఉట్టిపడేలా వివిధ రకాల వేషధారణలతో నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, గిరిజన నాయకులు ఉన్నారు.

## శక్తి యాప్‌పై అవగాహన కార్యక్రమం



**పాలకొండ, ఆగస్టు 7, మేజర్ న్యూస్:** మహిళలు, బాల బాలికల రక్షణ కొరకు రూపొందించబడిన శక్తి యాప్ యొక్క ఉపయోగాలపై అవగాహన కార్యక్రమాన్ని పాలకొండ శక్తి టీమ్ ఆధ్వర్యంలో స్థానిక వెంకంపేట కాలనీ లో ఎంపీయూపీ స్కూల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ కాన్స్టేబుల్ సీహెచ్ ప్రకృతాంబ మాట్లాడుతూ మహిళలు, బాలికల రక్షణ కొరకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. ఆపదలో ఉన్న సమయంలో 112 నెంబర్ కు కాల్ చేసి తక్షణ సహాయం పొందగలరని చెప్పారు. సైబర్ క్రైమ్, మాదక ద్రవ్యాల దుష్ప్రభావాల పై అవగాహన కల్పించారు. విద్యార్థులందరూ మంచి, చెడులను గుర్తించి, తల్లితండ్రులను, పెద్దవారిని, ఉపాధ్యాయులను గౌరవిస్తూ మంచి నడవడికతో బాధ్యతగల పౌరులుగా ఎదగాలని ఆకాక్షించారు. సైబర్ క్రైమ్ కొరకు 1930 నంబర్లను సంప్రదించాలని తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మరియు సిబ్బంది కానిస్టేబుల్ , గణపతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి వేడుకలు




**గరుగుబిల్లి, ఆగస్టు 7, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శాఖా గ్రంధాలయంలో విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి వేడుకలను గురు వారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి వేడుకలలో భాగంగా రవీంద్ర నాథ్ ఠాగూర్ చిత్రపటంకు శాఖా గ్రంధాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదే విధంగా రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి వేడుకలు సందర్భంగా శాఖ గ్రంధాలయంలో నిర్వహించిన పుస్తకపఠనము మరియు పుస్తక ప్రదర్శన కార్యక్రమములో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో శాఖా గ్రంధాలయం నిర్వాహకులు మధుసూదనరావు మాట్లాడుతూ రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి సంద ర్భంగా శాఖ గ్రంధాలయంలో పలు కార్యక్రమాలు నిర్వహించడం జరి గిందని పేర్కొన్నారు.ఈకార్యక్రమం లో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ



**పార్వతీపురం రూరల్,ఆగస్టు7, మేజర్ న్యూస్ :** విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించిన కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించాలని ఆర్.బి.ఎస్.కె జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు సూచించారు. పెదబొండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గురువారం ఆయన సందర్శించారు.ప్రస్తుతం కొనసాగుతున్న స్కూల్ హెల్త్ స్క్రీనింగ్ వివరాలపై వైద్య సిబ్బందిని ఆరా తీశారు. ప్రతీ విద్యార్థి ఆరోగ్య వివరాలు హెల్త్ కార్డులో స్పష్టంగా నమోదు చేయాలన్నారు. డీ వార్మింగ్ కార్యక్రమం సన్నద్ధత పై ఆరా తీశారు.ఆల్బెండజోల్ మాత్రలు సిద్ధం చేయాలని ఆదేశించారు.డీవార్మింగ్ డే సమన్వయ సమావేశం నిర్వహించాల న్నారు.విద్యార్థులకు ఆరోగ్య అంశాలపై అవగాహన పెంపొందించారు. డీవార్మింగ్ డే ఆవశ్యకతపై వివరించారు. నులిపురుగులు నిర్మూలనకు అందరికీ ఆల్బండజోల్ మాత్రలు వేయించాలన్నారు. చేతులు పరిశుభ్రత పాటించాలని చెప్పారు.రక్తహీనతగా గుర్తించిన కిశోర బాలికలకు ప్రతీ రోజూ ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు వేయించాలన్నారు.విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించిన ప్రతీ కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించా లన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిడిమియాలజిస్ట్ డాక్టర్ కె. కౌశిక్, వైద్యాధికారి డా పి.ఎల్ గోపాలకృష్ణ, ప్రధానోపాధ్యాయులు గౌరీశ్వరి, సూపర్వైజర్ శంకర్రావు,వైద్య సిబ్బంది,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## విద్య, ఆరోగ్యానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ



**పాలకొండ, ఆగస్టు 7, మేజర్ న్యూస్:** ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆరోగ్యం అందించే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి. కాంతారావు అన్నారు. గురువారం జిల్లా పర్యటనలో భాగంగా పాలకొండ,వీరఘట్టం మండల పరిధిలో రేషన్ డిపోలను, అంగన్వాడి కేంద్రాలు, ప్రజా పంపిణీ వ్యవస్థ నిత్యావసర దుకాణాల సరుకుల పంపిణీని విస్తృతంగా తనిఖీలు నిర్వహించి అన్ని రేషన్ దుకాణంలో తప్పనిసరిగా స్టాక్ బోర్డులు ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించారు. స్టాక్ బోర్డులు లేకపోతే భవిష్యత్తులో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాలకొండ పట్టణంలోని రేషన్ డిపోలు, అంగన్వాడి కేంద్రాలను తనిఖీలు నిర్వహించడం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నటువంటి నిబంధనలు అధికారులు పాటించవలసిందిగా కోరారు. పాలకొండ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు తీరును పరిశీలించారు. భోజనం నాణ్యతను పరిశీలించి సాంబారులో పప్పు సరైన మోతాదులు లేని కారణంగా నాణ్యత పెంచాలని, లేకపోతే భవిష్యత్తులో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యంతో ఇప్పటి నుంచే కష్టపడి చదువుకోవాలని, శ్రమ మన ఆయుధం అయితే విజయం మన బానిస అవుతుందని, విద్యార్థులు బాగా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా విద్యారంగ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నాయని దానిలో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తుందని అలాగే విద్యార్థులకు పుస్తకాలు కూడా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్, విద్యాశాఖ అధికారి రమా జ్యోతి, తూనికల విభాగం అధికారులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు , చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అధికారులు, బీసీ వెల్ఫేర్ సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, స్థానిక తాసిల్దార్ పాల్గొన్నారు.

## ఊరిస్తున్న వరుణుడు.. రోదిస్తున్న రైతన్నలు



**లక్కవరపుకోట, ఆగస్టు 8, మేజర్ న్యూస్:** మండలం లో ఖరీఫ్ పంట వేసే సమయం సమీ పించినా నైరుతి రుతు పవనాలు రాష్ట్రము లోకి త్వరగా ప్రవేశించినా వరుణ దేవుని కరుణ లేక పోవడం అంతంత మాత్రమే వర్షం కురుస్తున్న కారణంగా వరి నాట్లు వేసి న వారు కొందరు అయితే ఇంకా పొలాల్లో దమ్ము చేసేందుకు నీరులేక మోటార్ పెట్టి తోడుకుందాము అనుకుంటే కాలువలు గెడ్డల లో నిండా నీరు లేక ఏమీ చేయాలో తెలియక ఎందరో రైతులు వరునుని కరుణ కోసం కొన్ని రోజులు గా రోదిస్తున్నారు ఇప్పటి కె వరి నారు వేసిన పొలాలు నీరు లేక ఎండి పోయిన దృశ్యాలు మండలం మొత్తం కనిపించడం అలాగే నీరు లేక దమ్ము లు చేయక అనేక ఎకరాలు కాళీ గా దర్శనం ఇవ్వడం ద్వారా భవిష్యత్తు లో రైతు పరిస్థితి ఇంకెంత బాదా కరంగా ఉంటుంది అనేది ఊహించడం కష్టమే. వ్యవసాయం గిట్టు బాటు కాక పూర్తి గా వదిలేయ లేక ఇష్టం లేక పోయినా రైతు అనే ముద్రను చెరిపి వేయలేక వ్యవసాయం చేస్తున్న రైతుల పట్ల ప్రకృతి కూడా దయ చూపక పోతే ఎలా చెప్పండి. రైతు అనే వాడు పూర్తి గా విసిగి పోయి వ్యవసాయం మానేస్తే ఆకలి కేకలు పెరిగి ఆస్తుల కోసం కాక అన్నం కోసం ఆహారం కోసం యుద్ధం జరిగే రోజులు వస్తాయేమో అనిపిస్తుంది ఇటు ప్రభుత్వాలు అటు పంచ భూతాలు అందరు కలిసి రైతన్నకు తోడుగా ఉన్నంత కాలం మనుసులు కడుపారా అన్నం తినగరు లేదంటే మానవ మనుగడ భవిష్యత్తులో కష్టమే అవుతుంది సుమా!

## ప్రభుత్వ ఆసుపత్రి కాంట్రాక్ట్ కార్మికుల పీఎఫ్ బకాయిలు చెల్లించాలి

### రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బుగత అశోక్ డిమాండ్



**పార్వతీపురం, ఆగస్టు 7, మేజర్ న్యూస్ :**పార్వతీపురం మన్యం జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న శానిటేషన్, పెస్ట్ కంట్రోల్, సెక్యూరిటీ గార్డులు, సూపర్వైజర్లు మొదలైన కాంట్రాక్టు వర్కర్లతో వెట్టి చాకిరీ చేయించుకుంటున్న హాస్పిటల్ ఆర్.ఎం.ఓ, పి.ఆర్.ఓ లు కాంట్రాక్టర్లు చేత పెరిగిన జీతాలు, పిఎఫ్ బకాయి డబ్బులు, ఈ.ఎస్.ఐ కార్డులు ఇప్పించలేదు, హాస్పిటల్ లో తీవ్రమైన పని ఒత్తిడి వలన వర్కర్లు ఇబ్బందులతో అనారోగ్యం పాలవుతున్నా వర్కర్ల సంఖ్య పెంచడం లేదు ఇలాంటి అనేక సమస్యలతో నరక యాతన అనుభవిస్తూ ప్రజలు ఇబ్బంది పడకూడదు అని ఓర్చుకుని పనులు చేస్తున్న వర్కర్ల న్యాయమైన పరిష్కారం చేయమని అడిగితే మాకు సంబంధం లేదు అని అంటూ వర్కర్లను విపరీతమైన ఒత్తిడి గురిచేస్తు, అడిగిన వారిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న ఆర్.ఎం.ఓ, పి.ఆర్.ఓ ల సస్పెండ్ చేయాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ( ఏఐటియుసి అనుబంధం ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బుగత అశోక్ డిమాండ్ చేశారు.గురువారం ఉదయం ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ( ఏఐటియుసి అనుబంధం ) ఆధ్వర్యంలో పార్వతీపురం మన్యం జిల్లా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.వి.ఎస్ కుమార్ నేతృత్వంలో మన్యం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ నిరసన ధర్నా చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా బుగత అశోక్ మాట్లాడుతూ హాస్పిటల్స్ లో ఉన్న పేషెంట్లకి ఇబ్బంది కలగకుండా, ప్రాణాలు లెక్కచేయకుండా పనులు చేస్తున్న శానిటేషన్, పెస్ట్ కంట్రోల్ వర్కర్లు, సెక్యూరిటీ గార్డులు, సూపర్వైజర్లు జీవితాలను ఎన్ని ప్రభుత్వాలు మారుతున్న కాంట్రాక్ట్ దళారీ వ్యవస్థ చేతుల్లో పెట్టేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వ వ్యవహార శైలి కూడా యధాతధంగా ఉందని విమర్శించారు. ఆసుపత్రుల్లో గత ప్రభుత్వ హయంలో ఇచ్చిన ఉద్యోగాలను నేడు అధికారంలో ఉన్న కూటమి ఎమ్మెల్యేలు కూడా హాస్పిటల్స్ లలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులను తొలగింపుల్లో జోక్యం చేసుకోవడం చాలా బాధాకరం అని అన్నారు. ప్రజాప్రతినిధులు నిరుద్యోగంలో ఉన్నవాళ్ళకి ఉద్యోగాలు ఇచ్చి ఉపాధి చూపించాల్సింది పోయి రాజకీయ పార్టీల ముద్రలు వేసి ప్రస్తుతం ఉద్యోగాలు చేస్తున్న వారిని తొలగించి వారి స్థానంలో కొత్తవాళ్ళని నియమించడం అనేది ఒకరి పొట్ట కొట్టి మరొకరి పొట్ట కొట్టడమే అవుతుందని తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేసే వరకు దశల వారీగా పోరాటాలు కొనసాగిస్తామని బుగత అశోక్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మన్యం జిల్లా కార్యవర్గ సభ్యులు ఇ. వి. నాయుడు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సింహాద్రి దుర్గారావు, యూనియన్ జిల్లా అధ్యక్షురాలు అలజంగి కుమారమ్మ, నాయకులు మజ్జి చంద్ర మౌళి, సంచాన శంకర్రావు మరియు ఆసుపత్రిల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్ వర్కర్స్, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## నాటు తుపాకీ కలిగి ఉండడం చట్ట రీత్యా నేరం



**సీతంపేట, ఆగస్టు 8, మేజర్ న్యూస్:** ఎటువంటి లైసెన్స్ లేకుండా నాటుతుపాకి కలిగి ఉండడం చట్ట రీత్యా నేరమని స్థానిక ఎస్ ఐ అమ్మనరావు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో నాటు తుపాకీ లు అక్కడక్కడా వెలుగులోకి వస్తున్నాయని ఎస్ ఐ తెలిపారు. ఈ మేరకు గురువారం శిలాగాం గ్రామంలో కార్బన్ సెర్చ్ తమ సిబ్బంది తో తనికీ చేపట్టారు. ఎవరి దగ్గరైనా నాటు తుపాకీ లుంటే దగ్గరలో నున్న పోలీస్ స్టేషన్ కి అప్పగించాలని ఆయన పిలుపు నిచ్చా రు.

## ఏజెన్సీలో కురిసిన భారీ వర్షం



**గుమ్మలక్ష్మీపురం ఆగస్టు 7, మేజర్ న్యూస్:** గుమ్మలక్ష్మీపురం మండలం పరిసరాలలో గురువారం మధ్యాహ్నం ఒక్కసారిగా భారీ వర్షం పడింది. ఉదయం నుంచి విపరీతమైన ఎండకు ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. ఈవర్షంతో పరిసరాలన్నీ చల్లబడడంతో ఏజెన్సీ వాసులు కాస్త ఉపశమనం పొందుతున్నారు. గత కొద్దిరోజుల నుంచి వర్షాలు లేక వరిమడులు ఎండిపోతున్న ఈ తరుణంలో గురువారం పడిన భారీ వర్షం పడడంతో రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## పోలీస్ సిబ్బంది యొక్క శాఖాపరమైన సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తాం

### పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి





**పార్వతీపురం, ఆగస్టు 7, మేజర్ న్యూస్ :** జిల్లా పోలీసుశాఖలో వివిధ హొదాల్లో పనిచేస్తున్న పోలీసు అధికారులు,సిబ్బంది సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి ముఖ్య ప్రాధాన్యతను ఇస్తూ వారి యొక్క వృత్తిపరమైన, ఆరోగ్యపరమైన, వ్యక్తిగతమైన పలు సమస్యలను పరిష్కరించటానికి, జిల్లా పోలీస్ కార్యాలయం నందు, జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ కార్యాలయసిబ్బందితో కలిసి వర్చువల్ విధానం ద్వార గ్రీవెన్స్-డే ను నిర్వహించగా,ఈ కార్యక్రమంలో జిల్లాలోని పోలీసుశాఖలో వివిధ హొదాల్లో పనిచేస్తున్న పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొని వర్చువల్ విధానం ద్వార వారికి ఉన్న సమస్యలను ఎస్పీ కి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూఎస్ డి పి ఒ సర్కిల్ కార్యాలయం, ప్రతీ పోలీస్ స్టేషన్ అధికారులను ఒక్కొక్కరిగా వారి యొక్క వారి సిబ్బంది యొక్క సమస్యలు గురించి అడుగగా, అధికారులు,సిబ్బంది వారియొక్కవిజ్ఞాపనలు,సమస్యలు,భద్రత,ఇంక్రిమెంట్,స్పెషల్ ఇంక్రిమెంట్, మెడికల్ బిల్లులుగురించి జిల్లా ఎస్పీ కి సవివరంగా విన్నవించారు. పోలీస్ సిబ్బంది విన్నవించుకున్న సమస్యలను ఎస్పీ కూలంకుషంగా విని, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బందితో సంబధిత ఫిర్యాదులపై జిల్లా ఎస్పీ మాట్లాడి, పరిష్కారంకు అవకాశం వున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.అదేవిధంగా పోలీస్ సిబ్బంది శాఖా పరంగా విన్నవించుకున్న సమస్యలను,వారి యొక్క సలహాలను పరిగణలోకి తీసుకొని త్వరలోనే పరిష్కారం చూపుతామని పోలీస్ సిబ్బందికి భరోసా కల్పించారు. ఈ వర్చువల్ కార్యక్రమంలో ఎస్పీ తో పాటుగా ఏఆర్ డిఎస్పీ థామస్ రెడ్డి, ఎస్బీ సిఐ రంగనాథం, సైబర్ సెల్ సిఐ శ్రీనివాస రావు, ఎస్ బి ఎక్స సిఐ రమేష్, ఏఆర్ ఆర్ఐ లు నాయుడు,రాంబాబు, , ఎ ఎ ఒ సతీష్ బాబు,ఎ.సూపరింటెండెంట్ శ్రీనివాస రావు, పి.సూపరింటెండెంట్ శంకరరావు, సిసి సంతోష్, డిపిఓ,పాల్గొన్నారు.

## నేడు ఉదయం జరిగే జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద నిరసన విజయవంతం చేయాలి

**పార్వతీపురం, ఆగస్టు 7, మేజర్ న్యూస్ :** పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వైసిపి బీసీ నాయకులు ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పైన టిడిపి గుండాలు జరిపిన దాడిని నిరసిస్తూపార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు పార్వతీపురం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు పిలుపు మేరకు నేడు శుక్రవారం ఉదయం 10:00 గంటలకు పార్వతీపురం నియోజకవర్గం కేంద్రం, బెలగాం చర్చి వీధి రోడ్డు ఎస్.ఎన్.పి కాలనీలో గల మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి వినతిపత్రం అందజేసి టిడిపి గుండాల దాడులను నిరసిస్తూ నిరసన తెలియజేసే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.కావున జిల్లా మరియు నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్టీ ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు అందరూ తప్పనిసరిగా రేపు ఉదయం 10 గంటలకు విగ్రహం వద్దకు విచ్చేసి నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మనవి చేస్తున్నాం.

## చేనేత వస్త్రాలు ధరించి చేనేత కార్మికులను ఆదుకోవాలి



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 7 (మేజర్ న్యూస్):** చేనేత వస్త్రాలను ధరించి చేనేత కార్మికులను ఆదు కోవాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. శ్రీవరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ చేనేత వస్త్ర దినోత్సవం కార్యక్రమం లో ప్రిన్సిపాల్ పాల్గొన్నారు. చేనేత వస్త్రాలు మన భారతీయ ఆచార సంప్రదాయాల్లో భాగమని, గాంధీజీ లాంటి జాతీయ నాయకులు చేనేత వస్త్ర ధారణను ప్రోత్సహించారని అన్నారు. నష్టాల ఊబిలో కూరుకుపోయి శిధిలమైపోతున్నజీవనాన్ని కొనసాగిస్తూ పూట గడవటమే కష్టముగా ఉన్న చేనేత కార్మికులను ఆదుకోవాలని, మనందరం చేనేత వస్త్రాలను ధరించి వారిని ఆదుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థినులు చేనేత వస్త్రాలను ధరించి ఫేషన్ షో ప్రదర్శించి చేనేత వస్త్రాలను ధరించాలనీ కోరారు. ఈ కార్యక్ర లో ఎన్ ఎస్ ఎస్ పి ఓ లు వైస్ ప్రిన్సిపాల్ రామయ్య శ్రీవాణి ఐ క్యు ఎ సి కో ఆర్డినేటర్ కల్పన స్వరూప తులసి సత్యా రావు చిన్నారావు కృష్ణారావు జమ్మయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు 'అడవి తల్లి' విగ్రహానికి పాలాభిషేకం




**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 7 (మేజర్ న్యూస్):** ఈనెల 8న గిరిజన సంఘాల ఆధ్వర్యంలో పార్వతీపురం ఐ టీ డి ఏ ఆఫీస్ లోని "అడవితల్లి "విగ్రహానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పలు గిరిజన సంఘాల నాయకులు పాలక రంజిత్ కుమార్, పల్ల సురేష్, ఆరిక చంద్ర శేఖర్, ఇంటికొప్పల రామకృష్ణ, కోలక గౌరమ్మ, దుక్క సీతారాంలు తెలిపారు. ఈ మేరకు గురువారం వారు మాట్లాడుతూ.. ప్రతీ సంవత్సరం ప్రపంచం ఆదివాసీ దినోత్సవం ఆగస్టు 9 ముందురోజు ఆగష్టు 8న పార్వతీపురం ఐ టీ డి ఏ ఆఫీస్ లోని "అడవితల్లి " విగ్రహానికి పాలాభిషేకం చేయడం ఆనవాయితీగా, సంప్రదాయంగా వస్తుందని అన్నారు. ఈ సంవత్సరం కూడా శుక్రవారం పాలాభిషేకం కార్యక్రమం ఉంటుందని, అధికారులు, గిరిజన సంఘాల నాయకులు, గిరిజన పెద్దలు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని నాయకులు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమం ఉదయం 8 గంటలకు ప్రారంభం అవుతుందని తెలిపారు.

## రక్తదానంతో ప్రాణదానం



**పాలకొండ, ఆగస్టు 7, మేజర్ న్యూస్:** స్థానిక ఏరియా హాస్పిటల్ కు రక్తదాన శిబిర కుర్చీలను పాలకొండ టిడిపి నేత పల్లా కొండలరావు తమ సొంత ఖర్చుతో కుర్చీల ను అందజేశారు. రక్తం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని రక్తదాన క్యాంపులు పెట్టాలంటే అరకొర సదుపాయాలతో పెట్టడం వలన రక్తదానం చేసే వాళ్ళు ముందుకు రావట్లేదని అందుకు సొంత నిధులతో ఈ కార్యక్రమం చేపట్టానని పట్టణ టిడిపి నేత పల్లా కొండలరావు అన్నారు. ఆసుపత్రిలో ఉన్న రక్తదానం కేంద్రంలో మన ఆసుపత్రికి మనమే రక్తం నిల్వ ఉంచుకోవచ్చు అన్నారు. తన తల్లితండ్రులు క్రీస్తు శేషులు పల్లా బాబ్జి,సూరమ్మ దంపతుల జ్ఞాపకాల కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నానని దాత పల్లా కొండలరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఒ డా. చిరంజీవి, డా. రవి కుమార్,హాస్పిటల్ డాక్టర్స్ మరియు హాస్పిటల్ కమిటీ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు

## ద్వారపురెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**గరుగుబిల్లి, ఆగస్టు 7, మేజర్ న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు పుట్టిన రోజు వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా మన్యం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాస రావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసేందుకు మండలం నుంచి భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు.పుట్టిన రోజు వేడుకల్లో మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డి అశోక్ తోపాటు, బిజెపి నాయకులు తుమ్మగుంట శంకర్రావు, పెంట సురేష్, ఉద్దవోలు సత్యనారాయణ, కలిశెట్టి నరసింగ రావు,తదితరులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈమేరకు మండల భారతీ య జనతా పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డి అశోక్, తదితరులు పుష్పగుచ్చాలు అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## 60 మంది గర్భిణీలకు ఉచిత భోజనం



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 7 (మేజర్ న్యూస్):** శ్రీ సత్య సాయి అనుగ్రహంతో జిఎం వలస గవర్నమెంట్ హాస్పిటల్ లో శ్రీ సత్యసాయి భజన మండలి, జియమ్మవలస వారి ఆధ్వర్యంలో 60మందిగర్భిణీలకు భగవాన్ శ్రీ సత్య సాయి మాత ప్రేమమృత ప్రసాదం (భోజనాలు )గర్భిణీ లకు )వితరణ చేయుడం జరిగిందనీ, ఈ ఉచిత భోజనాన్ని మంగరాజు పృధ్వి సాయి మథర్, పద్మావతి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేశారన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జియ్యమ్మవలస డాక్టర్స్ పి.జగదీష్, హాస్పిటల్ స్టాఫ్,భజనమండలి సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా ఆసుపత్రిలో విజయవంతంగా నిర్వహించబడిన మెగా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య శిబిరం



**పార్వతీపురం, ఆగస్టు 7, మేజర్ న్యూస్ :**మన జిల్లా ఆసుపత్రి, పార్వతీపురం నందు మహాత్మాగాంధీ క్యాన్సర్ హాస్పిటల్ & రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వారి సహకారంతో మెగా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య శిబిరాన్ని గురువారం రోజున నిర్వహించడం జరిగినది. జిల్లా ఆసుపత్రుల సేవల సమన్వయాధికారి, పార్వతీపురం మన్యం అయిన డా.జి. నాగభూషణ రావు ఈ మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. జిల్లా ఆసుపత్రి, పార్వతీపురం మెడికల్ సూపరింటెండెంట్ అయిన డా.వై. నాగశివ జ్యోతి పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించడం జరిగినది. అందరికీ ముందుగానే సమాచారం అందించడంతో పార్వతీపురం పరిసర ప్రాంతాల్లో ఉన్న సుమారు 176 మంది పరీక్షలు చేయించుకోవడం జరిగినది. వీరిలో 65 మందికి ఓరల్ క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించగ వీరిలో 4 అనుమానిత కేసులుగా మరియు 1 దానిని నాలుకకు సంబందించిన క్యాన్సర్ గా నిర్ధారణ చేశారు. 65 మందిలో 20 మంది ఆడవారు 45 మంది మగవారు ఉన్నారు. బ్రెస్ట్ క్యాన్సర్ పరీక్షలను 91 మందికి నిర్వహించగ వారిలో 20 మందిని అనుమానితులుగా గుర్తించి వారికి డిజిటల్ మెమోగ్రఫీ పరీక్షను నిర్వహించారు దీని ద్వారా వారిలో ఎవరికి క్యాన్సర్ లేదని నిర్ధారించారు. 20 మందికి గర్భసంచి ముఖద్వారం క్యాన్సర్ పరీక్షలు నిర్వహించగ అందులో 10 మంద ని గుర్తించి వారికి పాప్ స్మీర్ పరీక్షలను నిర్వహించారు వాటి యొక్క రిపో ర్టులను వారం రోజులలో అందించనున్నారు.ఈ యొక్క మెగా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య శిబిరంకు డా. హారిక,బి డి ఎస్ , డా. కే. పాల్, బి డి ఎస్ , మెమోగ్రఫీ టెక్నీషియన్ లక్ష్మీ, 2. సుమన్ జిల్లా ఆసుపత్రి దంత వైద్య సిబ్బంది అయిన డా. ఎమ్. దినేష్ కుమార్, డా. ఆర్. శ్యామల పాల్గొన్నారు. జిల్లా ఆసుపత్రుల సేవల సమన్వయాధికారి, పార్వతీపురం మన్యం అయిన డా.జి. నాగభూషణ రావు , జిల్లా ఆసుపత్రి, పార్వతీపురం మెడికల్ సూపరింటెండెంట్ అయిన డా.వై. నాగశివ జ్యోతి ఇతర సిబ్బంది సహకారంతో ఈ యొక్క మెగా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య పరీక్షలను విజయవంతంగా నిర్వహించారు.

## ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్న కూటమి ప్రభుత్వం: ముప్పల



**బొబ్బిలి, ఆగస్టు 7, మేజర్ న్యూస్:** ఇటీవలే కూటమి ప్రభుత్వ విద్యా శాఖ మంత్రి ఇచ్చిన ఆర్. సి.నెంబర్ 30/67/2025 రాజ్యాంగ హక్కులను కాలరాసే విధంగా ఉందని, ప్రతిపక్షాల, విద్యాసంఘాల గొంతులు నొక్కి ఏకపక్ష పరిపాలన చేసే విధంగా ఉందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మరియు బొబ్బిలి నియోజకవర్గం ఇంచార్జ్ ముప్పల శ్రీనివాసరావు అన్నారు. విద్యార్థుల హక్కులు,విద్యలో నాణ్యత,సామాజిక సమస్యలు వీటి గురించి ఎవరు ప్రశ్నించకుండా, పాఠశాలలోకి,హాస్టల్లోకి విద్యార్థులు యూనియన్ నాయకులు గాని రాజకీయ నాయకులు గానీ ఏ అన ధికార వ్యక్తులు లోపలికి రాకూడదనే నిబంధనలు విధించడం అన్యాయం అన్నారు. విద్యాసంస్థల్లో జరుగుతున్న అనేక అవకతవకలు బయటకు రాని ప్రమాదం ఉందని అన్నారు. అనేక చోట్ల వసతి గృహాల భవనాలు శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరమైన పరిస్థితుల్లో ఉన్నాయని, విద్యార్థులకు పెట్టే భోజనము, వసతులు పరిశీలించ దానికి ప్రతిపక్షాలకు అవకాశం లేకుండా చేయడం దుర్మార్గమన్నారు. దీనివల్ల విద్యాసంస్థల యాజమాన్యాలు మరింత రెచ్చిపోయి స్వలాభం కోసం విద్యార్థుల తల్లిదండ్రులను పీడించి పిప్పి చేసి దోచుకునే అవకాశం ఉందన్నారు. ఈ జీవో వల్ల కొంతమంది అధికార పార్టీ నాయకులకు తప్ప ప్రజలకు ఉపయోగము లేదన్నారు. ఈ విధానం వల్ల ప్రజలకు మరింత నష్టమే తప్ప ఉపయోగం లేదన్నారు. మరోసారి ప్రభుత్వం అన్ని కోణాల్లో ఆలోచించి జీఓని వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తా ఉంది.

## పెద్దూరులో ఉపాధి పనులు సామాజిక తనిఖీలపై గ్రామసభ



**గరుగుబిల్లి, ఆగస్టు 7, మేజర్ న్యూస్:** నిర్ణయ యాప్ ద్వారా గ్రామ పంచాయతీల పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి పారదర్శక పనులు నిర్వహణకే సామాజిక తనిఖీలను నిర్వ హిస్తున్నామని సామాజిక తనిఖీ విభాగం స్టేట్ రిసోర్స్ పర్సన్ ఈదుబిల్లి పున్నపునాయుడు అన్నా రు. మండల పరిధిలోని పెద్దూరు, రాయిందొరవలస, గ్రామ పంచాయ తీల్లో గురువారం ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి సామా జిక తనిఖీ బృందం సభ్యులు తని ఖీలు పూర్తి చేసిన నేపథ్యంలో గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ తెర్లి ఎల్లంనాయుడు తదితరుల ఆధ్వ ర్యంలో నిర్ణయ యాప్ ద్వారా గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ సభను నిర్వహించారు.ఈసందర్భంగా ఎస్ ఆర్ పి ఈదుబిల్లి పున్నపునాయు డు మాట్లాడుతూ గ్రామ పంచాయ తీల పరిధిలో ప్రస్తుతం ఆయా గ్రామ పంచాయతీల్లో వ్యయం చేసిన నిధులకు సంబంధించి సామాజిక తనిఖీలను నిర్వహించడం జరిగిం దని పేర్కొన్నారు.సామాజిక తనిఖీ బృందం సభ్యులు ముందుగా గ్రామా ల్లో చేపట్టిన పనులను తనిఖీ చేయడం జరిగిందన్నారు.తనిఖీలు పూర్తయిన అనంతరం గ్రామ స్థాయి లో గ్రామ సభను నిర్వహించామన్నా రు. గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు పూర్తయిన అనంతరం మండల పరిషత్ అభివృద్ధి కార్యా లయంలో ప్రజావేదిక కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ సమావేశం లో ఉప సర్పంచ్ తెర్లి ఎల్లము నాయుడు, గ్రామ పంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావు, తది తరులు పాల్గొన్నారు.

## షిరిడి సాయి అన్నదాన కోట్ల ఆపన్న హస్తం



**పూసపాటిరేగ, ఆగస్టు 7, మేజర్ న్యూస్:** ఆధ్యాత్మిక మహిమాన్విత షిరిడి సాయి అన్నదాన కార్యక్రమానికి కోట్ల రఘు ఆర్దిక సహకారానికి శ్రీకారం చుట్టారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు దేవాలయాల నిర్మాణాలకు లక్షల్లో విరాళాలను అందిస్తున్న కొవ్వాడ గ్రామానికి చెందిన జనసేన నాయకుడు, సర్పంచ్ అయిన కోట్ల రఘు కంది వలస లో ఉన్న ఆధ్యాత్మిక క్షేత్రమైన శిరిడి సాయి ఆలయానికి ప్రతి గురువారం వందల్లో భక్తులు తాకిడి పెరగడంతో ప్రతి నెల గురువారం నాలుగు వారాలకు అయ్యే అన్నదాన కార్యక్రమానికి రఘు ఆర్థిక సహకారం అందించేందుకు ముందుకు వచ్చారు. అందులో భాగంగా కోట్ల దంపతులు అయిన రఘు అతను సతీమణి రేవతి శిరిడి సాయి ఆలయ సన్నిధిలో అన్నదాన కార్యక్రమానికి గురువారం లాంఛనంగా శ్రీకారం చుట్టారు. షిరిడి సాయి ఆలయ సన్నిధికి ప్రతి గురువారం జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఉత్తరాంధ్రను జిల్లాల నుంచి కూడా షిరిడి సాయిబాబాను దర్శించుకునేందుకు వందలాదిమంది భక్తులు వస్తుంటారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమంతో భక్తులను సంతృప్తి పరిచేందుకు కోట్ల రఘుకు ఆలోచన రావడంతో ఆలయ నిర్వహకులు విజయరామయ్యతో చర్చించి ప్రతి గురువారం అయ్యే నిచ్చన్నదానా ఖర్చులకు తాను భరించేందుకు సిద్ధంగా ఉన్నాను అంటూ కోట్ల రఘు సాయి గురు విజయ రామయ్యకు చెప్పడంతో ఆయన సమ్మతించారు. ఇప్పటికే గురు పౌర్ణమి పర్వదినాన కోట్ల రఘు వేలాదిమందిగా తరలివచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమ నిమిత్తం 70000 విలువచేసే నిత్యవసర వస్తువులను అందించగా తాజాగా నెల నెల అన్నదాన కార్యక్రమాలకు ఎంత ఖర్చు అయినా భరించేందుకు సిద్ధంగా ఉన్నానంటూ కోట్ల రఘు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## తోటపల్లిలో వానప్రస్తాశ్రమంను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్





**గరుగుబిల్లి, ఆగస్టు 7, మేజర్ న్యూస్::** ఉత్తరాంధ్రలో చిన తిరుపతి గా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం గురించి తాను జిల్లాకు కలెక్ట ర్ గా రాక ముందే తెలుసుకోవడం జరిగిందని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ అన్నారు.మండల పరిధిలోని తోటపల్లి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన వాన ప్రస్థాశ్రమం మరియు అన్నప్రసాద సత్రంలను వేద మంత్రోచ్చారణ మధ్య ప్రారంభిం చారు.అనంతరం తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ ప్రధాన కార్య దర్శి డాక్టర్ డొల్లు పారినాయుడు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ మాట్లా డుతూ తోటపల్లిలో వేంచేసి యున్న శ్రీవెంకటేశ్వర స్వామి వారి ప్రాభవం ఎంతో విశిష్ఠతతో కూడుకున్నదని, 50 ఏళ్లుగా భక్తుల ఇలవేల్పుగా పూజలందుకున్న, కోరిన కోర్కెలు తీర్చే కలియుగ ప్రత్యక్ష దైవంగా వెలసిన తోటపల్లి శ్రీవెంకటేశ్వర ఆలయం చిన తిరుపతిగా విలసిల్లం దన్నారు.మహోన్నత చరిత్ర కలిగిన ఈదేవాలయం గత కొంత కాలంగా ఎటువంటి అభివృద్ధి లేకుండా నిరాదరణకు గురై శిథిలావస్థకు చేరిందన్నారు.శ్రీవెంకటేశ్వరస్వామి వారి మహిమలు చాలా గొప్పవని, అయితే తాను జిల్లాకు రాగానే శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకు న్నానన్నారు.మొదటసారి దర్శించు కున్నప్పటికి, ప్రస్తుత పరిస్థితికి ఇప్పుడు నాలుగవ సారి దర్శనానికి వచ్చినప్పటి పరిస్థితికి చాలా అభి వృద్ధి కనిపిస్తోందని, కేవలం ఒక సంవత్సర కాలంలో రూపు రేఖలు మారిపోయేలా అభివృద్ధి చేసి చూపించారన్నారు.తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ సభ్యులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, పరిసర గ్రామ ప్రజలు మరియు దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి సహకారంతో చాలా అభివృద్ధి జరిగిందన్నారు.ఇకపై కూడా ఇలానే అందరి సహకారంతో అభివృద్ధి చేయాలని కోరారు. దేవుని సేవకు మరియు పూజాభిషేకాలకు అవసరమైన శ్రేష్టమైన పాలు, నెయ్యి వంటివి నిత్యం అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో టి.టి.డి.ఎస్. ట్రస్ట్ కోరిక మేరకు గోసంరక్షణ మరియు గోపూజ జరిగేలా గోశాల మంజూరు చేశామని ఈసందర్భంగా గోవు యొక్క విశిష్ఠ అందరం తెలుసుకోవాలన్నారు.అప్పట్లో దేశీయ గోవు తన యజమానికి సుస్తీ చేస్తే ఆసుస్తీని నివారించేందుకు ఏమొక్క ఉపయోగపడుతుందో దానిని తిని ఆమొక్క యొక్క ఔషద గుణాలు గలిగిన పాలను ఇస్తుందని, ఆపాలను తాగడంతో యజమాని రోగ విముక్తుడు అయ్యేవారని అటువంటి విశిష్టమైన లక్షణాలు గలిగిన దేశీయ మరియు నాటు ఆవులను సంరక్షించడం మనందరి బాధ్యతని తెలిపారు.గోవు ప్రతి భాగంలో ఒక్కో దేవ గుణం ఉందని గోవుని పూజిస్తే దేవుని పూజించిన ఫలితం కలుగుతుందని పేర్కొన్నా రు. తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ చైర్మన్ ద్వారపురెడ్డి ధనుంజయరావు ట్రస్ట్ కార్యక్రమాలు గూర్చి వివరించారు.ఈసందర్భంగా తోటపల్లి ఆలయ పునః నిర్మాణం మరియు రంగులు వేయుటకు సుమారు రూ.40 లక్షలు విరాళం ఇచ్చిన ఖడ్గవలస గ్రామ వాస్తవ్యులు కిమిడి శ్రీరామమూర్తి దంపతుల కు,13.5 లక్షలు విరాళం ఇచ్చిన కుదమ గ్రామ వాస్తవ్యులు కలగట్ల చంద్ర శేఖర్ దంపతులు, గతంలో పద్మావతి అమ్మవారి గుడి నిర్మాణం చేపట్టిన మరియు ప్రస్తుతం వాన ప్రస్థాశ్రమం ప్రారంభ కార్యక్రమానికి అయిన ఖర్చు భరించిన సింగనాపురం గ్రామ వాస్తవ్యులు నగిరెడ్డి సుభద్రమ్మ మరియు గంట కృష్ణంనాయుడు కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వి.వి.సూర్యనారాయణ, గ్రామ పంచాయతీసర్పంచ్ ఆవాల సింహాచలమమ్మ, స్థానిక ఎం.పి. టి. సి. ఎం. సింహాచలం నాయుడు, సంతోషపురం ఎం.పి. టి. సి. ప్రతినిధి వేమల శ్రీనివాసరావు, ట్రస్ట్ సభ్యులు, అన్న ప్రసాద కమిటీ సభ్యులు, ఆలయ నిర్మాణ కమిటీ, ప్రజా ప్రతినిధులు, అధికారులు, అనధికారులు, వివిధ గ్రామాల వాలంటీర్లు, భక్తులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలను ఎగ్గొట్టిన కూటమి ప్రభుత్వాన్ని నిలదీస్తాం: శంభంగి



**బొబ్బిలి, ఆగష్టు 7, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీ లు ఊసే లేదని,దీనిపై నిలదీస్తాం అని మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు తెలిపారు.ఈ మేరకు ఆయన కూటమి ప్రభుత్వం మేనిఫెస్టో ను గుర్తు చేస్తూ రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం బొబ్బిలి పురపాలక సంఘం పరిధిలో గల 19వ వార్డులో బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పట్టణ వైసీపీ నాయకులతో కలిసి చంద్రబాబు గారి మేనిఫెస్టోను గుర్తుకు చేస్తూ ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు గుర్తుకు చేస్తూ చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. చంద్రబాబు నాయుడు మాటలకు మోసపోయామని ప్రజలు శంభంగి వద్ద వాపోయారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణరావు, వార్డు ఇంచార్జ్ అరసాడ కామేశ్వరరావు, మాజీ బుడా చైర్మన్ ఇంటి గోపాలరావు, మాజీ రాష్ట్ర ఫైనాన్షియల్ కార్పొరేషన్ మెంబర్ తూముల భాస్కరరావు,వివిధ వార్డు ఇంచార్జ్ లు,వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ శరత్‌కు రాఖీ కడుతున్న బ్రహ్మకుమారీస్



**బొబ్బిలి, ఆగష్టు 7, మేజర్ న్యూస్:** బ్రహ్మ కుమారీస్ చైర్ పర్సన్ రాంబార్కి శరత్ బాబుని వారి యొక్క ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిసి రక్షాబంధన్ పండుగ శుభ సందర్భంగా ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేస్తూ రాఖీని కట్టారు.అనంతరం ఈ నెల 9 వ తేదీన జరుగబోయే రక్షాబంధన్ వేడుకలకు హాజరు కావాలని బ్రహ్మ కుమారి గౌరవ చైర్ పర్సన్ వారిని ఆహ్వానించారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు వెంపడం విద్యార్థుల ఎంపిక



**పూసపాటిరేగ, ఆగ˘స్టు 7, మేజర్ న్యూస్:** మండలంలోని వెంపడం జడ్పి ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యా ర్థులు రాష్ట్రస్థాయి అథ్లె టిక్స్ పోటీలకు అర్హత సాధించినట్లు ప్రధాన ఉపాధ్యాయుడు బి లచ్చన్న, వ్యాయామ ఉపాధ్యాయుడు గణేష్ కుమార్ తెలిపారు. ఈనెల 3వ తేదీన విజయనగరం విజ్జి స్టేడియంలో అథ్లెటిక్స్ పోటీలో నిర్వహించగా ఆ పోటీలలో కళ్యాణి,, వెంకటలక్ష్మి, శ్రీను లాంగ్ జంప్ హై జంప్ పోటీలలో విజేతలుగా నిలిచారు. మీరు ఈ నెల 9 10 తేదీలలో బాపట్ల జిల్లా చీరాలలో జరుగనున్న అథ్లెటిక్స్ పోటీలలో తలపడి విజయం సాధిస్తారన్న ఆశాభావాన్ని ప్రధాన ఉపాధ్యాయుడు తో పాటు ఉపాధ్యాయ సిబ్బంది గ్రామస్తులు ఆకాంక్షించారు.

## బాడంగి గ్రంథాలయంలో విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి



**బాడంగి, ఆగస్టు 7, మేజర్ న్యూస్:** విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ 184వ వర్ధంతి సందర్భంగా గురువారం బాడంగి గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి ఆర్. దుర్గాప్రసాద్ మహాకవి ఠాగూర్ చిత్రపటానికి పుష్పమాలలు అర్పించి, జ్యోతి ప్రజ్వలనం ఘనంగా నివాళులు అర్పించారుఈ కార్యక్రమంలో పాఠకులు, యువత, విద్యార్థులు, విద్యార్థినీలు పాల్గొని ఠాగూర్ జీవిత విశేషాలు, కవితా ప్రస్థానం, భారత జాతీయ గీత రచనలో ఆయన పాత్రపై చర్చించారు. దేశసేవలో ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ వారంతా కూడా హృదయపూర్వకంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి మాట్లాడుతూ %-% "ఠాగూర్ కేవలం కవి మాత్రమే కాదు, గొప్ప తత్వవేత్త, శిక్షణావేత్త, సంగీత స్రష్ట కూడా. ఆయన భావజాలం ఈనాటి యువతకు స్ఫూర్తిదాయకం" అని పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు కృషి చేయాలి: డీఎస్పీ భావ్యారెడ్డి



**బొబ్బిలి, ఆగస్టు 7, మేజర్ న్యూస్:** రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బొబ్బిలి డిఎస్పీ భావ్యా రెడ్డి తెలిపారు.ఈ మేరకు బొబ్బిలి కళాభారతి ఆడిటోరియంలో గురువారం రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పట్టణ సిఐ కె సతీష్ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో ముఖ్య అతిథిగా బొబ్బిలి డిఎస్పీ భావ్యా రెడ్డి మాట్లాడుతూ ఆటో డ్రైవర్స్ కు ఆటో లు నడుపు నపుడు తీసుకోవలిసిన జాగ్రత్త లు గురించి ఆటోలు నడుపు వారందరు లైసెన్స్ కలిగి ఉండాలని, ఆటో కు సంబందించిన రికార్డ్ కలిగి ఉండాలని, పరిమితికి మించి ప్రయాణికులు ను ఎక్కించ రాదని, అతి వేగముగా వాహనములను నడపరాద ని, రోడ్ కండిషన్ తెలుసు కోవడము, రోడ్ గుర్తులు పాటించడం మొదలగు అంశము ల గురించి ఈ సదస్సు లో వివరించారు. ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ ఎస్ఐ లు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## జె కె పాడు లో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహ



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 7 (మేజర్ న్యూస్).** పాలకొండ డిఎస్పి ఎం. రాంబాబు ఆధ్వర్యంలో గురువారం రాత్రి ఎల్విన్ పేట పంచాయతీ జేకెపాడు గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి రాంబాబు మాట్లాడుతూ... గ్రామస్తులతో రోడ్డు భద్రత,బాల్య వివాహాలు,మహిళలపై నేరాలు,చెడు వ్యసనాల వల్ల కలిగే అనర్థాలు వంటి అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. రోడ్లపై ద్విచక్ర వాహనాలతో వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. అలాగే మైనర్లకు ఎటువంటి ద్విచక్ర వాహనాలను తల్లిదండ్రులు ఇవ్వద్దని ప్రమాదాలు కోరి తెచ్చుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్విన్ పేట సి.ఐ బి.హరి, ఎల్విన్పేట ఎస్సై శివప్ర సాద్ మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.

## పిఏసియస్ చైర్మన్ ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్యే కిమిడి.!

### రైతు సేవలో ఉండాలని పాలకవర్గానికి సూచన.!



**మెరకముడిదాం, ఆగస్టు 7, మేజర్ న్యూస్:** మండలంలోని నూతనంగా ఎన్నుకోబడిన సోమలింగాపురం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ మరియు సభ్యుల ప్రమాణ స్వీకారకార్యక్రమానికి చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి.కళా వెంకటరావు గురువారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాలక వర్గం రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా సిరువూరు. వెంకటపతి రాజు డైరెక్టర్లుగా, రాడ సూర్య నారాయణ, అరసాడ సత్యం తో సొసైటీ సీఈఓ రాపాక. వెంకట నాయుడు కొత్త బాడీ తో ప్రమాణ స్వీకరణ చేయించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డైరక్టర్ గద్దే. బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## బాల్యం బంగారుమయం కావాలి

### నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి



**భోగాపురం, ఆగస్టు 7, మేజర్ న్యూస్:** బాల్య దశ బంగారు మయం కావాలంటే తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని కూటమి ఎమ్మెల్యే లోకం నాగ మాధవి తెలియజేశారు. గురువారం భోగాపురం మహిళ స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో తల్లిపాల వారోత్సవాలు వేడుకగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరగాలంటే తల్లిపాలు ఎంతో అవసరమని, గర్భిణీగా ఉన్న ప్రతి ఒక్క తల్లిలో కూడా దీనిపై అవగాహన పెంపొందించడం ఎంతో మంచిదన్నారు. వారసత్వపు ఆస్తి ఎలాంటిదో పుట్టిన బిడ్డకు మంచి ఆరోగ్యం ఇవ్వడం ఆస్తి కన్నా వెయ్యి రెట్లు ఎక్కువ అని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిడిపిఓ సుజాత, జనసేన మండల పార్టీ అధ్యక్షులు వందనాల రమణ, సి.హెచ్.సి అభివృద్ధి కమిటీ సభ్యుడు బొల్లు త్రినాధ్, సీనియర్ నాయకులు పల్ల రాంబాబు, మట్ట అయ్యప్ప రెడ్డి, పడాల శ్రీనివాసరావు, జగదీష్, మాత నవీన్, వరుపుల సుధాకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ సిబ్బంది లక్ష్యాలను అధిగమించాలి



**గరుగుబిల్లి, ఆగస్టు 7, మేజర్ న్యూస్:** ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నిర్దేశించిన లక్ష్యాలను అధిగమిం చాలని పార్వతీపురం మన్యం జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రబంధకులు ఎం శ్రావణ్ కుమార్ నాయుడు వెల్లడిం చారు.మండల పరిధిలోని తోటపల్లి జట్టు ట్రస్ట్ కార్యాలయంలో గురువారం ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో జరిగిన సమావేశంలో ఈనెల చేపట్టవలసిన పనులకు సంబంధించి జిల్లా ప్రకృతి వ్యవ సాయ ప్రబంధకులు ఎం శ్రావణ్ కుమార్ నాయుడు సిబ్బందికి దిశ నిర్దేశం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండి పంటకు తగిన సలహాలు సూచన్లు ఇవ్వాలని మరియు సమాచార హక్కులు చట్టం గూర్చి అవగాహన కల్పించారు. దీని ముఖ్య అవశ్యకత ప్రయోజనాలు ప్రాముఖ్యత పై సమగ్రమైన అవగా హన కల్పించారు. సమాచార హక్కులు చట్టం 2005 లో ప్రజలకు ప్రభుత్వ శాఖల నుండి సమాచారం పొందే హక్కును కల్పించిందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు సమాచార హక్కుల చట్టం ద్వారా నేరుగా వారి సమస్యలను పరిష్కరించుకుని ప్రభుత్వ పథకాలను వినియోగం వంటి అంశాలపై ప్రశ్నించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం ఎన్ ఎఫ్ ఏ గొల్లు అన్నపూర్ణ, మరడాన అప్పలనాయు డు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు నిర్వహణపై కమిషనర్ రామలక్ష్మి అసంతృప్తి



**బొబ్బిలి, ఆగస్టు 7, మేజర్ న్యూస్:** పట్టణం లో నిర్వస్తున్న పారిశుద్ధ్య పనులు పై మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి అసంతృప్తి వ్యక్తం చేశారు.ఇలా అయితే సంబంధించిన అధికారులు, సిబ్బంది పై చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు.ఈ మేరకు కమిషనర్ శ్రీమతి ఎల్. రామలక్ష్మి క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్, పర్యావరణ ఇంజనీర్ మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో సంఘ వీధి, బ్యాంక్ కాలనీ, ఆకుల రెల్లి వీధి మరియు టి.బి.ఆర్. థియేటర్ రోడ్డులో పర్యటించారు. అనంతరం సంఘ వీధి మరియు బ్యాంక్ కాలనీ లో పారిశుద్ధ్య పనులను పరిశీలించి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కాలువలలో సిల్టు తొలగించాలని, రోడ్ల పక్కన ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని, ఖాళీ స్థలములలో చెత్తలు వేస్తున్నందున స్థల యజమానులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. టి.బి.ఆర్ థియేటర్ రోడ్డులో కాలువల నీరు రోడ్లపైకి వస్తుండటంతో ఆగ్రహించి వెంటనే క్లియర్ చేయించాలని శానిటరీ ఇన్స్పెక్టర్ వారికి మరియు సెక్రటరీలకు ఆదేశించారు. దోమల నివారణ చర్యలలో భాగంగా కాలువలలో షెడ్యూల్ ప్రకారం జరుగుతున్న ఫాగింగ్ మరియు స్ప్రేయింగ్ పనులను పరిశీలించి ప్రతిరోజు క్రమం తప్పకుండా జరిగేలా చూడాలని శానిటరీ ఇన్స్పెక్టర్ వారికి ఆదేశాలు జారీ చేశారు. తదుపరి గాంధీ బొమ్మ ఏరియాలో ఇంటింటి కుళాయిల యొక్క లీకేజీలను పరిశీలించి వాటిని అరికట్టుటకు చర్యలు తీసుకోవాలని మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లకు ఆదేశించారు. ఇటీవల వార్డులలో నాటిన మొక్కలను పరిశీలించి వాటికి మున్సిపల్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసి సంరక్షించుటకు చర్యలు తీసుకోవాలని మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లకు ఆదేశించారు.

## భాస్కరరావు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బేబీ నాయన



**బాడంగి, ఆగస్టు 7, మేజర్ న్యూస్:** మండలంలోని పిన్నవలస గ్రామంలో గత నెల 30వ తేదీన సింగిరెడ్డి భాస్కరరావు (తండ్రి పేరు సీతన్న) అనారోగ్యం కారణంగా మరణించారు విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బేబీనాయన బుడా చైర్మన్ తెంటు లక్ష్మ నాయుడు లు గురువారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యం చెప్పి సహానుభూతి వ్యక్తం చేశారు. భాస్కరరావు గారి మరణం పట్ల వారు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో వారితో పాటు ఎస్ ఐ జె. తారకేశ్వరరావు, టిడిపి మండల అధ్యక్షులు తెంటు రవిబాబు, వైస్ ఎంపీపీ ఎస్. భాస్కరరావు గ్రామ పెద్ద తెంటు కన్నమనాయుడు తదితరులు పాల్గొన్నారు

# బాబు షురూటీ - మోసం గ్యారంటీ!

## ఆరవ రోజుకు చేరిన రచ్చబండ కార్యక్రమం



**అచ్చుతాపురం, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 'గ్రామ రచ్చబండ' కార్యక్రమం 6వ రోజు హరిపాలెం, ఎం. జగన్నాధపురం, నరేంద్రపురం, మల్లవరం గ్రామాల్లో విజయవంతంగా నిర్వహించబడింది. ప్రజలతో మమేకమవుతూ, గ్రామస్థాయి నాయకులతో కలిసి సమావేశమై, గ్రామ కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలని ధర్మశ్రీ సూచించారు.

చంద్రబాబు పాలనలో జరిగిన మోసాలను ఎత్తిచూపుతూ –

"బాబు షురూటీ – మోసం గ్యారంటీ!" అనే నినాదాన్ని ప్రజల్లోకి ప్రవేశపెట్టారు. ప్రతి ఇంటికీ వెళ్లి టీడీపీ మోసాలను వివరించాలి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎంపీటీసీ రావి నాగలక్ష్మి శోభన్ బాబు మాట్లాడుతూ మా పంచాయతీ వేరు చేయాలని గ్రామాన్ని నరేంద్రపురం పంచాయతీగా తీర్చిదిద్దాలని మా గ్రామస్తులు కోరుకుని నెరవేర్చాలని ఎలమంచిలి నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ సమన్వయకర్త కర్ణ ధర్మశ్రీ కి వివరించారు. మా గ్రామంలో అందరూ వైఎస్ఆర్ పార్టీ చెందిన వాళ్ళని మా గ్రామంలో 90% జగన్ అభిమానులు ఉన్నారని మేమంతా వైయస్సార్ పార్టీకే అండదండగా ఉంటామని గ్రామస్తులు తేల్చ చెప్పేశారు. ఈ కార్యక్రమంలో అచ్చుతాపురం ఎంపీపీ కోన సంధ్య బుజ్జి, జడ్పీటీసీ లాలం రాంబాబు, మండల అధ్యక్షుడు దేశం శెట్టి శంకర్రావు, పార్టీ సీనియర్ నాయకులు మారిశెట్టి సూర్యనారాయణ, ఎంపీటీసీ నాగలక్ష్మి, రావి బాబు, శోభన్ బాబు, పెన్నమరాజు రవీంద్ర రాజు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ముగిసిన తల్లిపాల వారోత్సవాలు



**రావికమతం, ఆగస్టు 7 మేజర్‌న్యూస్:** మండలంలో అంగన్వాడీ కేంద్రాల్లో వారం రోజులపాటు నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలు గురువారంతో ముగిసేయి. ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ వి.మంగతాయారు ఆధ్వర్యంలో అంగన్వాడీలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి స్థానిక నాలుగు రోడ్ల కోడలు వద్ద మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ తల్లిపాలు విశిష్టతపై నిరంతరంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. శిశువు ఎదుగుదల, ఆరోగ్యం, వ్యాధులను తట్టుకునే రోగ నిరోధక శక్తి తల్లిపాలలో పుష్కలంగా లభిస్తాయన్నారు. ప్రతి ఒక్క మాతృమూర్తి ఈ విషయాన్ని గుర్తించి శిశు వులకు తన పాలను ఇవ్వాలని తెలిపారు. .

## రాష్ట్రస్థాయి కబాడీ పోటీల పోస్టర్ ఆవిష్కరణ



**మునగపాక, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ జన్మదిన సందర్భంగాదొడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో. ఆగస్టు. 18. 19.20. తేదీలలో రాష్ట్రస్థాయి. స్రీలు మరియు పురుషులు. కబడ్డీ పోటీలు. నాగులపల్లిగ్రామంలోనిర్వహించడం జరుగుతుంది. . రాష్ట్ర రహదారులు అభివృద్ధి సంస్థ చైర్మన్,ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు,ఉత్తరాంధ్ర జనసేన పార్టీవ్యవహారాలఇంచార్జ్.సుందరపు వెంకట సతీష్. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. జన్మదిన సందర్భంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి స్త్రీలు మరియు పురుషుల కబడ్డీ పోటీలను. పోస్టర్లను ఇరువురు చేతుల మీదుగాకార్యాలయంలో ఆవిష్కరించాం. ఈ కార్యక్రమంలో దొడ్డి శ్రీనివాసరావు,ఆడారి ఆనంద్ సన్యాసినాయుడు,మొల్లేటి సత్యనారాయణ, మల్ల రాజేష్ బొడ్డెడఅప్పలనాయుడు,పొలమర శెట్టి నాగుపాల్గొన్నారు

## ఉచిత మెడికల్ క్యాంపు విజయవంతం



**రావికమతం, ఆగస్టు 7 ,మేజర్‌న్యూస్:** మండలంలో గుడివాడ పంచాయతీ వంట్లవానిపాలెంలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. పొట్టిదొరపాలేనికి చెందిన వి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శిబిరాన్ని సూపర్ సర్పంచ్ గుమ్మాల శంకర్ ప్రారంభించారు. విశాఖపట్నం చెందిన ఎన్ఆర్ఐ ఆసుపత్రి వైద్య బృందం ఈ శిబిరానికి తరలివచ్చిన 150 మంది రోగులకు వైద్య పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు కూడా అందజేశారు ముఖ్యంగా గుండె సంబంధిత వ్యాధి గ్రస్తులను గుర్తించి తగిన వైద్య సహాయం అందజేశారు.

## నాలుగు పశు వైద్యశాలలు ఆకస్మిక తనిఖీ



**దేవరాపల్లి, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** పశుసంవర్ధక శాఖ కె. కోటపాడు సహాయ సంచాలకులు డాక్టర్ ఈ .దినేష్ కుమార్ మండలంలోని కొత్తపెంట, వేచలం, మామిడిపల్లి, దేవరాపల్లి పశువైద్యశాలల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆయా కార్యాలయాల్లోని రికార్డులు, మందులను పరిశీలించారు. ప్రభుత్వం పశుపోషణం, సమగ్ర ఆర్థిక అభివృద్ధికి నిర్వహిస్తున్నటువంటి బ్లాంకెట్ సర్వే ను పరిశీలించారు. లింగ నిర్ధారిత వీర్యం లభ్యత వాటి ప్రయోజనాల గురించి రైతులకు సరైన అవగాహన కల్పించాలని ఉద్యోగులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పశు వైద్యాధికారిణి జి. గాయత్రీ దేవితో పాటు పలు గ్రామాల పశు వైద్యాధికారులు పాల్గొన్నారు.

## పివిటిజీ ప్రాంతంలో మౌలీక సదుపాయాల కల్పన కష్టం

### ఎండిఓ సీతారామస్వామి



**రావికమతం, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** పిపిటిజి ( దుర్భర గిరిజనుల సమూహం ) ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పన కష్టమని ఎండిఓ ఎన్. సీతారామస్వామి గిరిజనులకు హితావు పలికారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పి 4 సర్వేలో భాగంగా గురువారం ఆయన చీమలపాడు పంచాయతీ ఎత్తయిన కొండపై ఉన్న జీలుగులోవ గ్రామాన్ని సందర్శించారు. ఇక్కడ నివసిస్తున్న ఆరు కుటుంబాల పి పి టి జి లు తో మాట్లాడుతూ . ఈ ప్రాంతానికి ప్రస్తుతం కాలిబాట ఉన్నందున త్రాగునీరు, విద్యుత్తు, రహదారి కల్పన కష్టంతో కూడుకున్నదన్నారు. సమీపంలో పాఠశాలలు, రేషన్ డిపో, ప్రభుత్వ వైద్యశాలలు లేనందున విద్యార్థులు మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సౌకర్యాలకు కొండ దిగువున కళ్యాణపు లోవ కు అతి కష్టం మీద 4 కిలోమీటర్లు తరలి వెళ్లాల్సిన విషయం అందరికీ తెలిసిన విషయమే అన్నారు. ఈ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కళ్యాణపు లోవ సమీపంలో ఇళ్ల స్థలంతో పాటు ఇల్లు కూడా నిర్మించి ఇస్తామని గ్రామస్తులందరూ ఏకాభిప్రాయం తెలియజేయాలని కోరారు. అంగీకారం తెలిపితే తదుపరి చర్యలకు జిల్లా కలెక్టర్ కు నివేదిక పంపుతామని వివరించారు. అనంతరం పెద్ద గరువు, తాడిపత్రి గ్రామాలను సందర్శించి ఇక్కడ నివసిస్తున్న గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్రాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఇక్కడ గిరిజనులు తెలిపారు. జలజీవన్ మిషన్లో భాగంగా త్రాగునీటి పథకం మంజూరు అయిందని త్వరలో నిర్మాణ పనులు చేపడతామని చెప్పారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గృహప్రవేశానికి హాజరైనా

# పంచకర్ల రమేష్ బాబు



**సబ్బవరం, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం సబ్బవరం గ్రామంలో గల గొర్లి కుమారస్వామి నూతనంగా నిర్మించిన ఇంటికి గృహప్రవేశం ఘనంగా జరిపారు. ఈ గృహప్రవేశానికి పెందుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు హాజరయ్యారు. జనసేన పార్టీ ముఖ్య నాయకులు బంతి కోళ్ల పద్మ గొర్ల కుమారస్వామి నూతనంగా గృహప్రవేశం చేసుకున్న ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలియ చేశారు. వీరితోపాటు సబ్బవరం మండలం ఉమ్మడి ఎన్ డి ఏ.కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేనేత వస్త్రధారణతో ఆరోగ్యం- కార్మికులకు ప్రోత్సాహం

## ఎమ్మెల్యే గొండు శంకర్




**శ్రీకాకుళం, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** చేనేత వస్త్రధారణతో ఆరోగ్యం పెంపొందించుకోవచ్చని, అదే సమయంలో చేనేత కార్మికులకు అండగా ఉంటూ ప్రోత్సహించ వచ్చని శాసనసభ్యులు గొండు శంకర్రావు సూచించారు. గురువారం 11వ జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని బాపూజీ కళామందిర్ లో ఏర్పాటుచేసిన వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ, చేనేత వస్త్రధారణతో మానసిక ప్రశాంతత, ఆరోగ్యం లభిస్తాయని, అదేవిధంగా చేనేత వస్త్రాలు కొనుగోలుతో చేనేత కార్మికులు అభివృద్ధి చెందే అవకాశం ఉందని వివరించారు. బ్రిటీష్ టైం లో విదేశీ వస్త్ర బహిష్కరణ నినాదంతో బాపూజీ, తర్వాత రాష్ట్రంలో ప్రగడ కోటయ్య అనేక ఉద్యమాలు చేసి చేనేతల ప్రోత్సహించారని గుర్తు చేశారు. అనగారిపోతున్న చేనేత రంగాన్ని ఆదుకోవాలని ఉద్దేశంతో కూడు, గూడు, గుడ్డ నినాదంతో స్వర్గీయ ఎన్. టి. రామారావు చేనేత కార్మికులను ఆదుకున్నారనితెలిపారు. అదే బాటలో ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతన్న భరోసాను 24 వేల నుండి 25 వేలకు పెంచడం, నేత మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్తు కల్పించడానికి నిన్ననే క్యాబినెట్ ఆమోదించిందని తెలిపారు. అదేవిధంగా జీఎస్టిపై ఐదు శాతం రాయితీ, చేనేత ఇన్సూరెన్స్ లాంటి పథకాలను అమలు చేయటానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రానున్న రోజులలో అవసరమైన కెమికల్స్ రంగులు చేనేత శాఖ ద్వారా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కామర్స్ అభివృద్ధి చేసి చేనేత వస్త్రాలు ఇ కామర్స్ ద్వారా అమ్మేందుకు, కొత్త కొత్త డిజైన్లపై నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా శిక్షణలు అందించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో అనేక సొసైటీలు ఉన్నప్పటికీ పలు సొసైటీలు నష్టాల్లో ఉన్నాయని వాటిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. చేనేత సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ రమేష్ కృష్ణ మాట్లాడుతూ 500 మంది చేనేత కార్మికులతో ఉత్పత్తి సంఘం ఏర్పాటు చేశామని తద్వారా ఐదారు వందల వచ్చే ఆదాయం 1200 కు పెరిగిందని తెలిపారు. నాబార్డ్ తరపున అవసరమైన శిక్షణలో అందిస్తామన్నారు. ఆర్డీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సన్యాసిరావు మాట్లాడుతూ స్థానిక మార్కెట్లు క్యాప్చర్ చేయడం ద్వారా చేనేత వస్త్రాలను అధికంగా అమ్మటానికి ఆస్కారం ఉంటుందన్నారు. ప్రతి పంట నుండి వస్త్ర తయారీ వరకు ఉన్న అన్ని రంగాలలో చేనేత కార్మికులు కష్టపడుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు చేనేత ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. ముందుగా పురపాలక సంఘం కార్యాలయం నుండి బాపూజీ కళామందిర్ వరకు హ్యాండ్లూమ్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో హ్యాండ్లూమ్స్ ఏడి టీ జనార్దన్ రావు, రెడ్ క్రాస్ సెక్రటరీ జగన్మోహన్ రావు, ఇంటాక్ ప్రతినిధి జగన్నాథరావు నాయుడు, వివిధ చేనేత సొసైటీల అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, కృష్ణారావు, కే ప్రసాద్, కె. రవి, ఎం గణపతి రావు, కె. కృష్ణారావు, కే కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల పంపిణీలో అవకతవకలు లేవు

## తహసీల్దార్ బాలకృష్ణ వెల్లడి

## రాజకీయ లబ్ధి కోసమే తప్పుడు ఆరోపణలు





**కొత్తూరు, ఆగస్టు7, మేజర్‌న్యూస్:** మండలంలో ఎరువులు పంపిణీ లో అవకతవకలు లేవని తహసీల్దార్ కొప్పర బాలకృష్ణ అన్నారు.పాతపట్నం నియోజక వర్గం కురిగాం లో ఎరువులు పంపిణీ లో అక్రమాలు చోటు చేసుకొన్నాయని వచ్చిన ఆరోపణలు పై అధికారుల బృందం కురిగాం గ్రామంలో దర్యాప్తు నిర్వహించారు. ఈ బృందంలో తహసీల్దార్ బాలకృష్ణ, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరక్టర్ ఆర్ రాజగోపాల్, ఏ ఓ స్వర్ణలత పాల్గొన్నారు. రైతు భరోసా కేంద్రంలో ఎరువులు పంపిణీ లో ఎటువంటి అక్రమాలు జరగలేదని దర్యాప్తు లో వెల్లడైనట్లు తహసీల్దార్ బాలకృష్ణ ఒక ప్రకటన లో వెల్లడించారు.దర్యాప్తు లో ఒక రైతుకు వన్ బి కి ఒక యూరియా బస్తా, ఒక డి ఏ పి బస్తా ఇచ్చినట్లు దర్యాప్తులో తేలిందని తహసీల్దార్ ఆ ప్రకటన లో పేర్కొన్నారు. గ్రామంలో కొంత మంది రాజకీయ లబ్ది కోసం , ప్రజలకు ఎంతో మేలు చేస్తున్న కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావడానికి చేసిన పనిల ఉందని, యూరియా పంపిణీలో ఎటువంటి అక్రమాలు జరగ లేదని దర్యాప్తు నిర్వహించిన అధికారుల బృందం నిర్ధారించిందని వెల్లడించారు.

## ఫిషింగ్ హార్బర్ వద్ద గ్యాస్ ప్రమాదంపై

# కె కె రాజు దిగ్బ్రాంతి...



**అక్కయ్యపాలెం, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్‌లో చోటు చేసుకున్న గ్యాస్ సిలిండర్ పేలుడు ప్రమాదం చాలా బాధాకరం మని, ఈ ప్రమాదంలో ముగ్గురు బాధితులు ప్రాణాలు కోల్పోవడం హృదయ విదారకమని, వారి మరణం తీవ్రంగా కలచివేసిందని విశాఖ జిల్లా వై ఎస్ ఆర్ పార్టీ అధ్యక్షులు కె కె రాజు తన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాని, ప్రమాదంలో గాయపడినవారికి తగిన మెరుగైన వైద్యం అందించేందుకు విధంగా ప్రభుత్వం చేయాలని, అలాగే, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉండి తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# జిల్లా పోలీసు శిక్షణా కేంద్రాన్ని పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలి

## జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డి



**శ్రీకాకుళం, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** ఇటీవల ఎంపికైన స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ల(ఎస్.సి.టి.పి.సి)కు త్వరలో శిక్షణ ప్రారంభం కానున్న నేపథ్యంలో శ్రీకాకుళం గ్రామీణ మండలం, తండేవలసలో ఉన్న జిల్లా పోలీసు శిక్షణా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి సందర్శించి, శిక్షణకు కావలసిన పూర్తి స్థాయి ఏర్పాట్లును పరిశీలించారు. జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో ట్రైన్ పోలీస్ కానిస్టేబుల్ రానున్న రోజుల్లో శిక్షణ పొందేందుకు శిక్షణ కేంద్రంలో మైదానం,మౌలిక వసతులు పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలనీ జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు. శిక్షణా కేంద్రంలో మైదానాన్ని, తరగతి గదులు,బ్యారెక్స్, మంచి నీటి సరఫరా,మెస్, భోజనం,స్నానపు గదులు, విద్యుత్,ఇతర మౌలిక వసతులు ను జిల్లా క్షుణ్ణంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శిక్షణ నిమిత్తము అవసరమగు వస్తు సామగ్రి, మౌలిక సదుపాయాలు వివరాలను అదేవిధంగా ఎటువంటి మరమ్మతులు ఉన్న యెడల తక్షణమే ప్రతిపాదనలు నివేదిక రూపంలో పంపించాలని సంబంధిత అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు.సిబ్బంది వివరాలు పై ఆరా తీసి శిక్షణ కేంద్రంలో తరగతి గదులను, భోజనం గదులను,బ్యారక్ లను,స్నానపు గదులను పరిశీలించి అదనంగా చేయవలసిన ఏర్పాట్లు గురించి అదనపు ఎస్పితో కలిసి జిల్లా ఎస్పీ అధికారులకు పలు సూచనలు చేశారు.శిక్షణ కేంద్రంలో పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించి, శిక్షణార్ధులకు శారీరక శిక్షణ, పరేడ్ ప్రాక్టీస్,ఇతర శిక్షణ కార్యక్రమాలకు ఉపయోగపడే మైదానాలను పరిశీలించారు. క్లాస్ రూమ్స్, రన్నింగ్ ట్రాక్, పరేడ్ గ్రౌండ్స్ ను పరిశీలించి పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ వెంట ఆదనపు ఎస్పీ పి.శ్రీనివాసరావు,సీఐలు ఇమ్మన్యుల్ రాజు, పైడిపు నాయుడు, అవతారం, ఆర్ఐలు నర్సింగా రావు, శంకర్ ప్రసాద్,ఎస్సై రవి కుమార్,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వెంకయ్య చెరువు కాలువ పనులు ప్రారంభం



**దేవరాపల్లి, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** మండలంలోని కె.ఎం పాలెం రెవెన్యూ పరిధిలోని వెంకయ్య చెరువు కాలువ ఆధునీకరణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో రైవాడ ప్రాజెక్ట్ ఛైర్మన్ పోతల పాత్రు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలువల అభివృద్ధి కూటమి ప్రభుత్వానికే సాధ్యమైందన్నారు. ప్రభుత్వ ప్రణాళికల ద్వారా రైతులకెంతో లాభం జరుగుతుందన్నారు. రైతుల భద్రత, సాగునీటి సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ, మాజీ సర్పంచ్ గంధం జగ్గారావు, నీటి సంఘం అధ్యక్షులు గండిపడాల గోవింద, డైరెక్టర్ పెద్దాడ నర్సిబాబు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సి ఎస్ ఆర్ నిధులతో రెగ్యులేటర్ ప్రారంభోత్సవం



**మునగపాక ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** మండలంలో కుమారపురం గ్రామం లో నీటీ వనరుల పునరుద్ధరణ పథకం (ఏషియన్ పెయింట్స్ సి ఎస్ ఆర్ సౌజన్యంతో).రొలుగెడ్డ /అనకాపల్లి ఆవా హెడ్ రెగ్యులేటర్ పునరుద్ధరణ పథక ప్రారంభోత్సవం గురువారంఎమ్మెల్యేసుందరపు విజయ్ కుమార్ చేశారు,ఏషియన్ పెయింట్స్ లిమిటెడ్అంబుజా ఫౌండేషన, వారు 15:30 లక్షలు తో ఈ పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలోఏషియన్ పెయింట్స్ సిబ్బంది అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాళ్ల చంద్రమోహన్, కర్రీపెద్ద అబ్బాయి అల్లవరపు రమణబాబు, పల్లి నర్సింగరావు, కర్రి ఉస్తేలు నాయుడు ,గ్రామ ప్రజలు యువకులు జనసేన టిడిపి బిజెపి నాయకులు తదిరులు పాల్గొన్నారు..

## గంజాయితో ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



**దేవరాపల్లి, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులు దేవరాపల్లి పోలీసులకు పట్టు పడ్డారు. ముందస్తు సమాచారం మేరకు శ్రీరాంపురం జంక్షన్ వద్ద ఎస్ఐ వి. సత్యనారాయణ నేతృత్వంలో వాహన తనిఖీలు నిర్వహించారు. తనిఖీలు సమయంలో ఒక మోటర్ సైకిల్ పై ఇద్దరు వ్యక్తులు మధ్యలో బ్యాగ్ తో వస్తుండగా పోలీసులు కనిపించగానే వెనక్కి తిరిగి పారిపోవడానికి ప్రయత్నించారు. వారు అనుమానస్పదంగా కనిపించడంతో వెంటనే స్పందించిన పోలీసులు సిబ్బంది అడ్డగించి పట్టుకున్నారు. వీరి నుంచి మూడు కేజీల గంజాయి ఒక మోటార్ బైక్, రెండు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని అక్రమంగా తరలిస్తున్న చుక్క కార్తీక్ (23), చిట్టి బోయిన ఎర్ని బాబు (21)లను అరెస్ట్ చేసి గురువారం చోడవరం కోర్టుకు హాజరుపరిచినట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

## పేకాట ఆడుతున్న 9 మంది అరెస్ట్



**రావికమతం, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని అరెస్టు చేశామని కొత్తకోట ఎస్ఐ ఎం. శ్రీనివాస్ గురువారం తెలిపారు. చీమలపాడు పంచాయతీ సికాయ పాడు గ్రామ పొలిమేరలో జీడి తోటలో పేకాడుతున్నారన్న సమాచారం మేరకు తమ సిబ్బందితో గాలింపు చర్యలు చేపట్టామన్నారు. ఈ సందర్భంగా తొమ్మిది మంది జూదగాళ్ళు పేకాడుతూ పట్టుపట్టారని చెప్పారు. వీరిని అదుపులోకి తీసుకొని 37వేల 330 రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు.

## సిపిఐ పార్టీ అల్లూరి జిల్లా మహాసభను జయప్రదం చేయండి



**చింతపల్లి, ఆగస్టు 7 ,మేజర్‌న్యూస్:** ఈనెల 16, 17 తేదీలలో రంపచోడవరంలో జరగ బోయే భారత కమ్యూని స్టు పార్టీ (సిపిఐ) జిల్లా మహా సభ ను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యు డు సుంకరి విష్ణుమూర్తి అన్నారు. జిల్లా మహాసభను జయప్రదం చేయాలనే సంకల్పంతో ఆ పార్టీ చింతపల్లి మండల కార్యదర్శి పేట్ల పోతు రాజు ఆధ్వర్యంలో గురువారం చింతపల్లిలో సమావేశమైన ఆ పార్టీ కీలక నేతల ఆధ్వర్యంలో మహాసభ పోస్టర్ ను పార్టీ నాయకులతో కలిసి ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్యంలో సిపిఐ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు మహాసభలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 16, 17 తేదీలలో రంపచోడవరంలో నిర్వహించ తలపెట్టిన జిల్లా మహాసభలకు సంబంధించిన పోస్టర్ ను విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ మహాసభ కు అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ ఎర్రబొమ్మల పంచాయతీ ఎంపీటీసీ సభ్యుడు ఎస్ సత్తిబాబు, జిల్లా సమితి సభ్యులు షేక్ రెహమాన్ (బుజ్జి), సీనియర్ నాయకుడు గెమ్మెలి కుజ్జన్న, పి చిన్నారావు, జీకే వీధి మండల కార్యదర్శి కిల్లో భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాల్లో మోటార్ రాగి వైరు చోరీలకు పాల్పడ్డ ముగ్గురు వ్యక్తులు అరెస్ట్




**కశింకోట, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** కశింకోట,ఏఎస్ పేట గ్రామాల్లో గత నెల 31 వ తేదీ, ఈనెల రెండో తేదీలలో గ్రామాల శివారు ప్రాంతాలలో గల పంట పొలాలకు నీరు పెట్టే మోటారు రాగి వైర్లను దొంగలించిన కేసుల్లో 24 గంటల్లో ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు కశింకోట సీఐ అల్లు స్వామినాయుడు గురువారం తెలిపారు.రైతుల పంట పొలాలకు ఉపయోగించి మోటారు రాగి వైర్లను నిందితులు దొంగలించడంతో ఇటీవల కశింకోట పోలీసులకు రైతులు ఫిర్యాదు చేశారు.సి.ఐ స్వామి నాయుడు ఛాలెంజ్గా తీసుకొని కశింకోట ఎస్సైలు లక్ష్మారావు,మనోజ్ కుమార్ హెడ్ కానిస్టేబుల్ సూర్యారావు,కానిస్టేబుల్స్ డి.గోపి,బి.శ్రీనివాస్,బి. మహేష్, వై.లక్ష్మణ్,ఎం.శ్రీను,ఎం.అప్పలరాజు లను బృందాలుగా ఏర్పరిచి దొంగలను పట్టుకునేందుకు అప్రమత్తం చేశారు.సి.ఐ స్వామి నాయుడు దిశ నిర్దేశం మేరకు వాహన తనిఖీలు నిర్వహించగా మోటార్ వైర్లు దొంగలించిన ఎలమంచిలిలోని స్క్రాప్ షాప్ లో అమ్ముటకు ప్రయాణించగా కశింకోట రైల్వే గేట్ వద్ద నిందితులు పట్టుకొని అరెస్ట్ చేస్తామని. సిఐ స్వామి నాయుడు తెలిపారు. నిందితులు విద్యుత్ వైర్లను దొంగతనాలు చేసి కత్తిరించి కాల్చి కాపర్ ను వేరుచేసి స్క్రాప్ షాపులకు అమ్మి వచ్చిన డబ్బుతో వ్యక్తిగత అవసరాలకు,విలాసాలకు వినియోగించారని విచారణలో తేలిందని చెప్పారు.అనకాపల్లి గ్రామం సుబ్రహ్మణ్యం కాలనీకి చెందిన నక్క లచ్చి, నక్క డానియల్ గంట భీమరాజు నిందతులని చెప్పారు. రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 24 గంటల్లో చోరీలకు పాల్పడ్డ నిందితులను పట్టుకోవడంలో ఎస్సైలు లక్ష్మణరావు,మనోజ్ కుమార్,పోలీసు సిబ్బంది ప్రతిభ చూపారని తెలిపారు.

## సబ్బవరం నుండి పెనగాడి రోడ్ పర్యాటించిన పంచకర్ల రమేష్






**సబ్బవరం, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం, రాంపురం గ్రామం జంక్షన్ వద్ద అండర్ పాస్ సబ్ వే నిర్మాణానికి సంబంధిత నేషనల్ హైవే అధికారులతో పర్యటించి ఈ యొక్క నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని సాధ్యమైనంత త్వరగా ప్రతిపాదనను అమలు చేయడానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని అధికారులను ఆదేశించడం జరిగినది తదుపరి అనకాపల్లి హైవే నుండి ఆనందపురం వెళ్ళు మార్గంలో పెందుర్తి వచ్చేటప్పుడు రోడ్డు సదుపాయం లేకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని ఈ యొక్క విషయమును కూడా అధికారులు గ్రహించి సర్వీస్ రోడ్ సదుపాయం కల్పించవలసిందిగా అధికారులకు సూచించడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో నేషనల్ హైవే - 16 స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జ్ఞాన వేణి , ఎన్ హెచ్ 16 ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రభాత్ రంజన్ , ఎన్ హెచ్ 130 సైట్ ఇంజనీర్ పవన్ కుమార్ , ఎన్ హెచ్ 16 విశాఖపట్నం సైట్ ఇంజనీర్ రిచ్యార్డ్ , సబ్బవరం మండలం తహసీల్దార్ చిన్ని కృష్ణ, మరియు నేషనల్ హైవే సిబ్బంది సబ్బవరం పెనగాడి మరియు రాంపురం ఎన్డీఏ మహాకూటమి నాయకులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# సెప్టెంబర్ 13వ తేదీన జాతీయ లోక్ అదాలత్




**శ్రీకాకుళం, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా జునైద్ అహ్మద్ మౌలానా, చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వారి సూచనల మేరకు 3వ అదనపు జిల్లా జడ్జి సి హెచ్ వివేక్ ఆనంద్ శ్రీనివాస్, 4వ అదనపు జిల్లా జడ్జి ఎస్ ఎం ఫణి కుమార్, కె హరిబాబు కార్యదర్శి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారు స్థానిక జిల్లా బార్ అసోసియేషన్ నందు న్యాయవాదులతో రాబోయే లో కథలకు ఉద్దేశించి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గత జాతీయ లోక్ అదాలత్ మాదిరిగానే రాబోయే లోక్ అదాలత్ నందు రాజీ పడదగ్గ క్రిమినల్ మరియు సివిల్ కేసులు మరియు ప్రీ లిటిగేషన్ వంటి కేసులను వచ్చే లోక్ అదాలత్ ద్వారా సద్వినియోగం చేసుకొని వారి యొక్క కేసులను రాజీ చేసుకోవడానికి సులువైన మార్గమని తెలిపారు. దీనిలో భాగంగా జిల్లా అసోసియేషన్ నందు గల న్యాయవాదులు ముందుండి నడపాలని సూచనలు ఇచ్చారు. న్యాయవాదులు న్యాయ మూర్తులు కలసి చేస్తేనే కక్షీదారులకు మేలు జరుగుతుందని తెలిపారు. న్యాయవాదులు మరికొంత చొరవ తీసుకుని కక్షిదారులతో మాట్లాడి వారి కేసులను రాజీ చేయడంలో ముందుండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రెసిడెంట్ టి శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి పిట్ట దామోదర్ రావు, రాష్ట్ర బార్ అసోసియేషన్ మెంబర్ జి వాసుదేవరావు మరియు తదితర సీనియర్ న్యాయవాదులు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## మురుగు కాలువలు శుభ్రంపై పంచాయతీ నిర్లక్ష్యం

### దుర్గంధంతో విద్యార్థులు, చిన్న పిల్లలు ఇబ్బందులు



**కొత్తూరు, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం నివగాం పంచాయితీ కుమ్మరి వీధిలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎదురుగా నున్న మురుగు కాలువలు శుభ్రం చేయాలని గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి కి పిర్యాదు చేశారు. కాలువలలో బురద కూరుకు పోవడం తో పాఠశాల ఎదురుగా వాటర్ ట్యాంక్ , వర్షం నీరు వెళ్లే మార్గం లేక రోడ్డు పై నిలువ ఉండి పోవడం తో దుర్గంధం వెదజల్లు తోందని గ్రామస్తులు పేర్కొన్నారు. మురుగు కంపు తో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు. దీనికి తోడు అంగన్వాడీ పిల్లలు దుర్గంధం బాటన పడుతున్నారని అన్నారు. మురుగు కాలువల్లోని బురద తొలగించి కాలువలు శుభ్రం చేసేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసిన అధికారులు పట్టించు కోవడం లేదన్నారు.విధ్యార్థులు గ్రామస్తులు జ్వరాల బారిన పడ కుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## తల్లిపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

### -ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ డాక్టర్ చాపర సుధాకర్




**ఆమదాలవలస, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** తల్లిపాలతో వ్యాధి నిరోధక శక్తి పెరిగి తల్లికి బిడ్డకు ప్రయోజనం చేకూరుతుందని చిన్నపిల్లల వైద్యులు, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ డాక్టర్ చాపర సుధాకర్ అన్నారు. ఆమదాలవలస రోటరీ క్లబ్ సభ్యులచే ఆమదాలవలస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా విద్యార్థులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలనే ఇవ్వవలసిన ఆవశ్యకత ఉందని, తల్లిపాలలో కలుషితం అనేది ఉండదని ఈ విషయమే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళా తల్లులకు విద్యార్థులు అవగాహన ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా తల్లిపాలు బిడ్డకు అందించడంలో ఉన్న సౌలభ్యం, తల్లి బిడ్డకు పాలు ఇవ్వనిచో కలుగు అనర్థాలు వంటి వాటిపై అవగాహన ఏర్పరిచారు. ముఖ్యంగా నేటి సమాజంలో పిల్లలకు తల్లులు పాలు అందించలేక నానా ఇబ్బందులు పడుతున్నారని వాటిని ఆదిలోనే అరికట్టవలసిన బాధ్యత పెద్దలపై ఉందని సూచించారు. ముఖ్యంగా మహిళలు కౌమారదశ,గర్భిణీ స్త్రీలకు అందించవలసిన పోషకాహార విలువలు ఒక అవగాహన కలిగి ఉండాలని తద్వారా మహిళలకు ఇమ్యూనిటీ పవర్ శక్తి కలుగుతుందని, తద్వారా తల్లిపాలతో పెద్ద సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా ఎదుగుతాడని సూచించారు. ఈ సమావేశంలో రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వి టి చౌదరి ,జెకె వెంకటేశ్వరరావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎన్ స్వామి, రోటరీ క్లబ్ సభ్యులు కే విజయలక్ష్మి , జెకె రవి, ఎస్. శ్రీధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొండములగాం హాస్పిటల్‌కు ఆక్సీజన్ కాన్సన్ ట్రేటర్ వితరణ



**రణస్థలం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** ఎచ్చెర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్‌ఈఆర్ చేతుల మీదుగా రోటరీ క్లబ్ ఆఫ్ సైబరాబాద్ ప్రతినిధి పిసిని వెంకట్ ఆధ్వర్యంలో ఆక్సీజన్ కాన్సన్ ట్రేటర్ పంపిణి తెలుగుదేశం సీనియర్ నాయకులు పిసిని జగన్నాధం నాయుడు కుమారుడు వెంకట సత్యనారాయణ తమ రోటరీ క్లబ్ ఆఫ్ సైబరాబాద్ వారి సౌజన్యంతో గురువారం ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు( ఎన్ ఈ ఆర్ ) చేతుల మీదుగా కొండములగాం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు ఆక్సీజన్ కాన్సన్ ట్రేటర్ ను అందించారు. ఇది అత్యవసర సమయం లో రోగికి ఆక్సీజన్ ను అందించ డానికి ఉపయోగ పడుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో హాస్పిటల్ వైద్య సిబ్బంది, పిసిని హరికృష్ణ, హాస్పిటల్ డైరక్టర్ లు దన్నాన స్వామి నాయుడు, దన్నాన చిరంజీవి,వెలిచేటి కామేశ్వరరావు, మైలపల్లి పోలీస్, ఎంపీటీసీ రాముడు, మతాలు, రవి రామ్ ప్రసాద్, అప్పన్న, ఆదినారాయణ తదితరులు ఉన్నారు.

## ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు



**కొత్తూరు, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం లబ్బ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు అప్తాలామిక్ అధికారి కంటి పరీక్షలు నిర్వహించారు.మెట్టూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ యం రాంబాబు ఆధ్వర్యంలో 165 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా ఆరుగురు విద్యార్థు లకు దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించారు.వీరికి జిల్లా అందత్వ నివారణ సంస్థ ద్వారా కంటి అద్దాలు అందజేస్తామని అన్నారు కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాశీవిశ్వనాధం పర్యవేక్షణ లో నిర్వహించారు.యం యల్ హెచ్ పి మౌనిక , ఆశావర్కర్లు, టీచర్లు పాల్గొన్నారు.

## తర్లి ఆశ్రమ పాఠశాలను సందర్శించిన అధికారులు



**సారవకోట, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** సారవకోట మండలం తొగిరి పంచాయతీ తొగిరి పంచాయతీ తరలి గ్రామం వద్ద ఉన్న గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాల లో గురువారం ఎంఈఓ ఎంవి రమణ పిఓపిఆర్డి ప్రభాకర్ రావు పి హెచ్ సి సార్వకోట వైద్యులు ఎల్ సౌమ్య సాధారణ తనిఖీలలో భాగంగాసందర్శించి ఈ పాఠశాలకు కొన్ని సౌకర్యాలు అవసరం పట్ల రెండు సోప్ పిక్స్ మంజూరు చేశారు ఇక్కడ చుట్టూ పొలాలు ఎత్తు ప్రదేశంలో ఉండడంతో పాఠశాల లోతు ప్రదేశంలో ఉండడంతో వర్షం పడే నీరు డ్రైనేజీ వెంబడి వెళ్లే నీరు కొద్ది రోజులు నిల్వ ఉండిపోవడం జరుగుతుండడంతో మొరుగునీరుగా మారిపోవడం వలన దోమలు బారిన పడాల్సి ఉంది వీటికి శాశ్వతమైన పరిష్కారం చేసే దిశగా ఎంపీడీవో ఈవోపీఆర్డి ఎంఈఓ లకు సిబ్బంది తెలియజేశారు ఈ విషయం పట్ల సందర్శన పుస్తకములో రాశారు.

# ఓటమి భయంతోనే టీడీపీ గూండాలు దాడులు

### - వైసీపీ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ అనురాధ



**దేవరాపల్లి, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికలో ఓటమి భయంతోనే వైఎస్సార్సీపీ నేతలపై టీడీపీ గూండాలు దాడులకు పాల్పడుతున్నారని వైఎస్సార్సీపీ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్లె అనురాధ విమర్శించారు. ఈ మేరకు దేవరాపల్లి మండలం తారువలో గురువారం ఆమె స్థానిక విలేఖర్లతో మాట్లాడారు. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నిక సందర్భంగా నల్ల గొండువారి పల్లెలో పర్యటించిన వైఎస్సార్సీపీ నేతలపై టీడీపీ గూండాల దాడిని ఆమె తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, వైఎస్సార్సీపీ నాయుకుడు వేల్పుల రాములపై టీడీపీ గూండాలు మారణాయుదాలతో దాడి చేసి వాహనాలను ధ్వంసం చేయడం దుర్మార్గమన్నారు. ఉప ఎన్నిక వేళ ప్రజలను, వైఎస్సార్సీపీ సానుభూతి పరులను భయబ్రాంతులకు గురి చేసేందుకు పక్కా స్కెచ్లోనే దాడికి తెగబడ్డారని ఆమె ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు సరికాదన్నారు. వైఎస్సార్సీపీ నేతలపై దాడి చేసిన వారిపై కేసులు నమోదు కఠినంగా శిక్షించాలని అనురాధ డిమాండ్ చేశారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిపించేలా ఎన్నికల కమిషన్ చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు.

# అనకాపల్లిలో సంతరించుకున్న పండగ శోభ



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** శ్రావణమాసం మూడవ శుక్రవారం వరలక్ష్మీదేవి వ్రతం సందర్భంగా పట్టణంలో గురువారం పండగ శోభ సంతరించుకుంది. వరలక్ష్మి దేవి వ్రతం మహిళలు ఎంతో భక్తి ప్రపత్తులతో చేసే వ్రతం కావడంతో అమ్మవారికి అత్యంత వైభవంగా పూజలు నిర్వహిస్తారు. అందులో భాగంగా బంగారు వరలక్ష్మి కాసు, కొత్త చీరలు, పండ్లు పువ్వులు ఎవరు శక్తికి తగ్గట్టుగా వ్రతాన్ని ఆచరించడం ఆనవాయితీగా వస్తోంది. వరలక్ష్మీ దేవి వ్రతం సందర్భంగా పట్టణంలోని మెయిన్ రోడ్డు, బండి గాడి వీధి, పెరుగు బజార్ జంక్షన్ జనంతో కిటకిటలాడాయి. రోడ్లన్నీ రద్దీగా మారాయి. వస్త్ర దుకాణాలు బంగారు వెండి దుకాణాలు మహిళలతో కిక్కిరిసిపోయాయి. పూలు పళ్ళు రెట్టింపు ధరలతో ఆకాశాన్నిఅంటాయి. సాధారణ రోజుల్లో 300 రూపాయలు అమ్మే చామంతి పూలు 700 రూపాయలు అమ్మకాలు జరిగాయి. అలాగే పండ్లు రేట్లు కూడా రెట్టింపు ధరలకు అమ్మకాలు జరిగాయి. మహిళలు వెండి బంగారు వస్తువులు వస్త్రాలు ఉత్సాహంగా కొనుగోలు చేశారు. అలాగే జనరల్ స్టోర్స్ లు కుంకుమ పసుపు అగరవత్తులు వంటి పూజా సామాగ్రి ఆమె దుకాణాలు సైతం జనంతో నిండిపోయాయి. ట్రాఫిక్ పోలీసులు మెయిన్ రోడ్ లో ట్రాఫిక్ జామ్ కాకుండా చర్యలు తీసుకున్నారు. అయినప్పటికీ పెద్ద సంఖ్యలో జనం రావడంతో కాసింత ట్రాఫిక్ సమస్య తలెత్తింది. పట్టణమంతా పండగ శోభ ఒకరోజు ముందే సంతరించుకుంది.

# పకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం



**కశింకోట,ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** కశింకోటలోని సుందరపేట గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ )వారి సౌజన్యంతో పకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన మండల వ్యవసాయ అధికారి స్వప్న మాట్లాడుతూ,పకృతి వ్యవసాయం చేయడం వలన రైతుల తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించవచ్చు అని ఈ ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించడం వలన భూమి సారం పెరుగుతుందని భూమి సారం పెరగడం వల్ల భూమిలో ఉన్న వానపాములు పెరిగి భూమి గొల్లపరుస్తుందని దీనివలన వానపాముల అభివృద్ధి చెందుతాయని, పకృతి వ్యవసాయ పద్ధతులైన ఘనజీవమృతం,ద్రవ జీవమృతం పిఎండిఎస్ పద్ధతులు మరియు నీమాస్త్రం,బ్రహ్మాస్త్రం,అగ్నిస్త్రం వంటి కషాయాలు వాడడం వలన పురుగులు,తెగులు నివారించవచ్చని వ్యవసాయ శాఖ ద్వారా అమలయ్యే పథకాలు రాయితీలు, అన్నదాత సుఖీభవ పథకం గురించి మరియు ప్రతి రైతు కూడా ఈ పంట నమూనా తప్పనిసరిగా చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.పశువుల డాక్టర్ దయ న మాట్లాడుతూ ప్రతి పశువుకుగాను టీకాలు మరియు నట్టల నివారణ గురించి పశువులకు వచ్చే వ్యాధుల గురించి వాటిని నివారణ చర్యలు గురించి ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆత్మ ఏ.టీ.ఎం పి.రామకృష్ణ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, రైతులు పాటించడం వలన భూమి పాడవకుండా మరియు వాతావరణం కలుషితం కాకుండా ఉంటుందని తెలియజేశారు. రసాయనిక ఎరువులు, రసాయనిక పురుగు మందులు వాడడం వలన మనుషులు అనారోగ్యాలకి గురవుతున్నారని క్యాన్సర్ వంటి వ్యాధులు రసాయనిక ఎరువులు,రసాయనిక మందులు వాడడం వల్ల వస్తుందని, రైతులందరూ ప్రకృతి వ్యవసాయం పద్ధతులు పాటించాలని తెలియజేశారు.ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో రాజీలేని సూత్రాలు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎమ్ఐపి-ఎమ్ఐఎఓ రంజిత మాట్లాడుతూ మైక్రో ఇరిగేషన్ ద్వారా 50% సబ్సిడీపై స్ప్రింక్లర్ పైపులు,గొట్టం పైపులు సబ్సిడీ మీద ఉన్నాయని కావలసిన రైతులు ఒక ఎకరా భూమి,భూమి పాస్ పుస్తకాలు జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ మీ దగ్గరలో ఉన్న రైతు సేవా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సంప్రదించాలని సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ ఏటీఎం పి.రామకృష్ణ,గ్రామ ఉద్యాన అధికారి శ్రీనివాసరావు,పకృతి వ్యవసాయ సిబ్బంది ఎమ్.టీ వెంకట,ఎం.సి.ఆర్.పి డి.రమణ,జి వెంకట అప్పారావు,వెంకటలక్ష్మి, బి.వరలక్ష్మి,అరుణ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది,మహిళా సంఘ సభ్యులు గ్రామ రైతులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# రేషన్ డిపో డీలర్ జ్యోతిపై 6-ఎ కేసు నమోదు

**భీమునిపట్నం, ఆగష్టు 7, మేజర్‌న్యూస్:** భీమునిపట్నం మండలం మజ్జివలస గ్రామం రేషన్ డిపో నెంబరు 58 ను గురువారం కె .శ్రీనివాసరావు, డిప్యూటీ తహసిల్దార్ భీమునిపట్నం వారు ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది, తనిఖీలో ఈ క్రింది విధంగా స్టాకు నందు వ్యత్యాసం గుర్తించడం జరిగింది, అలాగే రేషన్ డిపోను పరిశుభ్రంగా ఉంచలేదు, స్టాక్ బోర్డు నందు స్టాక్ వివరాలు పొందుపరచలేదు, రేషన్ డిపోలో బియ్యంతో పాటు వైట్ సిమెంట్ బస్తాలు నిల్వ చేయడం జరిగింది. అలాగే పని వేళలు సక్రమంగా ప్రభుత్వ నిర్దేశించినటువంటి సమయం ఉదయం 8 నుండి 12 గంటల వరకు మరియు సాయంత్రం 4 నుండి రాత్రి 8 గంటల వరకు తెరవాల్సి ఉండగా సమయపాలన పాటించట్లేదు, కావున డీలరు బోని జ్యోతి పై 6-%ూ% కేసు నమోదు చేయడం జరిగింది.



# గ్రంథాలయంలో విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి




**నర్సీపట్నం, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతిని గురువారం నర్సీపట్నం శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిణి పి దమయంతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సీనియర్ పాఠకుడు రామచంద్రరావు, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు పి ప్రభాకర్ లు విశ్వకవి రవీంద్రుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, రవీంద్రనాథ్ ఠాగూర్ నోబెల్ శాంతి బహుమతిని అందుకోవడం ద్వారా, భారతదేశానికి మొట్ట మొదటి నోబెల్ బహుమతిని అందించారన్నారు. ఠాగూర్ వ్రాసిన "గీతాంజలి "ప్రపంచ ప్రఖ్యాత కావ్యమని, ఇందులో దైవభక్తి, ప్రకృతి, త్యాగం, ఆత్మ పరమాత్మ లతో కూడిన సందేశం ఇమిడి ఉందని తెలిపారు. భారతదేశంలోని అన్ని బాషలలో దీనిని అనువదించారన్నారు. జాతీయగీతమైన జనగణమన గీతాన్ని ప్రతిరోజూ ఆలపించడం ద్వారా భారతీయులు ఆయనను జ్ఞాపకం చేసుకుంటున్నారన్నారు. ఈ సందర్భంగా బెంగాలీ, ఇంగ్లీష్ భాషలలో ముద్రించిన రవీంద్రనాథ్ రచించిన" గీతాంజలి" కావ్యాన్ని గ్రంథాలయాధికారిణి దమయంతి ప్రదర్శించారు.

# స్పౌజ్ పెన్షన్లు వితంతువులకు ఆర్థిక భరోసా

### లంబసింగి సర్పంచ్ శాంతి కుమారి, ఎంపీడీవో సీతామహాలక్ష్మి, ఎంపీటీసీ నాగమణి



**చింతపల్లి, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ లో భాగంగా నూతనంగా మంజూ రైన స్పౌజ్ పెన్షన్లు వితంతు వులకు ఆర్థిక భరోసా అని లంబసింగి సర్పంచ్ కొర్ర శాంతి కుమారి, ఎంపీడీవో సిహెచ్ సీతామహాలక్ష్మి ఎంపీటీసీ సభ్యురాలు రావుల నాగమణి లు అన్నారు. కూటమి ప్రభుత్వంలో లంబసింగి పంచాయతీ పరిధిలోని 11 మంది వితంతువులకు నూతనంగా మంజూరైన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ లను స్థానిక పంచా యతీ కార్యదర్శి అప్పలరాజు, డీ గిరి, పీసా కమిటీ మండల కన్వీనర్ సరమండ నాగరాజు, తెదేపా నాయకులు కిముదు లక్ష్మయ్య, రామ్మూర్తి, సోమ లింగం పడాల్ లతో కలిసి గ్రామ సచివాలయం వద్ద లబ్ధిదారులకు గురువారం వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భర్తలను కోల్పోయిన వితంతువులకు స్పౌజ్ పెన్షన్లు ఆర్థిక భరోసా అన్నారు. కుటుంబ యజ మాని లేకపోవడం వలన మహిళలు ఎదుర్కొనే ఆర్థిక ఇబ్బందిని పెన్షన్ పంపిణీ రూపంలో కాస్తయినా తగ్గించేం దుకు ఈ పథకం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఇటువంటి పథకాలు నిర్భా గ్యులకు నిజమైన ఆర్థిక భరోసా అన్నారు. ఈ కార్య క్రమంలో కూటమి పార్టీలకు చెందిన నాయకులు, సచివా లయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు, గురండి రీ సర్వేలో తప్పులు చేయొద్దు

### వి ఆర్ ఓ ల సమీక్షా సమావేశంలో ఆర్డీఓ కృష్ణమూర్తి




**కొత్తూరు, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** మండలం లోని కొత్తూరు గురండి రీ సర్వే లో ఎటువంటి తప్పులు చేయొద్దని టెక్కలి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణమూర్తి వి ఆర్ ఓ లకు ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయం లో వీఆర్ ఓ లు సిబ్బంది అధికారుల తో నిర్వహించిన సమీక్షా సమావేశం లో ఈ విధంగా అన్నారు. గతంలో చేసిన తప్పులు మళ్ళీ చేయొద్దని ఆయన అన్నారు. కర్లెమ్మ రెవిన్యూ లో 136 యల్ పి యం లు ముటేషన్లు చేయడం జరిగిందని విఆర్ ఓ గిరీష్ పట్నాయక్ వెల్లడించారు. ఇప్పటి వరకు డబ్బై శాతం వరకు పరిష్కరించడం జరిగిందని తహసీల్దార్ బాలకృష్ణ వెల్లడించారు. ఇంకా ముప్పై నుంచి నలపై శాతం వరకు పరిధికరించాల్సి ఉందన్నారు. మిగిలిన నలపై శాతం జిరాయత్తు భూములు ప్రభుత్వ భూములుగా సర్వే లో చూపించడం వల్ల జాప్యం జరిగిందని అన్నారు. వీటి పరిష్కారం కోసం జిల్లా జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కారం కోసం చర్యలు తీసుకొంటామని అన్నారు. సమస్యలు పరిష్కారం చేయలేక పోతే పిర్యాదు దారునకు అండార్స్ మెంట్ ఇవ్వాలని ఆర్డీఓ తెలిపారు. అంతకు ముందు నేరడి, నివగాం రెవిన్యూ లో నాలా స్థలాలను ఆయన పరిశీలించారు. నాలా కు అన్ని సక్రమం గా ఉన్నట్లు గుర్తించారు. సమావేశం లో తహసీల్దార్ బాలకృష్ణ,సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి



**కోటబొమ్మాళి, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** దేశ సమైక్యత కోసం ప్రతి ఇంటి పై కూడా జాతీయ జెండా ఎగరవేయాలని, హర్‌ఘర్ తిరంగా అభియాన్ భాధ్యత మనందరిపైనా ఉందని మాజీ బీజేపీ మండల పార్టీ అద్యక్షుడు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మెట్ట తిరుమలరావు అన్నారు. గురువారం స్థానిక విలేకర్లుతో ఆయన మాట్లాడుతూ ఆగస్టు 10 నుండి 12 వరకు యువత, మహిళలతో తిరంగా యాత్ర చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే 13,14 తేదీలలో స్వాతంత్ర పోరాట స్మారక చిహ్నాలు, యుద్ద స్మారకాలను శుభ్రపరిచి, పూలమాలలు వేసి నివాళులర్పించటం జరుగుతుందన్నారు. 13, 15 తేదీలలో ప్రతీ ఇంటిపైనా, స్వాతంత్ర దినోత్సవం నాడు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగరవేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## మొదలైన స్వాతంత్ర దినోత్సవ వేడుకలు...



**నరసన్నపేట, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని పలు పాఠశాలల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మొదలయ్యాయి. వరుసగా మూడు రోజులు సెలవులు రావడంతో గురువారం ఉత్సాహంగా ఆటలు పోటీలు నిర్వహించారు. విద్యార్థులందరూ ఈ పోటీలలో ఉత్సాహభరితంగా పాల్గొంటున్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవం నాడు బహుమతులు అందజేస్తారు. విద్యార్థులలో స్వాతంత్ర సమరయోధుల త్యాగాల స్ఫూర్తి రగిలిస్తూ, జాతీయత భావాన్ని రేకిత్తించేందుకు స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రతి పాఠశాలలోనూ నిర్వహిస్తున్నారు.

# బాబు షూరిటీ - మోసం గారంటీ సభ

### - పక్కా మోసం అని చెప్తున్న కార్యకర్తలు




**నందిగాం, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు లివైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ టెక్కలి నియోజకవర్గ ఇంచార్జ్ పేరాడ తిలక్ పిలుపు మేరకు నందిగాం మండలం శివరాంపురం గ్రామంలో టెక్కలి నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు చిన్ని జోగారావు యాదవ్ ఆధ్వర్యంలో లిబాబు ష్యూరిటీ మోసం గ్యారంటీకార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఇంటింటికి వెళ్లి చంద్రబాబు మోసనాలను వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ లినడుపూరు శ్రీరామమూర్తి వైఎస్ఆర్సీపీ నాయకులు తమిరి రాజు, అంబోడి విష్ణు, అక్కురాడ లోకనాథం, ఇప్పిలి ప్రసాదరావు,కోనారి వాసు, కోనారి ఫల్గుణ రావు, బతకల చలపతిరావు, వంజరాపు రాకేష్ కోనారి ప్రదీప్, కోనారి నరసింహమూర్తి, సనపల వైకుంఠరావు, చిన్ని రమణ, రమేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## సాగునీరు లేక రెడ్డిక మరువాడ రైతులు ఇబ్బందులు





**సంతబొమ్మాళి, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** మరువాడ పంచాయతీ రెడ్డికి మరువాడ రైతుల పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యిలా తయారైంది. ఆరుగాలం శ్రమించి వరినాట్లు వేసిన రైతన్నలకు ఈసారి నిరాశే మిగులుతోంది. కాలువల్లో చుక్కనీరు లేక పంటలన్నీ ఎండిపోతున్నాయి. చుక్కనీరు లేక పొలాలన్నీ బీటలు వారుతున్నాయి. వానదేవుడు కరుణిస్తాడేమో అని ఎదురుచూస్తున్న రైతులు. వర్షాలు పడక సుమారు బోరుబావి నుండి 100 అడుగులు పైపులు వేసుకొని రైతులు పొలాలకు నీరు అందిస్తున్నారు. కొన్ని పొలాలు పూర్తిగా ఎండిపోయిన పరిస్థితి ఉంది. కాలువల్లో నీరు లేకపోవడంతో..కొన్ని చోట్ల ఇంకా వరి నాట్లు వేయని పరిస్థితి నెలకొంది. ప్రతీ ఏటా ఆగస్టు ఆలా రెడ్డి క మరువాడకు నీరు అందేది. కానీ ప్రస్తుతం చుక్క నీరు కన్పించడంలేదు. సాగునీరు లేక పంటలన్నీ ఎండిపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. వేలాది ఎకరాలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటలు ఎండిపోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు స్పందించి ఎండిపోతున్న పంటలను కాపాడాలని కోరుతున్నారు.

## రేపు విద్యుత్ అంతరాయం

కోటబొమ్మాళి, ఆగస్టు 7, మేజర్ న్యూస్: శనివారం స్థానిక సబ్ స్టేషన్ పరిధిలో తర్లిపేట, చలమయ్యపేట, బొడ్డపాడు, జీయన్నపేట, చీపుర్లపాడు గ్రామాలకు ఉదయం 9 గంటలనుంచి మధ్యాహ్నం 2 గంటలవరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని టెక్కలి విద్యుత్ శాఖ ఈఈ నరసింహా కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## అంతంతమాత్రంగా తల్లిపాలు వారోత్సవాలు



**జలుమూరు, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తల్లిపాల వారోత్సవాలను జలుమూరు మండలంలో సక్రమముగా నిర్వహించకపోవడం శోచనీయమని మండలవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తల్లిపాల వారోత్సవాలను ఆగస్టు ఒకటవ తేదీ నుండి ప్రారంభం కావలసి ఉండగా మండలంలో మాత్రం వీటి నిర్వహణ ఏమాత్రం కానరావడం లేదు. దీనిపై అధికారులను వివరణ అడుగగా సూపర్వైజర్ల అందరూ బదిలీ అయినారని , సిడిపిఓ కూడా ట్రాన్ఫర్ అయ్యారని బదులిచ్చారు. ఇకనైనా అధికారులు స్పందించి తల్లిపాలు వారోత్సవాలను సక్రముగా నిర్వహిస్తే బాగుంటుందని మండల ప్రజలు అంటున్నారు..

## పాఠశాలకు వాటర్ డిస్పెన్సరీ వితరణ...



**జలుమూరు, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** శ్రీముఖలింగం ప్రాథమిక పాఠశాలకు అదే గ్రామానికి చెందిన అదే పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి డాక్టర్ బసవరాజు నందిని వాటర్ డిస్పెన్సరి ని ఆ పాఠశాలకు గురువారం వితరణ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ సత్యనారాయణకు అందజేశారు. ఈ విధమైన మంచి పనులు సమాజంలో మంచి ప్రేరణ కలుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వితరణ చేసిన తండ్రి గోపాల రత్నం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తేనెటీగల పెంపకానికి మన్య ప్రాంతం అనుకూలం

- గిరిజనుల ఆర్థిక అభివృద్ధికి లంబసింగి ప్రాంతం ఎంపిక
- సౌత్ జోన్ డిప్యూటీ సీఈవో మదన్ కుమార్ రెడ్డి



**చింతపల్లి, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** తేనెటీగ ల పెంప కానికి మన్య ప్రాంతం అను కూలమని సౌత్ జోన్ డిప్యూటీ సీ ఈ ఓ. మదన్ కుమార్ రెడ్డి అన్నారు. అల్లూరి జిల్లా చింతపల్లి మండలం లంబసింగి గ్రామంలో భారత ప్రభుత్వం కేంద్ర మైక్రో స్మాల్ ఇండస్ట్రీస్ మీడియం ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో గురువారం లంబసింగి సచివాలయం వద్ద తేనెటీగలు పెంపకం పై గిరి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర పథక డైరెక్టర్ డాక్టర్ ఎస్ గ్రీప్, హానీ మిషన్ నోడల్ అధికారి డి. సుబ్రమణ్యం, పి ఎం ఈ జి పి నోడల్ అధికారి జె అప్పారావు లతో కలసి అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ విశాఖ డివిజన్ లోని మన్య ప్రాంతం తేనెటీగల పెంపకానికి అను కూలంగా ఉండటంతో లంబ సింగి ప్రాంతాన్ని ఎంపిక చేసుకోవడం జరిగిందన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న సుమారు 250 మంది గిరిజన రైతులకు ప్రజా ప్రతినిధుల సమక్షంలో తేనెటీగల పెంపకం పై అవ గాహన కల్పించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ క్రమంలో అవగాహన కల్పించడమే కాకుండా గిరి జనులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అవకాశం వుంటుందన్న సదుద్దేశంతో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. గతంలో కూడా ఈ ప్రాంతం ప్రకృతి పరంగా తేనెటీగల పెంపకానికి అనువుగా ఉందని, అదే క్రమం లో గ్రామీణ ప్రాంతం లో యువత ఉపాధి అవకాశా లను మెరుగు పరుచుకు నేందుకు అనుకూలంగా వుండడంతో ఈ ప్రాంతాన్ని ఎంపిక చేసుకోవడం జరిగిందన్నారు. తక్కువ పెట్టుబడి , తక్కువ సమయం లో అధిక ఆదాయాన్నిచ్చేందుకు తేనెటీగల పెంపకం దోహద పడుతుందన్నారు. ఈ హానీ (తేనె) మిషన్ 2017 లో ప్రారంభమైందని అన్నారు. ఖాదీ ఇండస్ట్రీ పథకాల ఆధ్వర్యంలో ఇప్పటివరకు సుమారు 2 లక్షల కు పైగా తేనెపెట్టెలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా విశాఖ డివిజన్ లో గత ఏడాది సుమారు 550 తేనె పేట్టెల (బాక్స్) లు సరఫరా చేశామన్నారు. ఈ మేరకు లంబసింగి ప్రాంతం లోని రైతులకు సుమారు 150 తేనె పెట్టెలను గిరి రైతులకు సరఫరా చేయడం జరిగింద న్నారు. డివిజన్ లో ఈ ఏడాది నాలుగు వందల తేనె పెట్టెలు ఇవ్వాలని లక్ష్యం కాగా, ఈ 400 తేనెపెట్టె లను కూడా మన్య ప్రాంతం లోని రైతులకు ఇవ్వదలిచామన్నారు. ఈ ప్రాంతంను తేనెటీగల పెంప కానికి అనుకూలంగా ఉండటం తో, రైతులు మరింతగా అభివృద్ధి చెందేందుకు దోహద పడుతుందని అభిప్రాయ పడ్డారు. ఈ క్రమంలో హానీ మిషన్ ద్వారా రైతులకు నైపుణ్యతతో కూడిన శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి నాణ్యమైన తేనెను పొందేం దుకు ఈ శిక్షణ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ఒక్కొక్క తేనె పెట్టె ధర కేంద్ర ప్రభుత్వం నకు సుమారు 3 వేల 500 రూపాయలు ఉంటుందన్నారు. ఒక్కొక్కరికి 10 హానీ బాక్సులు ఇవ్వడంతో పాటు వారికి నాణ్యమైన శిక్షణా ఇవ్వడం తో పాటు ఆర్థికం గా నిలదొక్కుకొనేలా కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ ఎస్ గ్రీప్, హానీ మిషన్ నోడల్ అధికారి డి సుబ్రహ్మణ్యం, పి ఎం ఈ జి పి నోడల్ అధికారి జె అప్పారావు, లంబసింగి మాజీ సర్పంచ్ రఘునాథ్, పీసా కమిటీ మండల కన్వీనర్ సరమండ నాగరాజు తదితరులు మాట్లాడారు. సమావేశానంతరం రైతుల అడిగిన సందేహాలను, అధికారులు సవివరంగా వివరించారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో తేనెటీగల పెంపకం చేపట్టిన రైతులు, ఆర్థికంగా ఎలా అభివృద్ధి చెందాలన్న విషయాలపై శిక్షణ పొందిన ఎస్ .జశ్వంత్ కుమార్ తేనెటీగల పెంపక అనుభవా లను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో లంబసింగి సర్పంచ్ కొర్రా శాంతి కుమారి, ఎం పి టి సి.సభ్యురాలు రావుల నాగమణి, పంచా యతీ కార్యదర్శి అప్పలరాజు, తెదేపా నాయకులు కిముడు లక్ష్మయ్య,, రామ్మూర్తి, సోమ లింగం పడాల్, దేపూరి గిరి, లంబసింగి ట్రైబల్ ప్రొడక్ట్స్ ఎఫ్ పి ఓ సీఈఓ రాజేష్, చైర్మన్ ఉల్లి నూకరాజు, సభ్యులు కూడా సరోజ (రూతు), ఇందిర, పాంగి లక్ష్మీ తో పాటు అధిక సంఖ్యలో గిరి రైతులు తదితరులు పాల్గొన్నారు..

## పదహారు రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న రైతులపై కనికరము చూపని అధికారులు

### రైతులను బెదిరిస్తున్న అధికారులు



**నర్సీపట్నం, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం మండలం జి.కోడూరులో క్వారీ కార్యకలాపాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ దళిత రైతులు చేపట్టిన నిరాహార దీక్ష 16వ రోజుకు చేరుకుంది. నర్సీపట్నంలోని రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్‌డిఓ) కార్యాలయం వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో, వివిధ రాజకీయ పార్టీల మద్దతుతో ఈ ఆందోళన నిరంతరాయంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ గత రాత్రి మమ్మల్ని అక్రమంగా పోలీసుస్టేషన్ లో 20 గంటల పాటు నిర్భందించడం జరిగిందని, మా భూములను నాశనం చేస్తున్నవారిని అడ్డుకొంటే పోలీసుల చేత మమ్మల్ని నిర్భందించడం బెదిరించడం భయపెట్టడం అన్యాయమని,మాకు న్యాయం చెయ్యాలని రాజ్యాంగబద్ధంగా క్వారీ వద్ద నిరసన చేస్తుంటే, రాజ్యాంగానికి విరుద్ధంగా మైనింగ్ మాఫియా కు అండగా అధికారులు నిలబడి బెదిరించడం రాజ్యాంగ ఉల్లంఘన అని బాధిత రైతులు వాపోయారు. ఈ సందర్భంగా ఏఐబీఎస్‌పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ బొట్టా నాగరాజు మాట్లాడుతూ 16 రోజులుగా రైతులు తమ ఇళ్లను, కుటుంబాలను విడిచి, అని ధర్నాలు చేస్తుంటే పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు తమ భూములను క్వారీ కార్యకలాపాల నుండి రక్షించుకోవడానికి నిరంతరం పోరాడుతున్నారని, అయితే ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడం బాధాకరమని వారు తెలిపారు. "ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మా సమస్యలను వెంటనే పరిష్కరించాలి. లేకపోతే చావే మాకు శరణ్యం అని రైతులు వాపోయారు. తమ భూములను కాపాడేందుకు క్వారీని తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ ఆందోళనకు సంఘీభావం తెలపడానికి పలు ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయి. ప్రభుత్వం ఈ సమస్యపై త్వరితగతిన స్పందించి, రైతుల డిమాండ్లను పరిష్కరించాలని ఆందోళనకారులు కోరుతున్నారు.

## ఉద్యోగులకు బకాయి పడ్డ బిల్లులు చెల్లించాలి

చీపురుపల్లి ఆగస్టు 8 మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు



బకాయి పడ్డ డిఏ, పీ ఆర్ సీ బిల్లులను తక్షణమే చెల్లించాలని ఈపిజిఈఏ రాష్ట్ర యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. చీపురుపల్లిలో రాష్ట్ర నాయకుల పిలుపు మేరకు రండి టీ తాగుదాం కలిసి మాట్లాడుకుందాం అనే కార్యక్రమంలో భాగంగా ఉద్యోగ సంఘ నాయకులంతా గురువారం సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి న్యాయం జరిగే విధంగా సంఘం పోరాటం చేస్తుందన్నారు. ఉద్యోగులకు సంబంధించిన ఎటువంటి బకాయిలు ఉన్న ప్రభుత్వం తక్షణమే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి శాఖ ఇంచార్జ్ జి లక్ష్మి నాయుడు, జిల్లా అధ్యక్షులు పిన్నింటి హరి, జాయింట్ సెక్రెటరీ నాసక రామ్మోహనరావు, సీదర్ల ఈశ్వరరావు, హెచ్ ప్రసాద్, జిల్లా కార్యవర్గ నాయకులు జరజాన అచ్యుతరావు, ఉద్యోగ సంఘ నాయకులు కె విశ్వేశ్వరరావు, జివి రమణ, ఆర్ వరప్రసాద్, కె నాగేశ్వరరావు, కె వెంకటేశ్వరరావు, కొంచాడా అప్పలనాయుడు, ఎస్ అప్పలనాయుడు, సురేష్, బి యశోద, చందక శ్రీను తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ సెల్ ఆత్మీయ సమావేశంకు మళ్ళ విజయ్



**విశాఖపట్నం, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** విశాఖ పశ్చిమ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, వై ఎస్ ఆర్ సీపీ సమన్వయకర్త మళ్ళ విజయ ప్రసాద్ ని విశాఖ జిల్లా ఎస్సీ సెల్ విభాగం నేతలు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ నెల ఆగస్టు 13 తేదీన విశాఖ వైస్సార్సీపీ జిల్లా పార్టీ కార్యాలయం లో రాష్ట్ర ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షుడు సుధాకర్ ఆధ్వర్యంలో ఎస్సీ సెల్ ఆత్మీయ సమావేశం జరుగనుందని, ఈ సమావేశానికి మళ్ళా విజయ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కల్సి ఆహ్వానించడం జరిగింది. మళ్ళ విజయ్ ప్రసాద్ ను కలిసి న వారిలో వైస్సార్సీపీ ఎస్సీ విభాగం రీజినల్ అధ్యక్షులు అల్లంపల్లి రాజబాబు, విశాఖ జిల్లా వైస్సార్సీపీ ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులు బోని శివరామకృష్ణ,వార్డు కార్పొరేటర్, శశికల విశాఖ జిల్లా వైస్సార్సీపీ ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్లు విభాగం అధ్యక్షులు దేవరకొండ మార్కండేయులు విశాఖ తూర్పు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు బంగారు భవాని శంకర్ విశాఖ జిల్లా వైఎస్ఆర్సిపి సెక్రటరీ కంచు మూర్తి పద్మ శేఖర్ మరియు జిల్లా ఎస్సీ సెల్ విభాగం నాయకులు వున్నారు.ఈ మేరకు ముందుగా మళ్ళ విజయ్ ప్రసాద్ ను వారు శాలువాతో సత్కరించారు.

# భారీ వాహనాలతో బాధలు...

**నరసన్నపేట, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని కళాశాల రహదారిలో భారీ వాహనాల రాకపోకలతో నిరంతరము ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారిపై ప్రయాణం నిత్య నరకంగా మారుతుందని వాపోతున్నారు. కనీస ట్రాఫిక్ నియమాలు పాటించని వాహనదారులు ఇరుకు సందులో గలిగిన రోడ్లలోకి ప్రవేశించడంతో ఈ బాధలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతుందని పోలీసులు స్పందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రెండు రోజులు మాత్రం పోలీసులు ట్రాఫిక్ నిర్వహణపై దృష్టి సారించి ప్రస్తుతం విడిచిపెట్టారని స్థానికులు తెలియజేశారు. ఇరువైపులా రోడ్డు ఆక్రమణలు పెరగడం వల్ల ట్రాఫిక్ సమస్య తీవ్రమైందని, అధికారులు దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



# జిల్లా 75వ ఆవిర్భావ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు

## జేసీ ఫర్మాన్ అహ్మద్ అధ్యక్షతన సమీక్ష

## వజ్రోత్సవాలపై ఎమ్మెల్యే గొండు శంకర్ కీలక సూచనలు




**శ్రీకాకుళం, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** జిల్లా ఏర్పడి 75 ఏళ్ళు పూర్తవుతున్న సందర్భంగా, ఆగస్టు 13 నుండి 15 వరకు జరిగే వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సన్నద్ధమవుతోంది. కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ అధ్యక్షతన ఈ ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్షా సమావేశం జరిగింది. ఇందులో ఎమ్మెల్యే గొండు శంకర్, జిల్లా ఉన్నతాధికారులు, వివిధ రంగాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ, మూడు రోజుల పాటు జరిగే వేడుకలు జిల్లాలోని సాంస్కృతిక, చారిత్రక, ఆదివాసీ వారసత్వాన్ని ప్రతిబింబించేలా ఉండాలని తెలిపారు. శోభా యాత్రకు బదులు ఐదువేల మందితో మారథాన్, యువజన క్రీడలు, సమ్మిట్, విద్యార్థుల కోసం చరిత్ర, క్విజ్, వ్యాసరచన పోటీలు, ఫైలాన్ ప్రారంభోత్సవం, ఆదివాసీ కళల ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, డ్వాక్రా బజార్, ఫుడ్ స్టాల్స్ వంటివి ప్రధాన ఆకర్షణగా ఉండనున్నాయి. ప్రత్యేకంగా జిల్లాకే తలమానికంగా నిలిచే వంటలు, మన జిల్లాకే ప్రత్యేక ఆకర్షణగా నిలిచే గ్రామీణ పోటీలు నిర్వహించడం కోసం కమిటీ ఏర్పాట్లు చేయాలి. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొననున్న ఈ ఉత్సవాల్లో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్, భద్రత, మెడికల్, తాగునీరు, విద్యుత్ తదితర ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను జేసీ ఆదేశించారు. జిల్లా ప్రత్యేకతలను, సంస్కృతిని ప్రతిబింబించేలా ప్రతి కార్యక్రమం ఉండాలని ఎమ్మెల్యే శంకర్ సూచించారు. ఈ సందర్భంగా ఆహ్వాన కమిటీ, సావనీర్ కమిటీ, సాంస్కృతిక కమిటీ, ఆతిథ్య కమిటీలను ప్రకటించారు. సావనీర్ పత్రికలో జిల్లాకు కీర్తి తీసుకువచ్చిన వ్యక్తులు, స్వాతంత్ర్య సమరయోధులు, కీర్తిశేషుల జీవిత విశేషాలు పొందుపర్చాలని తెలిపారు. "అరసవల్లి రథసప్తమి వేడుకలను రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందేలా నిర్వహించినట్లే, ఈ వజ్రోత్సవాలు కూడా గొప్ప స్థాయిలో ఉండాలన్నది మన లక్ష్యం" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ దొనక పృథ్వీరాజ్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, పలు శాఖల అధికారులు, ఆధ్యాత్మిక, కళా, సేవా రంగాల ప్రతినిధులు, సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# క్షేత్ర స్థాయి పరిశీలనతో జ్ఞాన సముపార్జన

## వరినాట్లు నాటిన నగరంపల్లి హైస్కూల్ విద్యార్థులు

## వ్యవసాయ పద్ధతులు ప్రత్యక్ష పరిశీలన



**పలాస, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** విద్యార్థుల కు క్షేత్ర స్థాయి పరిశీలనతో నే జ్ఞాన సముపార్జన కలుగుతుందని పలాస నియోజకవర్గం వజ్రపుకొత్తూరు మండలం నగరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తలగాన.హేమారావు అన్నారు.మన నోటిలోకి అన్నం ముద్ద వెళ్లాలి అంటే రైతు పడిన ఆరునెలల కష్టం విలువ తెలిసినవారు ఒక్క మెతుకు కూడా వృధా చేయరని,తాము తరగతి గదిలో నేర్చుకున్న 'పంటల ఉత్పత్తి 'అనే పాఠం లోని విషయాలను క్షేత్రస్థాయిలో స్వయంగా తెలుసుకునేందుకు గురువారం ఎనిమిదవ తరగతి విద్యార్థులు పంటపొలాలు సందర్శనకు వెళ్లారు.పాఠశాలలోని ఎన్జీసీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక పొలాలను సందర్శించి అక్కడ రైతులను కలిసి వ్యవసాయ పద్ధతులు అయిన దున్నడం,నేలను చదును చెయ్యడం,విత్తనాలు వెదజల్లడం,నాట్లు నాటడం,ఎరువులు వెయ్యడం,కోతలు, నూర్పులు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు.ఇటువంటి క్షేత్ర స్థాయి పరిశీలనల వలన ప్రత్యక్ష జ్ఞానం కలిగి, నేర్చుకున్న విషయాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు తలగాన హేమారావు, పీఎంసీ చైర్మన్ బి.లక్ష్మీపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు కొయ్యల శ్రీనివాసరావు, గొర్లె విశ్వనాధరావు, పీడి పైల గజేంద్రరావు, రైతు టి.లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**శ్రీకాకుళం, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా చేనేత కార్మికులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చేనేత అనేది భారతదేశ సంప్రదాయాల్లో ప్రత్యేక స్థానం కలిగి ఉంది. గ్రామీణ జీవిత శైలిని ప్రతిబింబించే ఈ రంగం దేశ ఆర్థిక, సాంస్కృతిక పురోగతిలో కీలక పాత్ర పోషిస్తోంది. చేనేత ఉత్పత్తులలో ఉన్న నైపుణ్యం,



విలక్షణతకు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత రంగాన్ని ప్రోత్సహించే దిశగా అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని, కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. వ్యవసాయం తర్వాత వేలాది మందికి ఈ రంగం ఉపాధి కల్పిస్తోంది. అలాంటి రంగానికి అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం నేటి నుంచి ప్రతి చేనేత కార్మికుడి కుటుంబానికి నెలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం జరుగుతోంది. చేనేత వస్త్రాలపై జీఎస్టీ భారాన్ని భరించనుంది. దీంతో పాటు థ్రిఫ్ట్ ఫండ్ కింద ఏడాదికి రూ.5 కోట్లు విడుదల చేయనుంది. చేనేత కళను ప్రోత్సహిస్తూ, ఈ రంగాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం విధానాలు రూపొందిస్తున్నదని తెలిపారు. చేనేత కార్మికుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని మంత్రి అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు.

# నేడు ప్రజా పిర్యాదులు స్వీకరణ, పరిష్కార కార్యక్రమం రద్దు

## జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి



**శ్రీకాకుళం ,(కాశీబుగ్గ), ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** ప్రతి శుక్రవారం కాశీబుగ్గ పోలీసు స్టేషన్ ఆవరణంలో నిర్వహిస్తున్న ప్రజా పిర్యాదులు స్వీకరణ మరియు పరిష్కార కార్యక్రమం రేపు అనగా శుక్రవారం ఆగస్టు 08 తేదిన శ్రావణ శుక్రవారం (వరలక్ష్మి వ్రతం ) ప్రభుత్వ సెలవు సందర్భంగా నిర్వహించడం లేదని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. కావున కాశీబుగ్గ పరిసర ప్రాంత ప్రజలు పై విషయాన్ని గమనించి ప్రజా ఫిర్యాదులు స్వీకరణ మరియు పరిష్కార కార్యక్రమానికి శుక్రవారం కాశీబుగ్గ పోలీసు స్టేషన్ కు వినతలు తెలిపేందుకు రావద్దని జిల్లా ఎస్పీ ఓ ప్రకటన ద్వారా తెలిపారు.

# నిరక్షరాస్యత నిర్మూలనకు శ్రీకారం

## ఉల్లాస్ శిక్షణ శిబిరం ప్రారంభం




**శ్రీకాకుళం, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** నిరక్షరాస్యత రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త మిషన్‌గా సాగుతున్న అక్షర ఆంధ్ర (ఉల్లాస్) కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయిలో ఒకరోజు శిక్షణ శిబిరం జరిగింది. జిల్లా మహిళా సమాఖ్య సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన ఈ శిబిరానికి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు సంచాలకుడు కిరణ్ కుమార్, ఉపాధి హామీ సంస్థ ప్రాజెక్టు అధికారి సుధాకర్ రావు, గ్రామ సచివాలయాల నోడల్ అధికారి అరుంధతీ దేవి, మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. లక్ష మందికి పైగా నిరక్షరాస్యుల గుర్తింపు జిల్లాలో 2025-26 విద్యా సంవత్సరానికిగాను 1,12,071 మంది నిరక్షరాస్యులను గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. వీరికి విద్య బోధించడానికి 11,207 మంది వాలంటీర్ ఉపాధ్యాయులను నియమించారు. పాఠశాల తరహాలో తరగతులను నిర్వహించి, వచ్చే మార్చి 2026లో నిర్వహించే పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలని అధికారులు సూచించారు. ఇందుకోసం పటిష్టమైన ప్రణాళికతో బోధన సాగించాలని చెప్పారు. ఈ శిక్షణా కార్యక్రమంలో అన్ని మండలాల అభివృద్ధి అధికారులు, వెలుగు సహాయ ప్రాజెక్టు మేనేజర్లు, ఉపాధి హామీ శాఖ అధికారులు, పట్టణ ఉపాధి మిషన్ సమన్వయకులు పాల్గొన్నారు. అడల్ట్ ఎడ్యుకేషన్ శాఖ ఉప సంచాలకుడు ముద్దాడ వెంకటరమణ మాట్లాడుతూ, ఈ కార్యక్రమాన్ని మండలాల స్థాయిలో ఎంపీడీఓలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకుడు అల్లు సోమేశ్వరరావు, అధికారులు బిబాలచందర్, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బాల బాలికలకు

# నోట్స్ - పెన్నులు పంపిణీ



**అరకులోయ, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ గిరిజన సంక్షేమ ప్రాథమిక,ప్రాథమికోన్నత, ఆశ్రమ,ఆశ్రమోన్నత పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న గిరిజన బాలబాలికలకు శ్రీ సత్య సాయి ట్రస్ట్ ఫర్ యూనివర్సల్ వెల్ఫర్ కార్యనిర్వాహక సభ్యుడు గ్రంధి. సత్యనారాయణ (చంటి) నోట్స్,పెన్నులు గురువారం పంపిణీ చేశారు. మండలంలోని పెదలబుడు మేజర్ పంచాయతీకి చెందిన గరుడగుడ గ్రామ ప్రభుత్వ గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న పిల్లలకు నోట్స్,పెన్నులు అందజేశారు.శ్రీ సత్య సాయి దివ్యమృతం ఆధ్వర్యంలో సాయి వికాస్ సేవా దృక్పథంతో చిన్నారులకు విద్యాభ్యాసం సామాగ్రిని పంపిణీ చేసి ప్రోత్సహించింది. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి ట్రస్ట్ ఫర్ యూనివర్సల్ వెల్ఫర్ కార్యనిర్వాహక సభ్యుడు గ్రంధి.సత్యనారాయణ(చంటి) మాట్లాడుతూ ఇప్పటివరకు 2.500 మంది బాల బాలికలు. అనాధాశ్రమ పిల్లలకు నోట్స్,పెన్నులు పంపిణీ చేశామన్నారు.అరకులోయ నియోజకవర్గం పరిధిలోని ఆర్మ,లైగండ,నడిమివలస, చెలిమరవలస,లక్కలివిటీ పుట్టు,మొంజగుడ, మాలివలస,మాలిసింగారం, ఆర్కేనగర్,పిట్టగుడ, ఎండపల్లి వలస,గరుడగుడ రామకృష్ణనగర్,లక్కగంగ వలస తదితర గ్రామాల్లోని బాల బాలికలకు నోట్స్,పెన్నులు అందజేసి విద్యాభ్యాసంపై ప్రోత్సహించినట్టు ఆయన తెలిపారు.ఆయా పాఠశాలల్లో ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న గిరిజన బాలబాలికలకు నోట్స్, పెన్నులు పంపిణీ చేయడమే కాకుండా విద్యాబుద్ధులు నేర్పినట్టు ఆయన చెప్పారు. గురువులు,తల్లిదండ్రుల పట్ల గౌరవ మర్యాదలతో మెలగాలని,ప్రతిరోజు వారికి పాదాభివందనం చేయాలని, కుటుంబ పెద్దలతో కలిసి దేవాలయాలు సందర్శించి పూజలు నిర్వహించాలని విద్యార్థులకు బోధించినట్లు ఆయన తెలిపారు. విజయనగరం జిల్లా, శృంగవరపుకోట మండలం, తాటిపూడి సమీపంలోని సాయి పల్లె గ్రామంలో సేవా కార్యక్రమాలు విస్తృతం చేశామన్నారు.భవిష్యత్తులో మరిన్ని గిరిజన గ్రామాల్లో సేవా కార్యక్రమాలను విస్తరింప చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని గ్రంధి. సత్యనారాయణ(చంటి) పేర్కొన్నారు.

# అనుమానస్పష్థితిలో వ్యక్తి మృతి



**పాతపట్నం, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** పాతపట్నం పంచాయతీలో స్థానిక నాగవంశం వీధికి చెందిన నల్లి రాజు (30 ) అనుమానస్పష్థితిలో గురువారం స్థానిక ఎస్సీ వీధిలో మరణించారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వచ్చి చూడగా ఒంటిపైన చిన్న చిన్న గాయాలతో పడి ఉండడం గమనించారు. నల్లి రాజు భార్య మీనాక్షి వెంటనే అతన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యుల పరీక్షించి మరణించినట్లు ధృవీకరించారు. మీనాక్షి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి స్థానిక ఎస్సై బి లావణ్య ఘటనా స్థలానికి చేరుకొని మృతిపై వివరాలు సేకరిస్తున్నాను తెలిపారు. వర్షం తెలుసుకున్న టెక్కలి డిఎస్పి లక్ష్మణరావు, సీఐ వీ రామారావు ఘటన స్థలానికి చేరుకొని మరణానికి గల కారణాలు కోసం స్థానికులకు విచారించారు. అది సహజ మరణమా? లేక ఎవరైనా చంపి పడేశారా అని స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నల్లి రాజు మరణం పై పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు చెబుతున్నారు. మృతదేహాన్ని శ్రీకాకుళం ఫోరెన్సిక్ ఆఫీస్కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# పౌర సమాజమే సహకరించాలి

## ఏపీడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొంక్యాన వేణుగోపాల్

## నైట్ షెల్టర్లో ఆహార పదార్థాలు పంపిణీ



**శ్రీకాకుళం, ఆగస్ట్ 7, మేజర్‌న్యూస్:** సమాజంలో నిరుపేదలను ఆదుకొనేందుకు పౌర సమాజం సహకరించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి (ఏపీడబ్ల్యుజేఎఫ్), ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొంక్యాన వేణుగోపాల్ అన్నారు. నగరంలోని గొంటివీధి నైట్ షెల్టర్లో నిరాశ్రయులు పేదలు, వృద్ధులకు మంగువారితోట పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఆహార పదార్థాల పంపిణీ కార్యక్రమం బుధవారం రాత్రి చేపట్టారు. అన్నవితరణ చేపట్టారు. నైట్ షెల్టర్లో అభాగ్యులకు కొంక్యాన వేణుగోపాల్ చేతుల మీదుగా అల్పాహారం, ఫలాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ ఉపాధ్యాయుడు లక్ష్మీనారాయణ ఆలోచన స్ఫూర్తిదాయకమని, ప్రతి ఒక్కరూ సంపాదనలో కొంతభాగం సేవలకు వినియోగించాలన్నారు. నైట్ షెల్టర్లో వృద్ధులు, మహిళలు అనారోగ్యంతో బాధపడుతున్నందున ఈ నెల 11న లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ సింధూర అధ్వర్యంలో ఉచిత వైద్య, దంత వైద్య శిబిరాన్ని నిర్వహించేందుకు ముందుకు రావడం మంచి పరిణామమన్నారు. చీకటిమయంగా ఉన్న నైట్ షెల్టర్ వద్ద వీధి లైట్లు వెలిగించేందుకు కార్పొరేషన్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సేవకులు పైడి గోపాలరావు, నైట్ షెల్టర్ నిర్వాహకులు, చేయుతమేమున్నాం అధ్యక్షురాలు వైశ్యరాజు వెంకటలక్ష్మి, ఉర్ణం శివతేజ, పోలీస్ శాఖకు చెందిన లోపింటి శాంతారావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీలో పారిశుధ్యం లోపిస్తే కఠిన చర్యలు



**రామభద్రపురం, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** ఆర్టీసీ జిల్లా పరిషత్ ప్రణాళిక ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి బి సత్యనారాయణ హెచ్చరించారు మండల పరిధిలో బుస్యవలసా గురువారం ఉదయం సందర్శించి శానిటేషన్ నిర్వహణపై పలు సూచనలు చేశారు ప్రతిరోజు తడి చెత్త సేకరించి పొడి చెత్త శనివారం సేకరించి జరిగేటట్లు ప్లాన్ చేసుకోవాలని అధికారులు సూచించారు తడి చెత్త పొడి చెత్త ఇంటి వద్ద వేరు చేసి ఇచ్చే అలవాటును ప్రజలకు అలవాటు చేయాలని ప్రజలకు ఎవర్నెస్ కల్పించాలని ఎట్టిపరిస్థితుల్లోనూ తడి చెత్త పొడి చెత్తను కలిపి సేకరించకూడదు షేడ్స్ వద్ద నాడేఫ్ ఫిట్ తడి చెత్తను డ్రైఫిట్స్ వేరు చేయాలని అన్నారు ప్రతి గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించాలని సూచించారు తాగునీరు నిర్వహణ పనులు డైలీ క్లోరినేషన్ చేయాలని వర్షాలు పడుతుండడంతో వేడి నీటిని తాగాలని ప్రజలకు తెలియపరచలని సూచించారు ప్రతి గ్రామపంచాయతీలో ప్రతి నేల ట్యాంకి 15 దినములకు ఒకసారి ట్యాంకును క్లీనింగ్ చేయించాలి చైన్ బోర్డులు రాయించి క్లీనింగ్ తేది రాయించాలని ఆయన సూచించారు వర్షాలు సీజనల్ వ్యాధులు ప్రభలకొండ శానిటేషన్ త్రాగునీరు నిర్వహణ పనులు చేయస్తూ సచివాల సిబ్బంది అందరూ సమన్వంతో పనిచేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ సన్యాసిరావు డిప్యూటి ఎంపీటీవో వెంకటరమణ పంచాయతీ సెక్రటరీ సిబ్బంది పాల్గొన్నారు.


## "తల్లి ముర్రు పాలు" ద్వారా

# శిశువులకు వ్యాధి నిరోధక శక్తి



**చింతపల్లి, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** తల్లి ముర్రు పాలు ద్వారా శిశువులకు వ్యాధి నిరోధక శక్తి లభిస్తుందని, అదే క్రమంలో శిశువులకు మొట్ట మొదటి వ్యాధి నిరోధక టీకా " అని ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీదేవి అన్నారు. తల్లిపాల వారోత్స వాల ముగింపు కార్యక్రమాన్ని తాజంగి అంగన్వాడీ కేంద్రంలో ఆ సెక్టార్ సూపర్వైజర్ సౌజన్య ఆధ్వర్యంలోనూ, అదే క్రమం లో చింతపల్లి సెక్టార్ పరిధిలో మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలోనూ గురువారం ఘనంగా నిర్వ హించారు. ఈ కార్య క్రమాలకు ఐసిడిఎస్ సిడిపిఓ సిహెచ్ శ్రీదేవి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. చింతపల్లి లో జరిగిన కార్యక్రమంలో తల్లిపాల ప్రాముఖ్యతపై ర్యాలీ నిర్వహించారు. తాజంగి సెక్టార్ పరిధిలో జరిగిన "తల్లిపాల వారోత్సవాల" ముగింపు కార్యక్రమానికి ఆ పంచాయతీ మాజీ సర్పంచ్ లు పెనుమాల కాంతమ్మ, దత్తున రామస్వామి లు ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా పలువురు గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. అనంతరం జరిగిన కార్య క్రమంలో సిడిపిఓ శ్రీదేవి, మాజీ సర్పంచ్ లు కాంతమ్మ ,రామ స్వామి లు మాట్లాడుతూ శిశువులకు తల్లి ముర్రుపాలు మొట్టమొదటి వ్యాధి నిరోధక టీకా అన్నారు. ఆ తరువాత ఆసుపత్రుల్లో వేసే అన్ని టీకాల కంటే ముర్రుపాల ద్వారా శిశువుకు వ్యాధి నిరోధక శక్తి అధికంగా ఉంటుందన్నారు. ప్రతి గర్భిణి తల్లిపాల ప్రాము ఖ్యత పై అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామస్థాయి నుంచి తల్లిపాల విశిష్టతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సర్పంచ్ లు అంగన్వాడీలకు సూచించారు. ఈ కార్యక్రమాలలో తాజంగి పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, జనసేన పార్టీ నాయకుడు శెట్టి మోహన్, ఐసిడిఎస్ సూపర్వైజర్ లు సౌజన్య, దేపూరు జయభారతి, గౌరీ, మహిళా సంరక్షణ అధికారిణి ఎన్ అరుణకుమారి, తాజంగి, చింతపల్లి సెక్టార్ల అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# రామాలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు



**లక్కవరపుకోట, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** మండలం లోని ఎల్ కోట మేజర్ పంచాయతీ సంగం వీధి లో శ్రావణమాసం సందర్భంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు శుక్రవారం సాయంత్రం 6.30 గంటలకు నిర్వహించడం జరుగుతుంది అని ఎల్ కోట వేద పండితులు అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ తెలిపారు ఈ మూడవ శుక్రవారం అతి పవిత్ర మైంది అని ఈ రోజున అధిక సంఖ్య లోవరలక్ష్మి వ్రతాలూ పూజలు జరుగుతాయి అని శ్రావణ మాసం లో అమ్మ వారిని పూజిస్తే మంచి ఫలితాలు కలుగుతాయని అవకాశం వున్నా వారు ఈ పూజలో పాల్గొనాలని విజ్ఞప్తి చేసారు ఆలాగే ఈ శ్రావణ మాసం మొత్తం గ్రామం లోని ప్రతి దేవాలయంలో ప్రత్యేక పూజలు ఇతర దార్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామని గ్రామస్తుల సహకారం గురు బృందం తొడ్పాటుతో అనేక మంచి కార్యక్రమాలు వీర భద్ర స్వామి ఆలయం లో పట్టా లమ్మ తల్లి ఆలయం లో ఈ మాశం సెప్టెంబర్ మాశాలలో నిర్వహించడం జరుగుతుంది అని ఏది చేసినా లోక కళ్యాణం కోసం గ్రామస్థుల మేలు కోరి మాత్రమే అని శ్రీ హరి శర్మ తెలిపారు.

## గేమింగ్ కల్చర్ నుంచి వచ్చిన నిజ జీవితలన వెలుగులోకి తీసుకువచ్చిన బియాండ్ బాటిల్‌గ్రౌండ్స్

**విశాఖపట్నం, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం కమ్యూనిటీ, క్రియేటివిటీ (సృజనాత్మకత)తో పాటు అట్టడుగు స్థాయికి చెందిన వినూత్న ఆవిష్కరణల ప్రదర్శనలతో క్రాఫ్టన్ ఇండియా 'బియాండ్ బాటిల్‌గ్రౌండ్స్'ను ప్రారంభించింది. ఇది డిజిటల్ కథ చెప్పే సరికొత్త చొరవ. ఈ చొరవ అత్యంత ఉద్వేగభరితమైన బీజీఏమి అభిమానుల కలలతో భారతీయ గేమింగ్ యొక్క ఆత్మకు ప్రాణం పోస్తుంది. రాజస్థాన్‌లోని శ్రీ గంగానగర్ అనే ఎడారి పట్టణానికి చెందిన 28 ఏళ్ల రైల్వే టెక్నీషియన్ 'కరణ్ కార్వాల్' ఈ ప్రయత్నానికి నాయకత్వం వహిస్తుండటం విశేషం. తన అసాధారణ ప్రయాణం, తను ఎదుర్కొన్న అసమానతలకు వ్యతిరేకంగా, తన నిరాడంబరమైన ఇంటి పైకప్పుపై పూర్తిగా పనిచేసే ఐకానిక్ బీజీఎంఐ

**బగ్గీ ప్రతిరూపాన్ని నిర్మించాడు.**

ఈ ప్రయత్నంతో భాగంగా కరణ్ స్క్రాప్ మెటల్, సేకరించిన విడి భాగాలు, తన పాత మోటార్ సైకిల్ ఇంజిన్, వెల్డింగ్ సాధనాలతో పాటు ఒక ఫోన్ కెమెరాతో కొన్ని వారాల పాటు మండుతున్న ఎడారి ఎండలో శ్రమకోర్చి తనకు ఇష్టమైన ఇన్ గేమ్ వాహనానికి నిజమైన ప్రశస్తిని సృష్టించాడు. ఇంజనీరింగ్ లేదా డిజైనింగ్‌లో ఎలాంటి శిక్షణ లేకుండా, ఇండియన్ రైల్వేస్‌లో ఫుల్‌టైం జాబ్ చేస్తూనే కరణ్ గేమ్‌ప్లే స్క్రీన్‌షాట్‌లు, 3 డీ మోడళ్ల నుండి బగ్గీని రివర్స్ ఇంజనీరింగ్ చేశాడు. ఇది కేవలం దృఢ సంకల్పం, గేమింగ్ పట్ల అమితమైన ఇష్టంతో పాటు అతని కుటుంబం నుండి అందిన ప్రోత్సాహం వల్ల సాధ్యమైంది. దీనికి సంబంధించి కరణ్ కార్వాల్ స్పందిస్తూ., "నేను నా జాబ్ పూర్తైన తర్వాత విశ్రాంతి తీసుకోవడానికి బీజీఎంఐ ఆడేవాడిని. ఈ అలవాటు భవిష్యత్‌లో ఇలాంటి వినూత్న నిర్మాణానికి నాంది పలుకుతుందని ఏనాడూ అనుకోలేదు. కానీ గేమ్ అండ్ గ్రైండ్ మధ్య ఎక్కడో ఒక ఆలోచన వచ్చింది. ఈ ఆలోచనను నేను వదులుకోలేకపోయాను. ఈ బగ్గీ కేవలం మెటల్, చక్రాలకు మించిన అభిరుచి లక్ష్యాన్ని చేరుకున్నప్పుడు.. ఎప్పుడూ ఊహించని కలలు కూడా నిజమవుతాయనడానికి రుజువుగా నిలుస్తుంది. ఈ చిన్న-పట్టణ నిర్మాణాన్ని జాతీయ స్థాయిలో సరికొత్త కథగా మార్చినందుకు నా కుటుంబానికి, నా సన్నిహితులకు, బీజీఎంఐ కి కృతజ్ఞుడను" అని తెలిపారు.

## ఫ్లైట్స్ ప్రారంభంతో ప్రయాణ రంగంలోకి ప్రవేశించిన

**విశాఖపట్నం, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న యుపిఐ ఫస్ట్ ప్లాట్‌ఫామ్‌లలో ఒకటైన సూపర్ డాట్ మనీ నేడు ఫ్లైట్స్ ను ప్రారంభించినట్లు వెల్లడించింది. ఇది ప్రధానంగా జెన్ జి ప్రయాణికుల కోసం పునఃరూపకల్పన చేయబడిన, రివార్డ్స్ ఫస్ట్ విమాన బుకింగ్ అనుభవం. క్లియర్‌ట్రిప్ శక్తిని కలిగిన ఈ కొత్త ఫీచర్, వినియోగదారులు యుపిఐ ద్వారా దేశీయ విమానాలను సౌకర్య వంతంగా బుక్ చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది, అదే సమయంలో ఇతర ఆఫర్‌లతో పాటు ప్రత్యేకమైన 5 శాతం ప్రయోజనాన్ని సైతం తీసుకు వస్తుంది, ఇది నేడు విమానాలను బుక్ చేసుకోవడానికి అత్యంత ప్రతిఫలదాయకమైన మార్గంగా మారనుంది. ఈ ఆవిష్కరణ యుపిఐ ఏమి చేయగలదో పునర్నిర్వచించాలనే సూపర్ . మనీ ఆశయాన్ని మరింత పెంచుతుంది. ఫ్లైట్స్ తో సూపర్ డాట్ మనీ ట్రైల్‌బ్లేజర్‌గా దాని స్థానాన్ని బలపరుచుకుంటుంది. యుపిఐ ని ప్రాథమిక లావాదేవీ సాధనం నుండి అర్థవంతమైన, అధిక-విలువ వాణిజ్యం కోసం ఒక వేదికగా మారుస్తుంది. ఇది క్రెడిట్ కార్డ్‌లు మరియు యుపిఐ మధ్య ప్రయోజనాల అంతరాన్ని తగ్గిస్తుంది, అదే సమయంలో చెల్లింపులను సరళంగా, సురక్షితంగా మరియు తక్షణమే ఉంచుతుంది. సౌలభ్యం, తక్షణ సంతృప్తి , రుణ రహిత ఆర్థిక ఎంపికల కోసం జెన్ జి యొక్క ప్రాధాన్యతతో ఇది సమలేఖనం చేయబడింది. ""ఫ్లైట్స్ 'తో, మేము యుపిఐ లో ప్రయాణ బుకింగ్‌లలో నేరుగా విలువను పొందుపరుస్తున్నాము," అని సూపర్.మనీ డైరెక్టర్ ప్రకాష్ సికారియా అన్నారు.

# చేనేతకు చేయూత నిద్దాం

### నేతన్నను బ్రతికిద్దాం



**బొబ్బిలి, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** నిండైన భారతీయతకు నిజమైన అందాన్నిచ్చే చేనేతకు చేయూత నిచ్చి నేతన్న ను బ్రతికించి చేనేత రంగాన్ని బ్రతికించుకోవలసిన భాద్యత ప్రతివారిపై ఉన్నదని రోటరీ జిల్లా అధ్యక్షులు జె సి రాజు పిలుపునిచ్చారు. గురువారం జాతీయ చేనేత దినోత్సవ నేపథ్యంలో స్థానిక అర్ సి ఎమ్ చర్చ్ వద్ద ఉన్న చేనేత కాలనిలో నివసిస్తున్న చేనేత కార్మికులతో చేనేత దినోత్సవాన్ని రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్రీ హరి,కార్యదర్శి శివకాంత్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా జె సి రాజు మాట్లాడుతూ స్వాతంత్య ఉద్యమంలో దేశాన్ని ఏకం చేసినది చేనేత రంగమే నని అన్నారు. చేనేత భారతీయ సంస్కృతికి, సంప్రదాయానికి, గౌరవానికి,హుందాతనానికి చిహ్నంగా నిలుస్తున్నదని అన్నారు. కాలక్రమంలో పవర్ మగ్గాలు రావటంతో క్రమేపీ చేనేత వస్త్రాలు తమ ప్రాభవాన్ని కోల్పోయాయని అన్నారు నేతకార్మికులను ఆకలితో అలమటించాల్సిన పరిస్థితులు చోటుచేసుకున్నాయని,ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలున్నాయన్నారు. ఎలాంటి దుర్భర పరిస్థితుల్లో కూడా చేనేత ను నమ్ముకున్న కార్మికుల కృషితో చేనేత వస్త్రాలు వాన్ డిస్ట్రిక్ట్ వాన్ ప్రొడక్ట్ కింద ప్రథమ స్థానాన్ని పొందటం గర్వించాల్సిన విషయ మన్నారు. కూటమి ప్రభుత్వం చేనేత రంగాన్ని నిలబెట్టేలా తీసుకుంటున్న చర్యలు ఆహ్వానించదగినవని అన్నారు. ఉచిత విద్యుత్,చేనేత సొసైటీ లకు త్రిఫ్ట్ ఫండ్ సమకూర్చడం,చేనేత వస్త్రాలకు జి యెస్ టి మినహాయించటం గిట్టుబాటు ధర కల్పించటం తదితర చర్యలు ప్రభుత్వం తీసుకోవడంతో చేనేతకు మంచిరోజులు వస్తాయన్నారు. రోటరీ సభ్యులు చేనేత వస్త్రాలు కొనుగోలు చేసి ధరించేలా కృషిచేస్తామన్నారు.అనంతరం చేనేత కార్మికుల25 కుటుంబాలకు స్వీట్ పాకెట్స్ ను పంచి చేనేత కాలనీ పెద్దలకు దుస్సాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రోటరీ కమ్యూనిటీ చైర్మన్ గె బలి శ్రీనివాస రావు కాలనీ పెద్దలు పి రాజు,శ్రీను,రాము,త్రినాధ, ఈశ్వర రావు,లక్ష్మణ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు బకాయి పడ్డ బిల్లులు చెల్లించాలి



**చీపురుపల్లి, ఆగస్టు 8, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు బకాయి పడ్డ డిఏ, పీ ఆర్ సీ బిల్లులను తక్షణమే చెల్లించాలని ఈపిజిఈఏ రాష్ట్ర యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. చీపురుపల్లిలో రాష్ట్ర నాయకుల పిలుపు మేరకు రండి టీ తాగుదాం కలిసి మాట్లాడుకుందాం అనే కార్యక్రమంలో భాగంగా ఉద్యోగ సంఘ నాయకులంతా గురువారం సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి న్యాయం జరిగే విధంగా సంఘం పోరాటం చేస్తుందన్నారు. ఉద్యోగులకు సంబంధించిన ఎటువంటి బకాయిలు ఉన్న ప్రభుత్వం తక్షణమే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి శాఖ ఇంచార్జ్ జి లక్ష్మి నాయుడు, జిల్లా అధ్యక్షులు పిన్నింటి హారి, జాయింట్ సెక్రెటరీ నాసక రామ్మోహనరావు, సీదర్ల ఈశ్వరరావు, హెచ్ ప్రసాద్, జిల్లా కార్యవర్గ నాయకులు జరజాన అచ్యుతరావు, ఉద్యోగ సంఘ నాయకులు కె విశ్వేశ్వరరావు, జివి రమణ, ఆర్ వరప్రసాద్, కె నాగేశ్వరరావు, కె వెంకటేశ్వరరావు, కొంచాడా అప్పలనాయుడు, ఎస్ అప్పలనాయుడు, సురేష్, బి యశోద, చందక శ్రీను తదితరులు పాల్గొన్నారు

### మెగా ఆర్ఐఎస్ఎ-విశాఖపట్నంలో

## అవగాహన సెమినార్ 'స్మార్ట్ పెట్టుబడి

### సురక్షితమైన భవిష్యత్తు వైపు (స్మార్ట్ ఇన్వెస్ట్మెంట్-టువర్డ్సఎ సెక్యూర్డ్ ఫ్యూచర్)' ను విజయవంతంగా నిర్వహించింది

**విశాఖపట్నం, ఆగస్టు 7, మేజర్‌న్యూస్:** సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ఆఫ్ ఇండియా (SEBI) మార్కెట్ మౌలిక సదుపాయాల సంస్థల సహకారంతో కలిసి, టైర్-2 మరియు టైర్-3నగరాల్లో పెట్టుబడిదారుల విద్య మరియు అవగాహనను విస్తరించేందుకు 'మెగా ప్రాంతీయ పెట్టుబడిదారులసెమినార్ల'ను ఆవిష్కరించింది. ఈ సెమినార్లు, పెట్టుబడిదారులకు సురక్షితమైన, బాధ్యతాయుతపెట్టుబడుల పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు, సెక్యూరిటీల మార్కెట్లో కొత్తగా ప్రవేశించేవారికి సరికొత్త దిశను చూపిస్తాయి. ఇప్పటికే మార్కెట్లో ఉన్న పెట్టుబడిదారులకూ సమగ్రసమాచారాన్ని అందించి, అవగాహనతో కూడిన పెట్టుబడుల వైపు ప్రోత్సహించడమే ఈ ప్రయత్నం యొక్కముఖ్య ఉద్దేశ్యం.

సెబీ పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడడంలోభాగంగా అనేక అవగాహన కార్యక్రమాలను చేపట్టింది. వాటిలో 'మెగా ఆర్ఐఎస్ఎ (ప్రాంతీయ పెట్టుబడిదారులఅవగాహన సెమినార్) కూడా ఒకటి. సెక్యూరిటీస్ మార్కెట్ ట్రైనర్-ఇన్వెస్టర్ అవేర్‌నెస్ప్రోగ్రామ్ (SMART IAPs), చెక్ వ్యాలిడేటెడ్ UPI హ్యాండిల్స్, 'సార్తి' మొబైల్యాప్, సెంట్రలైజ్డ్ ఫీ కలెక్షన్ మెకానిజం (CeFCoM), స్టాండర్డైజ్డ్ కాంట్రాక్ట్ నోట్స్,వినియోగదారుల గిరాకీ పరిష్కార మెకానిజమ్స్ (SCORES 2.0, ODR), నేషనల్ ఫైనాన్షియల్ లిటరసీక్విజ్ (NFLQ) వంటి ప్రారంభాలన్నీ పెట్టుబడిదారుల హక్కులను బలపరిచే దిశగా రూపొందించబడ్డాయి.

నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (NSE), నేషనల్సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (NSDL) (లీడ్ MII) భాగస్వామ్యంతో సెక్యూరిటీస్ అండ్ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (SEBI) ఈ రోజు విశాఖపట్నంలో 'స్మార్ట్ పెట్టుబడి-సురక్షితమైనభవిష్యత్తు వైపు' అనే ఇతివృత్తంతో మెగా RISA (రీజినల్ ఇన్వెస్టర్ సెమినార్ ఫర్ అవేర్నెస్)ను విజయవంతంగా నిర్వహించింది. ఈ అవగాహన కార్యక్రమానికి 800 మందికి పైగా సంభావ్య పెట్టుబడిదారులుహాజరయ్యారు, ఇందులో 70% మంది మహిళలు పాల్గొన్నారు. మెగా RISA కు ముఖ్య అతిథిగా మిస్టర్ జి. రామ్ మోహన్ రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్,సెబీ హాజరయ్యారు. "మెగా RISA కార్యక్రమంలోముఖ్య అతిథిగా ప్రసంగించిన శ్రీ జి. రామ్ మోహన్ రావు, ఆర్థిక అక్షరాస్యత మరియు పెట్టుబడిదారులరక్షణపై సెబీ యొక్క అచంచలమైన కట్టుబాటును హైలైట్ చేశారు. వేగంగా మారుతున్న మార్కెట్పరిస్థితులలో, సమాచారం మీద ఆధారపడిన పెట్టుబడి నిర్ణయాల ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు.మోసపూరిత పథకాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సెక్యూరిటీల వ్యాపారానికి సంబంధించి ఎప్పుడూసెబీ రిజిస్టర్డ్ మధ్యవర్తులను మాత్రమే వినియోగించాలని ఆయన ప్రేక్షకులను హెచ్చరించారు.ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా శ్రీ హరేంద్ర ప్రసాద్, ఐఏఎస్, విశాఖపట్నం జిల్లాకలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ పాల్గొన్నారు." మెగా RISA కార్యక్రమానికి శ్రీమతిదీప్తి అగర్వాల్, చీఫ్ జనరల్ మేనేజర్, సెబీ కీలక దిశానిర్దేశక మార్గదర్శకత్వం అందించగా,శ్రీ కృష్ణ కాంత్ పటేల్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (అడ్మిన్), విశాఖపట్నం తన విలువైనసహకారాన్ని అందించారు. మెగా RISA ముఖ్యాంశాలు, నిపుణుల భాగస్వామ్యం: మెగా RISAలో "ఆర్థిక స్వాతంత్ర్యం కోసం వ్యక్తిగత ఆర్థిక నిర్వహణను అర్థం చేసుకోవడం"అనే అంశంపై విశ్లేషణాత్మక ప్యానెల్ చర్చ, "న్యూ-ఏజ్సైబర్ మోసాలు స్కాములువాటిని ఎలా నివారించాలి" అనే అంశంపై జాగ్రత్తనుతెలియజేసే ప్రెజెంటేషన్, "సెబీ ఇన్వెస్టర్అవగాహన పరీక్ష ఇటీవల వెలుగులోకి వచ్చిన మార్పులు" అనే అవగాహన సెషన్,అలాగే "మనీ మ్యాటర్స్: ఆర్థిక స్వాతంత్ర్యంకోసం ఆర్థిక ప్రణాళిక" అనే ఫైనాన్షియల్ ప్లానింగ్ సెషన్‌లు నిర్వహించబడ్డాయి.పాల్గొనేవారిని మరింత నిమగ్నం చేయడానికి మరియు చురుకైన భాగస్వామ్యానికిప్రోత్సాహం కల్పించడానికి, ఫైనాన్షియల్ క్విజ్‌ను నిర్వహించారు. అనంతరం, NSE మరియుఇతర మార్కెట్ మౌలిక సదుపాయాల సంస్థలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ద్వారా పెట్టుబడిదారులకు ప్రత్యక్షంగాసమాచారం మరియు మార్గదర్శకత అందించబడింది, ఇది వారిలో అవగాహనను పెంపొందించడంలో కీలకపాత్ర పోషించింది.